ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

గుంటూరు fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

6-12-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 308 పేజీలు: 12 వెల: 6.50


11 మందితో సోరెన్ కేబినెట్ విస్తరణ
బంగ్లా జైళ్ల నుంచి 700 మంది పరార్
9లో

# రెవెన్యూ సమూల ప్రక్షాళన

## ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విస్తృత సేవలు

## తప్పు చేసే అధికారులకు శిక్షలు తప్పవు

## సమస్యలకు తావు లేకుండా రీసర్వే: సిఎం చంద్రబాబు



**విజయవాడ,డిసెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** రెవెన్యూ రంగంలో ఆధునీక సాంకేతిక సేవలు, ఆన్‌లైన్‌లో అన్ని సర్వీసులు అందుబాటులోకి రావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. టెక్నాలజీ కాలంలో కూడా సర్టిఫికేట్ల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని సిఎం అన్నారు. బర్త్ సర్టిఫికెట్, డెత్ సర్టిఫికెట్, క్యాస్ట్ సర్టిఫికెట్, ఇన్ కం సర్టిఫికెట్ వంటి సర్వీసుల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే అవసరం లేకుండా ఆన్ లైన్‌లో సేవలు పొందేలా చేయాలన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించి ప్రజల నుంచి వస్తున్న వినతులు, వాటి పరిష్కారం తీరుపై చంద్రబాబు సమీక్షించారు. సిఎంవో కార్యాలయం నుంచి అందిన సమాచారాన్ని నుంచి ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ సమస్యలపై అన్ని శాఖలకు సంబంధించి 1,74,720 అర్జీలు రాగా అందులో 67,928 అర్జీలు కేవలం రెవెన్యూ విభాగం నుంచే వచ్చాయని స్పష్టం చేసారు.మొత్తం అర్జీలలో 1,32,572 పరిష్కరించగా...ఇందులో 49,784 రెవెన్యూ సమస్యలకు సంబంధించి ఉన్నట్లు అధికారులు తెలిపారు. రెవెన్యూ రికార్డులు, భూ కబ్జాలు, అసైన్మెంట్ భూములు వంటి సమస్యలపై ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని అధికారులు వివరించారు. ప్రజల నుంచి వచ్చే వినతులపై సత్వర, పూర్తి స్థాయి పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని సిఎం అన్నారు.

తమ వినతులు, సమస్యలపై ప్రజలను అక్కడికి, ఇక్కడికి తిప్పే పరిస్థితి ఇకపై ఉంటే సహించేది లేదని సిఎం వ్యాఖ్యానించారు. ఒక దరఖాస్తు వస్తే దాన్ని పూర్తి స్థాయిలో పరిష్కరించాల్సిన అవసరం ఉందని... మొక్కుబడి తంతుకుదరదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ విధానాల కారణంగా ఎప్పుడూ లేనంతగా రెవెన్యూ శాఖ పరిధిలో పెద్దమొత్తంలో సమస్యలు తలెత్తాయని...వీటి పరిష్కారం కోసం ప్రజలు కాళ్లు అరిగేలా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని సిఎం అన్నారు. ప్రజలు సులభంగా రెవెన్యూ సేవలు పొందేందుకు అవసరమైన ప్రక్షాళన చేపట్టాలని సిఎం అభిప్రాయపడ్డారు. ఏ తరహా ఫిర్యాదును ఎలా పరిష్కరిస్తున్నారు, ఎంత సమయం తీసుకుంటున్నారు, ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తం అవుతుందా లేదా అనే అంశాలపై థర్డ్ పార్టీ ద్వారా ఆడిట్ చెయ్యాలని సిఎం అన్నారు. గత 5 ఏళ్లలో జరిగిన భూ కబ్జాలు, తప్పుడు లావాదేవీలు, వివాదాలపై శాఖా పరంగా తీసుకుంటున్న చర్యలను, నివేదికలను అధికారులు వివరించారు. రాష్ట్రంలో గత 5 ఏళ్లలో 13,59,805 ఎకరాలను ఫ్రీ హోల్డ్ చేశారని...వీటిలో 4,21,433 ఎకరాలు నిబంధనలకు విరుద్ధంగా ఫ్రీ హోల్డ్ చేసినట్లు గుర్తించామని అధికారులు తెలిపారు. మొత్తం ఫ్రీ హోల్డ్ భూముల్లో 25,284 ఎకరాలు రిజిస్ట్రేషన్ అవ్వగా... అందులో 7,827 ఎకరాల భూముల రిజిస్ట్రేషన్ లో నిబంధనల ఉల్లంఘన జరిగిందని గుర్తించి >>2

## నేటి నుంచి రెవెన్యూ సదస్సులు

### జనవరి 8 దాకా కొనసాగింపు

**విజయవాడ, డిసెంబరు 5, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 6వతేదీ నుండి వచ్చే జనవరి 8వ తేదీ వరకూ రెవెన్యూ సదస్సులు ప్రారంభమవుతున్నాయి. గ్రామ స్థాయిలో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించే ప్రాథమిక ఉద్దేశ్యంతో ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోంది. రెవెన్యూ సదస్సుల సందర్భంగా స్వీకరించే ఫిర్యాదులన్నిటినీ రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ రూపొందించిన గ్రీవెన్స్ రిడ్రెసల్ పోర్టల్లోని ప్రత్యేక విండోలో ఆన్‌లైన్లో పొందుపర్చి ఉంచడం జరుగుతుందని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా ఇప్పటికే వెల్లడించారు..షెడ్యూల్ ప్రకారం,రెవెన్యూ సదస్సులు ప్రతి రోజు ఉదయం 9.00 గంటలకు రెవెన్యూ గ్రామంలో నిర్దేశించిన ప్రదేశంలో నిర్వహించాలని సిసోడియా తెలిపారు. ఈనెల 6వతేదీన రెవెన్యూ సదస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంతో మొదలై జనవరి 8వతేదీ వరకు నిర్వహిస్తారు. ఈరెవెన్యూ సదస్సులకు జాయింట్ కలెక్టర్‌ను సమన్వయకర్తగా ఉంటారని, సబ్ కలెక్టర్లు,రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లను వారివారి డివిజన్‌ల్లో ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సుల నిర్వహ >>2




శ్రీహరికోట నుంచి అంతరిక్షంలోకి దూసుకెళ్లిన పిఎస్ఎల్‌వి-సి59 రాకెట్

**శ్రీహరికోట, డిసెంబరు 5, ప్రభాతవార్త:** అడ్డంకులు అధిగమించి పిఎస్ఎల్‌వి-సి59 రాకెట్ అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. గురువారం సాయంత్రం 4.04 గంటలకు శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ స్పేస్‌సెంటర్ ఫస్ట్ లాంచ్‌ప్యాడ్ నుంచి యూరోపియన్ శాటిలైట్ల శ్రేణి ప్రోబా-3ని ఈ రాకెట్ అంతరిక్షంలోకి ప్రవేశపెట్టింది. సూర్యుడి మీద మరిన్ని విస్తృత పరిశోధనల కోసం ప్రోబా3లోని రెండు ఉపగ్రహాలు ఉపయోగపడనున్నాయి. ఇంతకుముందు ఇస్రో శాస్త్రవేత్తలు స్వయంగా నిర్మించి ప్రయోగించిన ఆదిత్య-ఎల్1 ఉపగ్రహం ఇప్పటికే సూర్యుని పరిశోధించేందుకు లాగ్రాంజ్-1 పాయింట్‌లో ఉంది. ప్రస్తుతం ఇస్రో రాకెట్ పిఎస్ఎల్‌వి-సి59 ద్వారా ప్రయోగించిన కరోనా గ్రాఫ్ స్పేస్ క్రాఫ్ట్, ఆక్యుటర్ స్పేస్ క్రాఫ్ట్‌అనే రెండు ఉపగ్రహాలు యూరోపియన్ స్పేస్ ఏజన్సీ వారు నిర్మించారు. ఇవి సూర్య పరిశోధనల కోసం అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉన్నాయి. కృత్రిమ సూర్యగ్రహం ఏర్పాటు చేసుకోవడంతో పాటు భవిష్యత్‌లో సౌరతుపాను వలన భూమికి జరిగే అవాంతరాలను పసిగట్టే సామర్థ్యం కూడా ఇవి కలిగి ఉన్నాయి. ప్రపంచానికి ఈ శాటిలైట్లు ఎంతో మేలు చేస్తాయని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. ఇందులో కరోనాగ్రాఫ్ ఉపగ్రహం 310 కిలోలు >>2



ప్రధాని మోడీతో మహారాష్ట్ర కొత్త సిఎం ఫడ్నవిస్, డిప్యూటీలు షిండే, అజిత్ పవార్

# ఎఐతో వినూత్న ఆవిష్కరణలు

## అంతర్జాతీయ స్థాయి అవకాశాల కోసం యువతకు నైపుణ్య శిక్షణ

## ప్రభుత్వంతో గూగుల్ సంస్థ కీలక ఒప్పందం

**విజయవాడ,డిసెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రంగంలో అంతర్జాతీయంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన తొలి అడుగు వేసింది. కృతిమ మేధో(ఎఐ)రంగంలో అధునాతన ఆవిష్కరణల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ సంస్థ మధ్య కీలక ఒప్పందం జరిగింది. రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్టిజి శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో గూగుల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ అండ్ గూగుల్ క్లౌడ్ ఇండియా ఎండీ బిక్రమ్ సింగ్ బేడీ, ఏపి రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ కార్యదర్శి సురేష్ కుమార్ నడుమ సచివాలయంలో అవగాహన ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంప్రకారం అంతర్జాతీయంగా ఎఐ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ లోని పాఠశాలలు, కళాశాలల్లో గూగుల్ సంస్థ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుంది. దీంతోపాటు స్టార్టప్‌లు, సాంప్రదాయ పరిశ్రమలు, చిన్న వ్యాపార సంస్థలకు అవసరమైన ఎఐ ఆధారిత సేవల కోసం శిక్షణ కార్యక్రమాలను చేపడుతుంది. ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ సుస్థిరత వంటి కీలకమైన అంశాల్లో ఎఐ ఎంఎల్ సొల్యూషన్స్‌ను ఏకీకృతం చేయడానికి గూగుల్ సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సహకరిస్తుంది.

ఎంఓయు సందర్భంగా అమరావతి సెక్రటేరియట్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఇడిబి సిఇఒ సాయికాంత్‌వర్మ, ఆర్టీజిఎస్ సిఇఒ దినేష్ కుమార్, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి కార్తికేయ మిశ్రా, ఏపి ప్రభుత్వ ఇన్వెస్టిమెంట్స్ విభాగం ఉన్నతాధికారి యువరాజ్ పాల్గొన్నారు.పరిపాలన వ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను ఉపయోగించడం ద్వారా ప్రజలకు వేగవంతమైన, మెరుగైన సేవలు అందించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనా విధానానికి అనుగుణంగా ఈ ఒప్పందం చేసుకుంటున్నామని గూగుల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ బిక్రమ్ సింగ్ బేడీ, గూగుల్ మ్యాప్స్ ఇండియా జనరల్ మేనేజర్ లలితా రమణి తెలిపారు. తాము ఏపి >>2



రాష్ట్ర ప్రభుత్వంతో మంత్రి లోకేష్ సమక్షంలో గూగుల్ సంస్థ కీలక ఒప్పందం దృశ్యం

# రాష్ట్రాలలో పెరుగుతున్న నిరుద్యోగం

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** అభివృద్ధిలో శరవేగంగా దూసుకునిపోతూ శరవేగంగా అభివృద్ధిచెందుతున్న దేశంగా భారత్ ప్రపంచ రికార్డులకెక్కినా దేశంలో నిరుద్యోగం మాత్రం అదేస్థాయిలో పెరుగుతున్నట్లు తెలుస్తోంది. 2022-23 సంవత్సరం నాటికి జాతీయ నిరుద్యోగిత రేటులో తగ్గుదల ఉంది. 15 ఏళ్ల అంతకంటే ఎక్కువ వయసు కల వ్యక్తుల్లో నిరుద్యోగితరేటు 3.2శాతంకు చేరింది. 2020-21లో 4.2శాతం అయితే 2021-22లో అయితే 4.1శాతంగా ఉంది. నిరుద్యోగం ఎక్కువ ఉన్న రాష్ట్రాల్లో కేంద్రపాలిత ప్రాంతం లక్షద్వీప్ ఎక్కువ ఉంది. ఇక్కడ 11.1శాతం నిరుద్యోగిత రేటు ఉంది. గోవా అండమాన్,నికోబార్ దీవులు 9.7శాతం, నిరుద్యోగిత రేటును నమోదుచేసాయి. కాలానుగుణ ఉపాధి, ప్రభుత్వరంగ ఉద్యోగాలపై ఆధారపడటం తదితరమైనవి నిరుద్యోగాన్ని సవాల్‌చేస్తున్నాయి. ప్రభుత్వరంగంల పరిమిత అవకాశాలవల్లనే నిరుద్యోగం పెరుగుతున్నట్లు తేలింది. ఇక నాగాలాండ్,కేరళ రాష్ట్రాలు వరుసగా 9.1శాతం,7.0శాతంరేట్లతో రెండోస్థానంలో ఉన్నాయి. కేరళలో అధిక అక్షరాస్యత తక్కువ ఉపాధి అవకాశాలనే వైరుధ్యంతో ఉంది. >>2

# 'మహా' సిఎంగా ఫడ్నవిస్ ప్రమాణం

## డిప్యూటీలుగా షిండే, అజిత్‌పవార్

**ముంబయి, డిసెంబరు 5:** అత్యధిక మెజార్టీతోగెలిచినా సిఎం పదవి ఎంపికపై 11 రోజులపాటు కొనసాగిన ఉత్కంఠకు తెరపడింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా మూడోసారి దేవేంద్ర ఫడ్నవిస్ ప్రమాణ స్వీకారంచేసారు. ఆయనతోపాటే ఇద్దరు డిప్యూటి సీఎంలుగా షిండే శివసేన ఏక్‌నాథ్‌షిండే, ఎన్సీపీ అజిత్ వర్గం అధినేత అజిత్‌పవార్‌లు ప్రమాణ స్వీకారంచేసారు. దక్షిణ ముంబయిలోని ఆజాద్‌మైదాన్‌లో గవర్నర్ సిపి రాధాకృష్ణన్ వీరు ముగ్గురిచేత ప్రమాణస్వీకారం చేయించారు. బిజెపి అతిరథమహారథులు అందరూ హాజరయిన ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి బాలివుడ్, క్రికెట్‌ప్రముఖులు కూడాహాజంయ్యారు. అంతకుముందు ఆయన స్వగృహంలో తల్లి ఆశీస్సులను అందుకున్నారు. తర్వాత సిద్ధివినాయకదేవాలయానికి వెళ్లిప్రత్యేకపూజలు చేసారు. మహారాష్ట్రలోని విధానమంత్రాలయలో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పించి అనంతరం ఆజాద్‌మైదాన్‌కు >>2

## నటి జత్వాని కేసులో తీర్పు రిజర్వు

**విజయవాడ డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన ముంబై నటి జత్వాని కేసులో నిందితుడు కుక్కల విద్యాసాగర్ బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. ఈ కేసులో వాదనలను హైకోర్టు ముగించింది.నిందితుడు విద్యాసాగర్,ప్రభుత్వం తరపు న్యాయవాదుల వాదనలు పూర్తిగా విన్న తరువాత తీర్పు రిజర్వు చేసినట్లు తెలిపింది. ఈ కేసుల నిందితుడు.వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత విద్యాసాగర్ జత్వాని కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని పిటిషన్ దాఖలు చేశారు. కుక్కల విద్యాసాగర్ ఇక హైకోర్టులో >>2

## విజయసాయికి సిఐడి లుకవుట్ నోటీసులు

**విజయవాడ,డిసెంబరు5,ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ ఎంపీ విజయసాయి రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ సిఐడి విభాగం లుక్ ఔట్ నోటీసులు జారీ చేసింది. ఆయనతోపాటు వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డి, అరబిందో యజమాని శరత్ చంద్ర రెడ్డి పై ఎల్వోసీ ఇచ్చింది. ఈ ముగ్గురూ విదేశాలకు పారిపోకుండా ముందు జాగ్రత్తగా ఈ సర్క్యులర్ జారీ చేసింది. కాకినాడ సీ పోర్ట్ లిమిటెడ్, కాకినాడ సెజ్‌లోని రూ. 3,600 కోట్ల విలువైన వాటాలను కర్నాటి వెంకటేశ్వరరావు, కెవి రావు నుంచి గత ప్రభుత్వ హాయంలో >>2

# భవన నిర్మాణ అనుమతులకు ఇక సింగిల్ విండో విధానం

## రాజధానిలో ఐకానిక్ భవన నిర్మాణాల పనులు త్వరలో మొదలు: మంత్రి నారాయణ



**విజయవాడ, డిసెంబరు5, ప్రభాతవార్తప్రతినిధి:** భవనాలు,లేఅవుట్ల అనుమతులు సులభతరం చేస్తూ ఏపి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది.టౌన్ ప్లానింగ్ విభాగంలో సంస్కరణలపై వేసిన కమిటీ రిపోర్ట్‌కు సిఎం ఆమోద ముద్ర వేశారు.15 మీటర్ల ఎత్తు వరకూ భవనాల నిర్మాణాల ప్లాన్‌లకు మున్సిపల్ శాఖ అనుమతి అవసరం లేదు.రాష్ట్రంలో వచ్చేనెల 31 నుండి వివిధ భవన నిర్మాణాలకు సంబంధించిన అనుమతులను మరింత సులభతరం చేయడం ద్వారా సింగిల్ విండో విధానంలో అనుమతులిచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖామాత్యులు పి.నారాయణ వెల్లడించారు.

మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు భవన నిర్మాణాలకు సంబంధించిన వివిధ అనుమతులను వేగవంతంగా సులభంగా ఇచ్చే అంశంపై మున్సిపల్‌శాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారన్నారు. వివిధ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న భవన నిర్మాణ అనుమతులు పరిశీలనకై 7 కమిటీలను ఏర్పాటు చేయగా వారు 10 రాష్ట్రాల్లో అధ్యయనం చేసి వచ్చి నివేదిక సమర్పించారని మంత్రి నారాయణ వివరించారు.భవన నిర్మాణ అనుమతులకై నిర్మాణ దారులు వివిధ శాఖల అనుమతులకై రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్,అగ్నిమాపక శాఖలతో పాటు గనులు,రైల్వే,విమానాశ్రయ ప్రాంతాల సమీపంలో అయితే ఆయా శాఖల చుట్టూ అనుమతులకై తిరిగడం నెలల తరబడి వేచి ఉండాల్సిన అవసరం లేకుండా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా అన్ని అనుమతులు ఒకేచోట సింగిల్ విండో విధానంలో పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు.ఇందుకు సంబంధించి ఆయా శాఖల సర్వర్లను మున్సిపల్ పరిపాలనశాఖ సర్వర్‌తో ఇంటిగ్రేట్ చేయనున్నట్టు తెలిపారు. ఈవిధానం వచ్చే నెల 31 నుండి అమలులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి నారాయణ వివరించారు.

లైసెన్సు సర్వేయర్లు భవన నిర్మాణ అనుమతులకు సంబంధించిన ప్రతిపాదనలను ఆన్‌లైన్లో అప్లై చేస్తే అందుకు సంబంధించిన అనుమతులను సకాలంలో మంజూరు చేయడం జరుగుతుందని మంత్రినారాయణ వెల్లడించారు. ఈ అను >>2

## అంతరిక్ష ప్రయోగాలలో సరికొత్త చరిత్ర: సోమనాథ్
9లో

# రాష్ట్రం అన్నిరంగాల్లో వెనకబాటు



## వైద్య, వ్యవసాయ రంగాల పరిస్థితి మరింత దయనీయం

## ప్రజల తరపున నిలబడదాం

## పార్టీ నేతలతో మాజీ సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వ్యవస్థలన్నీ పూర్తిగా నీరుగారిపోతున్నాయని మాజీ సిఎం, వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. వైద్య రంగం పరిస్థితి దయనీయంగా ఉంది, వ్యవసాయ రంగం కూడా కుదేలైందన్నారు. విచ్చలవిడిగా అవినీతి పెరిగిపోయిందన్నారు.ప్రతి నియోజకవర్గంలో పేకాట క్లబ్బులు, లిక్కర్ మాఫియా, శాండ్ మాఫియా విజృంభిస్తున్నాయన్నారు. నియోజకవర్గాల్లో మైనింగ్ సహా ప్రతిదానికి ఎమ్మెల్యేలకు మామూళ్లు ఇవ్వాలన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందన్నారు. తొలిసారిగా మేనిఫెస్టోలో హామీలను మనం తూచ తప్పకుండా అమలు చేశామన్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడే సంక్షేమ కేలండర్ ఇచ్చామన్నారు. మనం కుటుంబం మొత్తానికి సహాయం చేశాం. టిడిపి ఇంటిలో ఉన్న ప్రతి ఒక్కరికీ సాయం చేస్తామని అబద్దాలు చెప్పారు. మనం ప్రజల తరపున నిలబడాల్సిన సమయం వచ్చిందన్నారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా చెందిన పార్టీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం వచ్చి దాదాపు ఆరునెలలు కావస్తోంది. ఆరునెలల కాలంలోనే ఇంత తీవ్రమైన వ్యతిరేకత వచ్చిన పరిస్థితులు గతంలో ఎప్పుడూ లేదు. తొలిసారిగా చూస్తున్నాం. ఇలాంటి నేపథ్యంలో మనమంతా కలిసికట్టుగా ఏం చేయాలని ఆలోచన చేసి ఆ దిశగా అడుగులు ముందుకు వేస్తున్నాం. కేవలం వైయస్సార్సీ ప్రభుత్వం మాత్రమే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేసిందని మనం సగర్వంగా చెప్పగలం. బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడే ఏ పథకం ఏ నెలలో ఇస్తామో ముందుగానే బడ్జెట్‌తో పాటు సంక్షేమ కేలండర్‌ను విడుదల చేసి క్రమం తప్పకుండా ఆ నెలలో బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేశాం. ఆ రకమైన మంచి మనం చేశాం. ఆ రకమైన మంచి చేసినా కూడా ప్రతిపక్షంలో కూర్చోవాల్సి వచ్చింది. అందుకు కారణాలు ఏమైనా వాటిని పక్కనపెడితే... మనకు గత ఎన్నికల్లో 50 శాతం ఓట్ షేర్ వస్తే ఈ సారి 40 శాతం వచ్చింది. ఇవాల్టికి నా దగ్గరకు వచ్చిన మన ఎమ్మెల్యేలు, ఇన్ ఛార్జీలు.. మీ దగ్గర అతి మంచితనం, అతి నిజాయితీ ఈ రెండూ మనకు సమస్యలు అంటున్నారు. కానీ రేపు మరలా మనం ఈ గుణాలతోనే అధికారంలోకి వస్తాం.

మరోవైపు వ్యవస్థలన్నీ పూర్తిగా నీరుగారిపోతున్న పరిస్థితులు. స్కూళ్లలో నాడు నేడు లేదు. ఇంగ్లిషు మీడియంలేదు. మన హయాంలో రోజు కొక మెనూతో భోజనం పెట్టే గోరుముద్ద >>2

6-12pg2exHMNWJQE.qxd:6-12pg2exHMNWJQE.qxd 01/01/01 9:43 AM Page 1






న్యూఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో గురువారం వినూత్న రీతిలో నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ ఎంపీలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర ఎంపీలు

# సింగిల్ విండో విధానం

>> మ తులు మంజూ రుకు సంబంధించి ఎవరైనా లైసెన్సుడు సర్వేయర్లు అవకతవకలు పాల్పడితే అలాంటి వారి లైసెన్సును రద్దు చేయడం తోపాటు వారిపై చట్టపరమైన క్రిమినల్ చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.దీనిపై ఏర్పాటైన టాస్కుఫోర్సు కూడా ఆన్లైన్ నిరంతరం పర్యవేక్షణ చేస్తుందని తెలిపారు.

రాష్ట్రంలో వివిధ లేఅవుట్లలో ప్రస్తుతం 12 అడుగుల వరకూ స్థలాన్నిరోడ్లకు కేటాయించాల్సి ఉండని అయితే వివిధ రాష్ట్రాల్లో అది 9 అడుగులుగా ఉండని అదే విధానాన్ని రాష్ట్రంలో కూడా అనుసరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పేర్కొన్నారు.అదే విధంగా 500 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మించే వాణిజ్య భవనాలు,నివాస భవనాలకు సంబంధించి సెల్లార్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.హై రైజ్ భవనాలకు సంబంధించి సెట్ బ్యాక్ ఏరియా ఎంత ఉండాలనే దానిపై కూడా స్పష్టమైన అనుమతులు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. టీడీఆర్ బాండ్లకు సంబంధించి కూడా సీఎంతో జరిగిన సమావేశంలో చర్చకు రావడం జరిగిందని దానిపై పూర్తి వివరాలు సేకరించి రావాలని 15 రోజుల్లో మరలా సమీక్షిస్తానని సీఎం చెప్పారని అన్నారు.మెప్మాకు సంబంధించి ప్రస్తుతం సుమారు 28లక్షల మంది సభ్యులుగా ఉన్నారని వారి అభ్యున్నతికి పీ4 విధానంలో రానున్న రోజుల్లో మరిన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు.రాష్ట్రంలో అమృత్ 2.0 ను రెండేళ్లలో పూర్తి చేయాలని సీఎం ఆదేశించారని ఆ ప్రకారం తగిన చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి నారాయణ పేర్కొన్నారు.

అమరావతి రాజధానికి సంబంధించి మంత్రి నారాయణ మాట్లాడుతూ రాజధాని అమరావతి అని పార్లమెంటులో కేంద్రం గతంలోనే స్పష్టంగా చెప్పిందని కేంద్రం అధికారిక గెజిట్ను జారీ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని చెప్పారు.ఐదు ఐకానిక్ టవర్లు,అసెంబ్లీ, హైకోర్టు డిజైన్లను నార్మన్ ఫోస్టర్స్ సంస్థ గతంలో రూపొందించిందని అయితే గత ప్రభుత్వం నార్మన్ ఫోస్టర్స్ సంస్థ టెండర్లను, వారి డిజైన్లను రద్దు చేసిందని గుర్తు చేశారు. అందుకే మళ్లీ ఆభవనాల డిజైన్ల కోసం టెండర్లు పిలవగా ఆ టెండర్లు మరలా నార్మన్ ఫోస్టర్స్ సంస్థకే వచ్చాయని సీఆర్డీఏ సమావేశంలో వాటికి ఆమోదాలు ఇవ్వడం జరిగిందని అన్నారు.త్వరలోనే వీటి తుది డిజైన్లకు సంబంధించిన ఉత్తర్వులు ఇస్తామని,గత ప్రభుత్వం ఎలాంటి నోటీసు లేకుండా టెండర్లు రద్దు చేయడంతో నార్మన్ ఫోస్టర్స్ ఆర్బిట్రేషన్ వేసిందని అన్నారు.అందుకే అంతర్జాతీయ ఆర్బిట్రేషన్ కేంద్రంలో వారికి రూ.9 కోట్లు పరిహారం చెల్లించాల్సి వచ్చిందని ఆ కారణంగానే ఇప్పుడు మళ్లీ రీటెండర్ పిలవాల్సి వచ్చిందన్నారు. రాజధాని ప్రాంతంలో నిర్మాణాలకు సంబంధించిన పనులు త్వరలోనే మొదలు అవుతాయని ప్రపంచ బ్యాంకు రుణానికి ఎలాంటి ఇబ్బంది లేదని దశలవారీగా రుణం ఇచ్చేందుకు ప్రపంచ బ్యాంకు ఇప్పటికే ముందుకు వచ్చిందని మున్సిపల్ శాఖమంత్రి పి.నారాయణ స్పష్టం చేశారు.

# తీర్పు రిజర్వు

>> జత్వాని, పోలీసుల తరపు న్యాయవాది నట్రా శ్రీనివాస్ పిపి లక్ష్మీ నారాయణ వాదనలు వినిపించారు. బెయిల్ మంజూరు చేస్తే నిందితుడు కేసును ప్రభావితంచేస్తారని కోర్టుకు తెలిపారు. విద్యాసాగర్ తరపు న్యాయవాది నిరంజన్ రెడ్డి మంగళవారం రోజు కూడా కుక్కల విద్యాసాగర్ పిటిషన్ పై వాదనలు కొనసాగాయి. అయితే, తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేసిన హైకోర్టు ఈ రోజు కూడా ఈ కేసులో ఇరువర్గాల వాదనలు వింది. ఇరుపక్షాల వాదనలు పూర్తి కావడంతో కుక్కల విద్యాసాగర్ బెయిల్పై తీర్పును రిజర్వ్ చేసింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఈ నెల 9 వ తేదీన కుక్కల విద్యాసాగర్ బెయిల్ ఆర్డర్స్ పై ఇవ్వనుంది.

# రెవెన్యూ సమూల ప్రక్షాళన

>> నట్లు అధికారులు తెలిపారు. ఈ 7,827 ఎకరాలకు సంబంధించి జరిగిన అవకతవకల్లో రెవెన్యూ అధికారులు, సిబ్బంది సహా ఎవరి పాత్ర ఉంది, కారకులు ఎవరు, తెరవెనుక ఉన్న వాళ్లు, బినామీలు, రాజకీయ నేతల ప్రమేయాన్ని కూడా తేల్చాలని సిఎం ఆదేశించారు.

**రీ సర్వే సమస్యల సత్వర పరిష్కారం**

మొత్తం 16,816 గ్రామాలకు గాను 6,698 గ్రామాల్లో 85 లక్షల ఎకరాల్లో రీ సర్వే పూర్తి అయ్యింది. అయితే ఆ రీ సర్వేలో తప్పులపై ప్రజల నుంచి 2,79,148 ఫిర్యాదులు వచ్చాయి. వీటిని పరిష్కరించడంతో పాటు...ఇప్పటికే రీ సర్వే జరుగుతున్న గ్రామాలతో పాటు....రీ సర్వే మొదలవ్వని గ్రామాల్లోకూడా పారదర్శకంగా, సమస్యలు తలెత్తకుండా సర్వే పూర్తి చెయ్యాలని సిఎం ఆదేశించారు. అనంతరం రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ... గత ప్రభుత్వం 77,98,516 సరిహద్దు రాళ్ల నాటి సిఎం బొమ్మలతో ముద్రించింది. కూటమి ప్రభుత్వం వీటిని తొలగించి సరిహద్దు రాళ్లు ఇస్తామన్న మాట మేరకు...ఆ రాళ్లపై బొమ్మల తొలగింపు జరుగుతోంది. దీనిలో భాగంగా ఇప్పటి వరకు 4,40,651 రాళ్లపై బొమ్మలు తొలగించాం. ఒక్కో రాయిపై బొమ్మ తొలగించేందుకు రూ. 15 ఖర్చు అవుతుంది. మొత్తం అన్ని రాళ్లపై గల పాలకుల బొమ్మలు తొలగించేందుకు రూ. 12 కోట్లు ఖర్చు అవుతుందని...జనవరి నాటికి ఈ పనులు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రికి వివరించారు. వివరాల సిఎం మాట్లాడుతూ.....రెవెన్యూ శాఖ సమూల ప్రక్షాళన ద్వారా, కఠిన నిర్ణయాల ద్వారా ప్రజల ఇబ్బందులు తగ్గించాలని అన్నారు. భూములు బలవంతంగా లాక్కునేందుకు 22ఏలో పెడతామని బెదిరించి చేసిన కబ్జాలు అనేకం ఉన్నాయని వీటిపై వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా కూడా చర్యలు తీసుకోవాలన్నారు.

# రెవెన్యూ సదస్సులు

>> జకు పర్యవేక్షణ చేస్తారు. ఈసదస్సుల సందర్భంగా సంబంధిత శాఖల అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శించి ఫ్రీహోల్డ్ మరియు సెక్షన్ 22ఏ కు సంబంధించిన భూఆక్రమణ సమస్యలతో ప్రభావితమైన వారి నుండి ముందస్తు సమాచారంతో వినతులను స్వీకరించడం జరుగుతుందన్నారు.జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ జిల్లా షెడ్యూల్ను ఖరారు చేసి,గ్రామ,మండల స్థాయి పిటిషన్ల స్వీకరణ,పరిష్కార విధానాన్ని పర్యవేక్షించి సకాలంలో ఆయా ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు.ప్రతి రెవెన్యూ గ్రామంలో రోజంతా .చిన్న రెవెన్యూ గ్రామాలకు ఒకపూటలో రెవెన్యూ సదస్సు నిర్వహణకు తగినంత కార్యాచరణతో పాటు తగు వనరులు ఉన్న స్థానిక ప్రదేశాలను ఎంపిక చేసుకోవాలని చెప్పారు.రెవెన్యూ సదస్సు గురించి ప్రజలకు తెలియ జేయడానికి స్థానిక మీడియాను ఉపయోగించి విస్తృత ప్రచారాన్ని కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. ఈసమావేశాల ఉద్దేశ్యం,సదస్సుల జరిగే తేదీలు,వేదిక వివరాలతో కూడిన కరపత్రాలు మరియు పోస్టర్లను అన్ని గ్రామ పంచాయితీల్లో పంపిణీ చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.రెవెన్యూ సదస్సుల తేదీ మరియు స్థలాన్ని టాంటాం ద్వారా గ్రామస్థులకు తెలియజేయాలని గ్రామ పంచాయతీ కార్యాలయం,పాఠశాల,గ్రామ సచివాలయం,ఐకెపి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వంటి ముఖ్యమైన ప్రదేశాల్లో ప్రదర్శించాలని తెలిపారు.

తహసీల్దార్,రెవెన్యూఇన్స్పెక్టర్,సంబంధిత గ్రామాల వి.ఆర్.ఓ.,మండల సర్వేయర్, రిజిస్ట్రేషన్ శాఖప్రతినిధి, అవసరమైతే చొట్ల అటవీ,దేవాదాయ శాఖ,వక్ఫ్ బోర్డు సిబ్బందితో కూడిన ఆయాదికారి బృందాలు ఆయా గ్రామాల సందర్శన గురించి గ్రామస్తులకు ముందస్తుగా తెలియజేసి విస్తృత ప్రచారం చేయాలని సిసోడియా జిల్లా కలక్టర్లను ఆదేశించారు. జిల్లా స్థాయి అధికారులను మండల నోడల్ అధికారులుగా నియమించి వారి ఆధ్వర్యంలో ఈరెవెన్యూ సదస్సులు విజయవంతంగా నిర్వహించాలని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా జిల్లా కలక్టర్లను ఆదేశించారు.

# ఎఐతో వినూత్న ఆవిష్కరణలు

>> ప్రభుత్వంతో కలిసి చేపట్టే కార్యక్రమాలు భవిష్యత్తు ఎఐ ఆధారిత సేవల్లో సాధికారిత సాధించడానికి ఆలంబనగా నిలుస్తాయని అన్నారు. మేము ప్రపంచంలోని అత్యంత ముఖ్యమైన సమస్యలకు పరిష్కారాల కోసం ప్రాథమిక పరిశోధనకు ప్రాధాన్యతనిస్తాం. ఎఐ ద్వారా సమాజానికి సానుకూల ప్రయోజనాలను పెంచడానికి గూగుల్ కట్టుబడి ఉంది. మేము ప్రపంచంలోని అత్యంత ముఖ్యమైన సమస్యలకు పరిష్కారాల కోసం ప్రాథమిక పరిశోధనకు ప్రాధాన్యతనిస్తాం. విభిన్న కమ్యూనిటీల సహకారంతో వేగవంతమైన పురోగతి సాధించాలన్నది తమ లక్ష్యమని లలిత రమణి చెప్పారు.గూగుల్ సంస్థతో కృతిమ మేధోరంగంలో ఒప్పందం సందర్భంగా రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజి శాఖల మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఈజ్ ఆఫ్ లివింగ్ తమ ప్రభుత్వ విధానమని తెలిపారు. దైనందిక జీవితంలో ప్రజలు తమకు అవసరమైన వివిధ రకాల సర్టిఫికేట్లు, సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారికి అందుబాటులోఉండే సెల్ ఫోన్ వంటి సాధనం ఆయా సేవలను అందుబాటులోకి తేవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

**సిఎం చంద్రబాబును కలిసిన గూగుల్ సంస్ధ ప్రతినిధులు**

సిఎం చంద్రబాబు నాయుడు గారిని గూగుల్ క్లౌడ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ అండ్ కంట్రీ ఎండీ బిక్రమ్ సింగ్ బేదీ ఉండవల్లి నివాసంలో గురువారం కలిశారు. ఎఐలో రాష్ట్ర ప్రభుత్వం, గూగుల్ సంస్థ మధ్య మంత్రి నారా లోకేష్ సమక్షంలో జరిగిన ఒప్పందానికి ముందు గూగుల్ ప్రతినిధులు సిఎంను కలిశారు. గూగుల్, రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఒప్పందం ఒక గొప్ప ముందడుగని సీఎం చంద్రబాబు అన్నారు. కృతిమ మేధో రంగంలో కచ్చితంగా ఏపీ అంతర్జాతీయ స్థాయిలో ముందంజన నిలుస్తోందన్నారు.

## THE GOVERNMENT OF BODOLAND
Results of 05/12/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:23**
1st Prize Rs.100000/- 340401
2nd Prize Rs.7000/- 81440
3rd Prize Rs.3500/-
04368 33532 38467 42912 42978
47101 51579 67183 72862 95950
4th Prize Rs.200/-
0112 0260 1071 3676 3701
3809 4817 5023 6997 7414
5th Prize Rs.100/-
1379 2060 2221 2412 2885
2973 4691 4702 6968 9350
6th Prize Rs.50/-
0046 2159 3696 5368 7673 8897
0123 2421 3851 5479 7734 9035
0137 2456 4044 5572 7805 9065
0214 2553 4141 5676 7937 9168
0220 2746 4249 5702 7964 9183
0453 2761 4251 5732 8086 9224
0494 2784 4370 5760 8106 9254
0518 2906 4414 5906 8138 9633
0630 2924 4661 6169 8203 9677
0768 3015 4726 6230 8217 9692
0831 3297 4854 6537 8276 9719
1387 3402 4941 6607 8319 9846
1483 3435 5045 6990 8365 9887
1616 3459 5066 7266 8526 9953
1784 3505 5139 7453 8576 9989
1786 3538 5208 7558 8608
1898 3565 5323 7611 8666

**SINGAM SERIES Dr No:23**
1st Prize Rs.100000/- 253458
2nd Prize Rs.7000/- 60930
3rd Prize Rs.3500/-
22073 26023 45923 55026 55552
61329 61596 86720 88015 96880
4th Prize Rs.200/-
2513 4216 4247 5798 6541
7160 7221 7389 7571 9186
5th Prize Rs.100/-
1471 1899 4819 5125 6974
7060 7095 7336 7754 8053
6th Prize Rs.50/-
0202 1796 3187 4621 6559 8151
0472 1893 3258 4978 6610 8521
0613 1897 3427 5119 6843 8537
0677 1906 3579 5302 6926 8761
0776 1914 3589 5361 7286 8783
0782 2218 3613 5415 7294 8991
0798 2293 3645 5645 7477 9066
0841 2350 3667 5692 7522 9144
1056 2421 3668 5839 7592 9455
1074 2501 3885 5947 7612 9500
1177 2510 4003 6071 7661 9726
1280 2659 4008 6277 7700 9728
1417 2812 4101 6425 7763 9742
1420 2905 4369 6433 7793 9800
1435 2914 4471 6457 7884 9995
1667 2929 4553 6499 7969
1717 3113 4571 6502 8005

**KUIL SERIES Dr No:23**
1st Prize Rs.100000/- 187733
2nd Prize Rs.7000/- 06866
3rd Prize Rs.3500/-
02419 17185 25596 32884 58926
68493 76303 84996 93960 96304
4th Prize Rs.200/-
0158 0324 0403 3700 4474
4970 6456 6559 7958 8243
5th Prize Rs.100/-
0317 0435 0457 2852 5617
6571 6787 7216 9231 9811
6th Prize Rs.50/-
0038 1524 3015 4971 6672 8217
0048 1669 3162 5012 6798 8394
0057 1927 3234 5014 7041 8420
0161 1961 3405 5037 7168 8441
0342 2134 3507 5038 7183 8897
0414 2149 3606 5242 7227 8977
0446 2244 3613 5244 7266 9019
0456 2253 3796 5334 7280 9156
0632 2473 3906 5384 7444 9161
0645 2482 4077 5521 7808 9204
0694 2697 4121 5781 7842 9296
0875 2774 4210 5847 7904 9482
0941 2849 4268 5877 7913 9565
1174 2853 4459 5887 7924 9627
1247 2879 4703 6206 7953 9916
1346 2955 4932 6468 8048
1463 2975 4934 6581 8206

**ROSA SERIES Dr No:23**
1st Prize Rs.100000/- 168588
2nd Prize Rs.7000/- 10391
3rd Prize Rs.3500/-
16591 33198 34320 37867 38723
55474 66313 87935 88130 98069
4th Prize Rs.200/-
1979 1993 2055 3564 4187
4589 5596 6608 7331 7930
5th Prize Rs.100/-
0321 2858 2877 3409 4413
7479 8986 9556 9768 9798
6th Prize Rs.50/-
0033 1641 2998 5120 6974 8219
0184 1752 3084 5278 7029 8361
0269 1810 3324 5363 7070 8363
0417 1812 3387 5409 7237 8393
0485 1824 3404 5495 7269 8453
0596 1959 3694 5730 7326 8611
0708 2015 3737 5943 7385 8815
0761 2168 3872 5955 7475 8847
0965 2186 3883 5962 7510 9037
1096 2209 3913 6035 7619 9066
1153 2224 4065 6184 7651 9355
1237 2244 4468 6343 7742 9505
1337 2311 4804 6348 7882 9559
1397 2679 4805 6446 8048 9714
1408 2768 4888 6447 8076 9961
1449 2950 4928 6688 8077
1471 2976 5119 6733 8133

**DEAR SERIES Dr No:23**
1st Prize Rs.100000/- 431576
2nd Prize Rs.7000/- 24560
3rd Prize Rs.3500/-
10796 44809 53636 54635 61921
67738 78256 90780 92013 95718
4th Prize Rs.200/-
0340 0450 0837 1066 1696
3147 5510 5988 8388 8948
5th Prize Rs.100/-
0206 2528 3090 4061 5898
6551 7044 7105 8213 9171
6th Prize Rs.50/-
0077 1786 3673 5042 7414 9110
0128 2161 3732 5313 7493 9161
0319 2218 3847 5628 7563 9185
0330 2224 3989 5992 7658 9195
0521 2243 3996 6386 7676 9205
0605 2433 3999 6446 7961 9213
0679 2539 4217 6532 7997 9223
0736 2612 4326 6577 8150 9423
0811 2614 4339 6637 8192 9438
0821 2667 4359 6745 8240 9457
0899 2839 4463 6771 8400 9594
1016 3062 4538 6871 8434 9598
1147 3246 4708 7070 8824 9628
1160 3293 4724 7074 8880 9659
1183 3416 4755 7076 8932 9927
1458 3639 4757 7146 8967
1516 3670 4798 7223 9106

**THANGAM SERIES Dr No:23**
1st Prize Rs.100000/- 397814
2nd Prize Rs.7000/- 94243
3rd Prize Rs.3500/-
29493 32809 37450 38802 42732
51157 56081 61966 65958 68986
4th Prize Rs.200/-
1494 2107 2215 2762 3629
5960 8294 8588 9455 9974
5th Prize Rs.100/-
2342 3116 3161 3377 5027
5434 5978 6473 7520 9046
6th Prize Rs.50/-
0087 2129 3534 5677 7962 9200
0329 2192 3602 5707 7974 9272
0355 2217 3693 5904 8175 9296
0852 2242 3788 5988 8342 9361
1041 2291 3865 6210 8387 9424
1081 2755 3906 6867 8446 9472
1118 2880 3907 6965 8485 9485
1362 2924 4218 7005 8497 9515
1533 3004 4245 7160 8509 9576
1562 3008 4880 7275 8524 9651
1706 3243 5204 7335 8689 9699
1736 3333 5244 7391 8690 9753
1947 3383 5511 7500 8736 9865
1989 3399 5521 7539 8741 9903
2036 3428 5578 7542 8895 9913
2071 3437 5604 7629 9147
2082 3468 5674 7825 9197

THE GOVERNMENT OF BODOLAND
Results of 05/12/2024
M.R.P. ₹.2/-

**ABBLE SERIES Dr No:23**
1st Prize Rs.100000/- 577408
2nd Prize Rs.7000/- 30012
3rd Prize Rs.3500/-
13180 25008 41327 54162 55195
61544 67408 74673 83346 88750
4th Prize Rs.200/-
0901 2313 3081 3370 3591
5964 7036 7342 7976 8540
5th Prize Rs.100/-
1822 2150 4239 4665 4771
5559 5850 7548 8802 9589
6th Prize Rs.50/-
0026 1387 2740 4378 6361 8006
0030 1483 2797 4400 6447 8060
0070 1516 2939 4843 6542 8067
0162 1526 2999 4952 6671 8100
0169 1641 3191 4993 6875 8392
0235 1759 3318 5118 7018 8440
0271 1816 3395 5131 7415 8771
0410 1903 3446 5277 7461 8860
0433 1956 3494 5347 7578 9321
0511 1968 3594 5355 7631 9336
0811 2096 3608 5684 7648 9417
0909 2098 3648 5757 7723 9596
0998 2350 3871 5929 7781 9628
1009 2411 3973 6044 7803 9677
1012 2489 4024 6115 7843 9981
1255 2532 4240 6161 7856
1325 2543 4243 6304 7938

**NALLANERAM SERIES Dr No:23**
1st Prize Rs.100000/- 223113
2nd Prize Rs.7000/- 37929
3rd Prize Rs.3500/-
00246 04888 21875 53594 54227
57598 68993 79028 84838 89337
4th Prize Rs.200/-
1606 1753 4784 5708 6690
7205 7493 8729 9253 9866
5th Prize Rs.100/-
2040 2053 2164 3467 3918
4672 6378 6692 8568 9729
6th Prize Rs.50/-
0318 2087 3758 5734 7064 8627
0342 2104 3848 5778 7120 8710
0383 2186 3894 5823 7133 8768
0471 2232 3981 5898 7199 8877
0627 2245 4206 6166 7431 8935
0738 2284 4277 6247 7523 8945
0802 2540 4328 6305 7584 9041
0909 2564 4363 6308 7850 9096
0992 2740 4435 6422 7899 9126
1076 3079 4914 6505 8014 9231
1155 3122 5218 6575 8363 9234
1294 3331 5350 6639 8391 9366
1313 3440 5414 6677 8395 9406
1343 3456 5618 6681 8437 9439
1496 3533 5650 6749 8465 9573
1739 3554 5668 6947 8539
2061 3725 5678 6976 8606

**KUMARAN SERIES Dr No:23**
1st Prize Rs.100000/- 826164
2nd Prize Rs.7000/- 62328
3rd Prize Rs.3500/-
05294 34040 41464 50152 50916
59054 76446 88328 95961 98084
4th Prize Rs.200/-
2519 3159 4077 4292 4654
6366 7134 7448 7680 8236
5th Prize Rs.100/-
0393 1289 1529 2197 3048
3779 6579 7919 8014 8622
6th Prize Rs.50/-
0159 1916 3537 4847 7107 8301
0257 1929 3581 4882 7162 8306
0267 1945 3613 4889 7209 8313
0397 1946 3619 5214 7230 8472
0439 1990 3656 5423 7284 8679
0540 2186 3959 5446 7417 8737
0614 2190 3960 5818 7509 8770
0854 2221 4004 5828 7603 8785
0994 2283 4033 5848 7609 8817
1272 2294 4187 5952 7779 8953
1403 2402 4203 5990 7783 9044
1446 2405 4237 6190 8019 9332
1612 2423 4384 6386 8083 9449
1648 2650 4510 6413 8158 9641
1768 2828 4659 6496 8178 9998
1806 3015 4761 6584 8248
1885 3449 4783 6913 8274

**VISHNU SERIES Dr No:23**
1st Prize Rs.100000/- 335721
2nd Prize Rs.7000/- 58261
3rd Prize Rs.3500/-
00318 22400 36078 49564 59311
60513 64740 65927 67255 87136
4th Prize Rs.200/-
0522 0739 1411 2108 2665
3393 3818 4250 7271 8689
5th Prize Rs.100/-
3217 3505 3986 4040 4567
5245 5563 6241 7088 9278
6th Prize Rs.50/-
0185 1572 3058 5000 6600 8799
0376 1582 3379 5266 6758 8803
0382 1598 3425 5293 6938 9079
0384 1691 3489 5334 6972 9156
0420 1710 3574 5468 7173 9212
0501 1836 3765 5481 7621 9232
0527 1896 3908 5513 7633 9408
0577 1916 4003 5738 7766 9423
0580 1922 4015 5740 8068 9489
0637 2157 4025 5838 8236 9508
0645 2431 4045 5843 8344 9538
0771 2460 4050 5909 8548 9542
0816 2551 4368 6070 8605 9549
1254 2666 4399 6092 8683 9574
1276 2782 4520 6168 8706 9610
1335 2801 4572 6443 8714
1391 2862 4723 6576 8786

**SWARNALAXMI SERIES Dr No:23**
1st Prize Rs.100000/- 672789
2nd Prize Rs.7000/- 37443
3rd Prize Rs.3500/-
15159 26529 37687 48522 59517
61247 61551 72292 83341 94618
4th Prize Rs.200/-
1084 3528 4240 4773 5136
6803 7742 7918 8455 9539
5th Prize Rs.100/-
0360 0413 3467 3837 4924
5749 6985 9257 9454 9716
6th Prize Rs.50/-
0131 1594 2973 4401 6001 8018
0170 1625 2992 4678 6235 8023
0230 1678 3185 4873 6270 8049
0328 1703 3219 4904 6548 8107
0332 1709 3225 4908 6594 8245
0597 1891 3682 4973 6713 8346
0771 2139 3740 5072 6775 8573
0936 2367 3829 5374 6884 8649
1001 2454 3883 5393 6974 8756
1106 2521 3920 5466 7260 8784
1127 2539 3971 5495 7435 8870
1164 2553 4087 5690 7448 8934
1327 2604 4124 5711 7463 9205
1421 2630 4225 5755 7595 9351
1509 2658 4237 5854 7693 9691
1531 2723 4354 5873 7710
1541 2902 4392 5943 7790

**LION SERIES Dr No:23**
1st Prize Rs.100000/- 647915
2nd Prize Rs.7000/- 71835
3rd Prize Rs.3500/-
14406 14916 25866 36462 47316
58541 69589 82145 82632 93818
4th Prize Rs.200/-
0535 0903 1358 2310 3815
3911 4239 4610 5249 5733
5th Prize Rs.100/-
0391 0478 0868 3081 3594
3871 4404 5339 7488 8969
6th Prize Rs.50/-
0336 2176 4146 6034 7072 8687
0479 2459 4321 6091 7245 8833
0513 2529 4492 6164 7496 9014
0542 2725 4512 6262 7497 9146
0562 2770 4546 6287 7581 9204
0754 2806 4611 6295 7596 9226
1073 3184 4663 6312 7632 9308
1340 3277 4740 6320 7660 9334
1395 3292 4905 6465 7671 9540
1449 3298 4939 6492 7907 9554
1457 3338 4981 6717 8112 9629
1486 3426 5569 6742 8180 9758
1895 3802 5640 6743 8289 9776
1913 3885 5692 6754 8428 9802
2055 3944 5718 6776 8434 9814
2086 4104 5837 6813 8476
2132 4115 5843 6841 8644



ముంబయిలో సిఎంగా ప్రమాణస్వీకారానికి ముందు తల్లి ఆశీర్వాదం తీసుకుంటున్న ఫడ్నవిస్

# 'మహా' సిఎంగా ఫడ్నవిస్ ప్రమాణం

>> వెళ్లారు. ప్రమాణస్వీకారానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్ర మంత్రులు అమిత్షా, జెపినడ్డా, రాజ్నాథ్సింగ్, నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్, శివరాజ్సింగ్చౌహాన్, రాందాస్ అథవాలే, ఎపి సీఎం చంద్రబాబునాయుడు, బీహార్సీఎం నితీశ్కుమార్, యుపిసిఎంయోగి ఆదిత్యనాథ్, రాజస్థాన్ సిఎం భజన్లాల్శర్మ, ఎంపి సిఎం మోహన్యాదవ్ తదితరులతోపాటు ఇతర ఎన్డీయేపాలిత రాష్ట్రాలముఖ్యమంత్రులు అందరూ హాజరయ్యారు.

వ్యాపారవేత్త ముకేష్ అంబాని, మాజీ క్రికెటర్ సచిన్ తెండూల్కర్ అంజలి దంపతులు, బాలివుడ్నటులు షారూక్ఖాన్, సల్మాన్ఖాన్,సంజయ్దత్; రణ్బీర్కపూర్, రణ్వీర్సింగ్ ఇతర ప్రముఖులు తరలివచ్చారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి 230 స్థానాలు గెలుచుకున్న సంగతి తెలిసిందే. బిజెపి ఒక్కటే 132 సీట్లతో అతిపెద్దపార్టీగా వచ్చినా షిండే సేనకు 57, అజిత్పవార్ పార్టీకి 41 సీట్లు దక్కాయి. కాగా ముఖ్యమంత్రి ఫడ్నవిస్ వరుసగామూడోసారి చేసారు. 2019లో ప్రమాణస్వీకారంచేసినా మెజార్టీకి కలిసిరాకపోవడంతో ఐదురోజులకే రాజీనామాచేయాల్సి వచ్చింది. 22 ఏళ్లకే కార్పొరేటర్, 27 ఏళ్లకే నాగ్పూర్ మేయర్గాను, 44 ఏళ్లకే రాష్ట్రముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిననాయకుడిగా ఫడ్నవిస్కు రికార్డు ఉంది. 1999నుంచి వరుసగా గెలుస్తూ వచ్చిన ఆయన 2014లో మొదటిసారి మహారాష్ట్ర సీఎంగా ఎన్నికయ్యారు. 2022 జూన్లో షిండే శివసేనలో తిరుగుబాటుచేసి సీఎంగా బాద్యతలుచేపట్టారు. షిండేకేబినెట్లో ఫడ్నవిస్ డిప్యూటి సిఎంగా బాధ్యతలు నిర్వర్తించారు.

# రాష్ట్రం అన్నిరంగాల్లో వెనకబాటు

>> ఉండేది. ఇవాళ అధ్వాన్న పరిస్థితుల్లో మధ్యాహ్న భోజనం ఉంది. మూడో తరగతి నుంచి సబ్జెక్ట్ టీచర్లు, టోఫెల్ ఎత్తివేశారు. 8వతరగతి పిల్లల చేతుల్లో ట్యాబులు కూడా గాలికి ఎగిరిపోయిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. వైద్యరంగం పరిస్థితి కూడా అంతే దయనీయంగా ఉంది. ఆరోగ్యశ్రీ సేవలు అందించే నెట్ వర్క్ ఆసుపత్రులకు మార్చి నుంచి ఇంతవరకు బిల్లులు చెల్లింపులేదు. మార్చి నుంచి నవంబరు వరకు లెక్కిస్తే.. ఇప్పటికీ ఇంకా రూ.2400 బకాయిలు ఉన్నాయి.

వ్యవసాయ రంగం కూడా కుదేలైంది. దళారీ వ్యవస్థ లేకండా ధాన్యం నేరుగా రైతు వద్దకే వచ్చి కొనుగోలు చేసే కార్యక్రమం మనం చేస్తే... ఈరోజు ఏ రైతుకూ ధాన్యానికి కనీస మద్దతు ధర రావడం లేదు. రూ.200 నుంచి రూ.300 తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. ఇంత దారుణమైన పరిస్థితులు. మళ్లీ పథకాలు ఎలా ఉన్నాయని హలో అని ఫోన్ చేసి అడుగుతామంటున్నారు... అసలు పథకాలుంటే కదా. ఆరు నెలల ప్రభుత్వ పాలన వేగంగా నడిచిపోయింది. జమిలి అంటున్నారు. అందరం చురుగ్గా ప్రజల తరపున పనిచేయాలి. ప్రజల తరపున గళం వినిపించాలి. మీ అందరినీ నేను ఒక్కటే కోరుతున్నాను. ప్రతిఒక్కరూ ప్రజలకేం కావాలి, వారికి తోడుగా అండగా ఉండాలి. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోంది. ఇలాంటి సమయంలోనే మనం ప్రజలకు అందుబాటులో ఉండాలి. ప్రతి ఒక్కరూ దీన్ని గుర్తుపెట్టుకోవాలి. నా జిల్లాల పర్యటన కార్యక్రమం సంక్రాంతి తర్వాత జనవరి మూడో వారం నుంచి ప్రారంభం అవుతుంది.అక్కడే నిద్ర చేస్తాను. ప్రతి బుధవారం, గురువారం ఒక్కో పార్లమెంటు నియోజకవర్గంలో రెండు రోజులు అక్కడే ఉంటాను. కార్యకర్తలతో మమేకం అవుతాను. మోసంతో అధికారంలో వచ్చిన వీళ్ల ప్రజల కోపానికి గురికాకతప్పదన్నారు.

# లుకవుట్ నోటీసులు

>> బలవంతంగా లాగేసుకున్నారంటూ సీఐడీ నమోదు చేసిన కేసులో కీలక నిందితులుగా వీరున్నారు. వాటాలు రాసివ్వకపోతే అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని కేవీ రావును బెదిరించి, భయపెట్టి అత్యధిక షేర్లను అరబిందో సంస్థ సొంతం చేసుకుందనేది ప్రధాన అభియోగం.ఈ అంశంపై నిందితులు ఎవ్వరైనా చర్యలు తీసుకుంటామని ఇప్పటికే సీఎం చంద్రబాబు ప్రకటించారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్,పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్లు నేరుగా కాకినాడ పోర్టుకు వెళ్ళి ఈ వ్యవ హారంపై తీవ్రస్థాయిలో స్పందించారు.

## పెరుగుతున్న నిరుద్యోగం

>> ఉత్తరభారత దేశంలో హర్యానా పారిశ్రామిక కేంద్రంగా ఉన్నప్పటికీ 6.1శాతం నిరుద్యోగితరేటు నమోదుచేసింది. పారిశ్రామికవృద్ధి ఒక్కటే ఉపాధి హామీ ఇవ్వదని ఈ వైరుధ్యం స్పష్టంచేస్తోంది. ఇక చండీగఢ్ మేఘాల రాష్ట్రాలు 6శాతం నిరుద్యోగిత రేటుతో ఉన్నాయి. చండీఘఢ్ కేంద్రపాలిత ప్రాంతం, మేఘాలయలు పలు సవాళ్లున్నాయి. అక్కడి సేవా రంగాలు పూర్తిస్థాయిలో ఉపాధి కల్పించలేకపోతున్నాయి.

# పిఎస్ఎల్వి సి-59 ప్రయోగం సక్సెస్

>> బరువు కాగా, ఆక్యుటర్ ఉపగ్రహం 240 కిలోల బరువు కలిగి ఉంది. మొత్తం 550 కిలోల బరువు ఉన్న ఉపగ్రహాలను ప్రయోగించాల్సి రావడంతో పిఎస్ఎల్వి-సి59 రాకెట్ను ఆరు స్ట్రాపాన్ బూస్టర్లతో ఎక్స్ఎల్ తరహాలో నిర్మించారు. ప్రోబా3 ఉపగ్రహాల శ్రేణిలో సాంకేతిక లోపం తలెత్తిన కారణంగా బుధవారం సాయంత్రం జరగాల్సిన ప్రయోగం ఒకరోజు ఆలస్యంగా జరిపారు.

**4 నిమిషాలు ముందు ఎందుకంటే..**

బుధవారం ఈ ప్రయోగాన్ని సాయంత్రం 4.08 గంటలకు జరపడానికి శాస్త్రవేత్తలు సమాయత్తం అయ్యారు. అయితే ఉపగ్రహంలో సాంకేతిక సమస్యను యూరోపియన్ శాస్త్రవేత్తలు గుర్తించారు. ఆ సమయంలో ప్రయోగం జరిగితే నిర్ణీత కక్ష్యకి చేర్చడం కష్టమని, సుమారు 45 నిమిషాల ముందే కౌంట్డౌన్ నిలిపేసి ప్రయోగాన్ని వాయిదా వేశారు. ఆ తర్వాత గురువారం సాయంత్రం 4.12 గంటలకు ప్రయోగం జరుగుతుందని ఇస్రో ప్రకటించింది. అయితే రాత్రి ఈ సమయాన్ని మళ్లీ సాయంత్రం 4.04 గంటలకు జరపనున్నట్లు ప్రకటించారు. ఈ సమయం ఎందుకు నిర్ణయించారంటే.. ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెట్టేటప్పుడు యాంగిల్ ఆఫ్ ఇంజక్షన్ సరిగ్గా ఉండేలా శాస్త్రవేత్తలు అంచనా వేశారు. సూర్యుడిని పరిశీలించేందుకు ఆ సమయం ఆ కక్ష్యకు అనుకూలంగా ఉన్నప్పుడు మాత్రమే రాకెట్ ప్రయోగం జరగాల్సి ఉంది. ముందుగానే కక్ష్యను నిర్ణయించడం, సమయం నిర్దేశించుకోవడం వలన శాస్త్రవేత్తలు నిశితంగా పరిశీలించి ప్రయోగం 4.04 గంటలకు జరిపారు. ఇది గురితప్పకుండా శాస్త్రవేత్తలు అంచనా వేసినట్లే ప్రోబా3 కక్ష్యలో ప్రవేశించింది. రాకెట్ ప్రయోగం జరిగిన అనంతరం 1122 సెకన్లకు ప్రోబా3 రాకెట్లోని నాలుగో దశ నుంచి విడిపోయింది. ఆ క్షణాన షార్లోని మిషన్ కంట్రోల్ సెంటర్లో ఉన్న యూరోపియన్ శాస్త్రవేత్తలు ఆనందంతో చప్పట్లు చరిచారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ కూడా తన సహచర శాస్త్రవేత్తలతో కరచలనాలు చేసి ఇస్రో బృందాన్ని, ఈసా బృందాన్ని అభినందించారు. ఇది జరుగుతుండగానే పిఎస్ఎల్వి-సి59లోని నాలుగో దశను శాస్త్రవేత్తలు మళ్లీ మండించారు. ఆ దశ అంతరిక్ష కక్ష్యలో పరిభ్రమిస్తోంది. నాలుగో దశ వేగాన్ని నియంత్రించడం, అవసరమైతే అందులోని ఇంధనం ద్వారా కొన్ని పరిశోధనలు చేయడానికి ఇస్రోకు సహకరిస్తుందని నమ్ముతున్నారు.

**అత్యంత ఎక్కువ దూరం నుంచి పరిశోధన**

ప్రోబా3 ఉపగ్రహాల శ్రేణి భూమికి అత్యంత ఎక్కువ దూరంలో పరిభ్రమిస్తూ పరిశోధన చేస్తుంది. సాధారణంగా ఇస్రో ప్రయోగించిన ఉపగ్రహాలు భూమికి తక్కువ దూరం 250 కిలోమీటర్ల నుంచి 600 కిలోమీటర్లు కాగా, భూమికి ఎక్కువదూరం 30వేల కిలోమీటర్ల నుంచి 36 వేల కిలోమీటర్ల దీర్ఘ వృత్తాకార కక్ష్యలో పరిభ్రమిస్తూ సమాచారం అందిస్తాయి. అయితే ఈ ప్రోబా3 ఉపగ్రహాన్ని సూర్యుడిపై పరిశోధనల కోసం భూమికి తక్కువ దూరం (పెరిజి) 600 కిలోమీటర్లు, భూమికి ఎక్కువ దూరం (అపోజి) 60,530 కిలోమీటర్ల దూరంలోను దీర్ఘ వృత్తాకార కక్ష్యలో పరిభ్రమించేలా ప్రవేశపెట్టారు. ఇంత ఎక్కువదూరంలో ఉపగ్రహాలు ప్రవేశపెట్టేందుకు ఇస్రో పిఎస్ఎల్వి-సి59 రాకెట్లోని ఆన్బోర్డు సాఫ్ట్వేర్లో మార్పులు చేయాల్సి వచ్చింది. నాలుగు దశల నిర్మాణం కలిగిన పిఎస్ఎల్వి-సి59 రాకెట్లో ఒక్కొక్కటి 12 టన్నుల బరువు ఉన్న ఆరు స్ట్రాపాన్ బూస్టర్లు, 139 టన్నుల బరువు ఉన్న మొదటి దశ సక్రమంగా పనిచేయడంతో రాకెట్ నిర్దేశించిన మార్గంలో వడివడిగా దూసుకెళ్లింది. ఈ మొదటి దశ మొత్తం ఘన ఇంధనంతో ఉండగా, ఇందులోని మొదటి నాలుగు స్ట్రాపాన్ బూస్టర్లు మొదటి దశతో ఒకేసారి పయనించాయి. అనంతరం కొన్ని నిమిషాల వ్యవధిలో మరో రెండు స్ట్రాపాన్ బూస్టర్లు కూడా వీటికి జత కలిసి పయనించాయి. ఆ తర్వాత రెండవ ద్రవ ఇంధన దశ, మూడవ ఘన ఇంధన దశ త్వరగా ముగియగా, నాలుగో దశను ఎప్పటికప్పుడు నియంత్రిస్తూ నిర్ణీత కక్ష్య వైపు మళ్లించారు. ఈ దశ కొనసాగుతున్నప్పుడు శాస్త్రవేత్తలు ఉత్కంఠతో వీక్షించారు. మొత్తం 320 టన్నుల బరువు, 44.5 మీటర్ల ఎత్తు కలిగిన పిఎస్ఎల్వి-సి59 మరోసారి ఘన విజయం సాధించి ఇస్రో శాస్త్రవేత్తల నమ్మకాన్ని నిలబెట్టింది. ఇప్పటికి ఈ సిరీస్లో 61 ప్రయోగాలు జరగ్గా, ఇది 59వ విజయం కావడం విశేషం. ఈ ఉత్సాహంతో 62వ పిఎస్ఎల్వి ప్రయోగాన్ని పిఎస్ఎల్వి-సి60 పేరుతో ఈ నెలలోనే ప్రయోగిస్తామని, దీనిద్వారా స్పేస్ ఎక్స్ ఇస్రో ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి చేరుస్తామని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ తెలిపారు. ఆయనతో పాటు మిషన్ డైరెక్టర్ జయకుమార్, ఈ ప్రాజెక్టుకు కారణమైన న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ డైరెక్టర్ రాధాకృష్ణన్లు కూడా భవిష్యత్ ప్రయోగాలపై మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి ఇస్రో బృందాన్ని అభినందించారు. దేశంలోని మరికొందరు ప్రముఖులు సైతం విదేశీ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చి వాణిజ్య ప్రయోగాలు విజయవంతం చేసిన శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 06-12-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
పంచమి మ.12.08
శ్రవణం సా.5.17
వర్జ్యం : రా.9.13-10.47
దు.ఉ.8.46-9.31, 2) మ.12.29-1.14
శుభసమయం : ఉ.9.30-10.15, సా.6.00-7.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వారాఫలం

**మేషం :** పెట్టుబడులకు తగిన సహాయం లభిస్తుంది. సన్నిహితుల నుండి ధన లాభాలు పొందుతారు.

**వృషభం :** స్థిరాస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదుర్చు కుంటారు. వస్తు కొనుగోలు.

**మిథునం:** ఇంటర్వ్యూలు, పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి.

**కర్కాటకం :** గణితంలోని లోపాలను వెలుగు చూస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు పొందుతారు.

**సింహం:** వృద్ధాశ్రమలు వాటి నిర్వహణ బాధ్యతలను చేపట్టవలసి వస్తుంది. శ్రమ ఫలిస్తుంది.

**కన్య :** చట్టపరమైన చిక్కుల నుండి బయట పడగలుగుతారు. రాజకీయ రంగాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**తుల :** అనుమానాలు ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవడం మంచిది. పూర్వపు మిత్రుల కలయిక.

**వృశ్చికం:** నూతన భాషలను అభ్యసించాలనుకునే మీ అభిలాష నెరవేరుతుంది. వాహన సౌఖ్యం.

**ధనుస్సు:** రాజకీయవేత్తల తోటి పరిచయాలు ఉపకరిస్తాయి. చర్చలు ఫలవంతగా సాగుతాయి.

**మకరం:** కాగల కార్యం గంధర్వులే తీర్చారన్న విధంగా ఒక పని అనాయాసంగా సానుకూల పడుతుంది.

**కుంభం:** కొత్త పరిశ్రమలు, సంస్థలు ప్రారంభిస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**మీనం :** సంఘంలో గౌరవం, పలుకుబడి పెరుగుతుంది. నూతన పెట్టుబడులకు ఎక్కువ ప్రాముఖ్యత నిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

06-12Pg3exHMNWJQE.qxd:06-12Pg3exHMNWJQE.qxd 01/01/01 8:59 AM Page 1



# గన్నవరం విమానాశ్రయంలో బుల్లెట్ల కలకలం



విమానాశ్రయంలో విద్యార్థి వద్ద పట్టుబడిన బుల్లెట్‌లు

**గన్నవరం, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** ప్రశాంతంగా ఉండే గన్నవరం విమానాశ్రయంలో ఓ ప్రయాణికుడి వద్ద గురువారం తుపాకీ తూటాలు పట్టుబడటం కలకలం సృష్టించింది. గన్నవరం సిఐ బి.వి.శివప్రసాద్ కథనం ప్రకారం గురువారం ఉదయం గన్నవరం నుండి న్యూఢిల్లీ వెళ్ళేందుకు విమానాశ్రయానికి వచ్చిన ఓ యువకుడి బ్యాగ్ తనిఖీ చేయగా అందులో రెండు బుల్లెట్లు ఉండటాని ్న విమానాశ్రయంలోని తనిఖీ సిబ్బంది గుర్తించారు. వెంటనే అతనిని అదుపులోకి తీసుకుని విమానాశ్రయం భద్రతాధికారులకు అప్పగించారు. విమానాశ్రయం భద్రతాధికారులు గన్నవరం పోలీసులకు సమాచారం అందించి పట్టుబడిన యువకుడిని, బుల్లెట్లను గన్నవరం పోలీసులకు అప్పగించారు. సదరు యువకుడిని అదుపులోకి తీసుకున్న గన్నవరం పోలీసులు విచారించగా యువకుడు విజయవాడలోని కెఎల్. యునివర్శిటీలో బిటెక్ కంప్యూటర్ సైన్స్ రెండవ సంవత్సరం చదువుతున్న ఆర్యగా నిరా ్ధరించారు. ఆర్య వివరాలను ఆరా తీయగా హర్యానా కు చెందిన ఆర్య తండ్రి హర్యానాలోని ఓబ్యాంకులో సెక్యూరిటీ సిబ్బందిగా విధులు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. తన తండ్రికి గన్ లైసెన్స్ ఉందని, తన తండ్రి బ్యాగును తాను తీసుకురాగా అందులో బుల్లెట్‌లు ఉన్న విషయం తనకు తెలియదని ఆర్య పోలీసుల విచారణలో వెల్లడించారు. తుపాకీ లైసెన్స్ లేని వ్యక్తులు తూటాలు కలిగి ఉండటం నేరం కాబట్టి ఆర్యపై అక్రమ ఆయుధాల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా పట్టుబడిన రెండు బుల్లెట్‌లు రెండు వేర్వేరు తుపాకీలలో వినియోగించేవి కావటంతో పోలీసులు ఈకేసును లోతుగా విచారిస్తున్నారు.

కృష్ణాజిల్లా గన్నవరం మండలం సూరంపల్లి గ్రామంలోని ఓగోదాములో అక్రమంగా నిలువ ఉంచిన 550 బస్తాలు(255 క్వింటాళ్ళ) రేషన్ బియ్యాన్ని గన్నవరం సిఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు గురువారం పట్టుకున్నారు. గ్రామంలోని ఓగోదాములో రేషన్ బియ్యం నిలువ చేసారన్న సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు.

# పుణ్యక్షేత్రంలో గంజాయి బ్యాచ్‌పై దాడి

## 17 మంది అరెస్టు

## 32 కిలోల గంజాయి స్వాధీనం



గంజాయిని స్వాధీనం చేసుకున్న అధికారులు, శ్రీకాళహస్తి సబ్‌డివిజన్ పోలీసులు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 5 ప్రభాతవార్త** గంజాయిని అరకు,పాడేరు నుంచి తిరుపతి మీదుగా రవాణా చేస్తున్న గంజాయి బ్యాచ్‌పై గంజాయి టాస్క్‌ఫోర్సు బృందాలు దాడులు జరిపి 17 మందిని అదుపుతీసుకొని వారి నుంచి 32 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్‌పి సుబ్బరాయుడు గురువారం తెలిపారు. మూడు వేర్వేరు ప్రాంతాల్లో ఆకస్మిక దాడులు జరిపి స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. శ్రీకాళహస్తి ఒకటవ పోలీసుస్టేషన్ సమీపాన గల బృందమ్మ కాలనీ వద్ద, శ్రీకాళహస్తి ంరెండవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని రాజీవ్ నగర్ పనస కోన సమీపంలో తొట్టంబేడు పోలీసు స్టేషన్ పరిధిలోని పెద్దకనపర్తి గ్రామం స్వర్ణముఖి వంతెన వద్ద కలసి 17 మందిని ఆరెస్టు చేసి 32కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌పి తెలిపారు. తిరుపతిజిల్లా ఎస్‌పి సుబ్బరాయుడు జిల్లాలో గంజాయి బ్యాచ్‌పై నిఘా ఏర్పాటు చేసారు. ఆయన ఆదేశాల మేరకు శాంతి భద్రతల ఆదనపు ఎస్‌పి రవిమరోహాచారి పర్యవేక్షణలో శ్రీకాళహస్తి డివైయస్‌పి నరసింహామూర్తి శ్రీకాళహస్తి పోలీసు డివిజన్ పరిధిలోని డి.గోపి,వెంకటేశ్వర్లు, తిమ్మయ్య, రవినాయక్‌లతో ప్రత్యేకంగా మూడు బృందాలుగా పంపి నిషేధిత గంజాయి విక్రేతలపై నిఘా పెట్టి శ్రీకాళహస్తి పరిసరాల్లో దృష్టిసారించారు. ఇప్పటికే గంజాయిని రవాణా చేసే వారిపై, అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకున్నట్లు ఎస్‌పి వివరించారు. నాత నేరస్తులపై కూడా నిఘా ఉంచి గంజాయి కేసులున్న వారిపై పిడి ఆక్టు నమోదు చేసి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రత్యేక బృందాల్లో సిఐలతో పాటు ఎస్‌ఐ ఎల్ సుధాకర్‌రెడ్డి, సిబ్బంది జే.హేమాద్రి, శంకరయ్య, పి.ప్రసాద్, కే.బాలకృష్ణ, ఈ గంగాధరమ్ భరత్, హరీష్, నాగభూషణం, బాబు, నరేష్, ప్రవీణ్‌లు బృందాలుగా ఏర్పడి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసారు. వారు పకడ్బందీగా నిఘా వేసి పట్టుకున్నారు. గంజాయి కేసులో అరెస్టు చేసిన వారి వివరాలు ఇలా ఉన్నట్లు ఎస్‌పి తెలిపారు. గొడ్ల గుంట సాయి సందీప్(21), పులకుల జశ్వంత్(20), గాది గణేష్(24), కుంచాల నాగరాజు(21), సొంగుల అనంత్‌రామ్(29), ఇసకమట్ల మనోజ్‌కుమార్(19), కనుకూరు తేజ(26), షక్ వసీం(24), ఎలిరిహేమంత్ (24), కోంబేటి రాజా(20), పెనమల రాజు(20), బత్తిని కుమార్ రాజ(26), ఆవల ఆకాష్(24), కారణి సాయికుమార్(24), కుప్పం శశి(20), విచాంగుల శివ అనే వైకో శివ(24), చెరుకుట్టి వంశి అనే పిట్ట కూది(22)లను అరెస్టు చేసినట్లు వివరించారు. వీరిలో శ్రీకాళహస్తికి చెందిన 14 మంది, వెంకటగిరికి చెందిన ఇద్దరు, పాడేరు జిల్లా నుంచి ఒకరిని అరెస్టు చేసినట్లు వివరించారు.

# చంద్రబాబు, లోకేష్ కన్నా పవన్ కళ్యాణ్ మంచి నాయకుడిగా ఎదుగుతారు

## ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** చంద్రబాబు, లోకేష్ కంటే పవన్ కళ్యాణ్ మంచి నాయకుడిగా ఎదుగుతారని ఎంపీ విజయసాయిరెడ్డి వెల్లడించారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కాకినాడ పోర్టును కేవీ రావుకు కట్టపెట్టే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ పోర్టును చంద్రబాబు ప్రైవేట్ పరం చేశారని అన్నారు. కాకినాడ పోర్టు వ్యవహారంపై 1997 నుంచి సిబిఐతో దర్యాప్తు జరిపించాలని విజయ సాయి రెడ్డి డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చంద్రబాబు నాయుడు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. చంద్రబాబు తనపై లుక్ అవుట్ నోటీసు ఇవ్వాల్సిన అవసరం లేదని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. తాను విదేశాలకు వెళ్లాలంటే సిబిఐ కోర్టు అనుమతి ఇవ్వాలని, ఆ మాత్రం తెలుసుకోకుండా చంద్రబాబు తనపై లుకౌట్ నోటీస్ ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. తన ఇమేజ్ను దెబ్బతీయడానికి చంద్రబాబు కుట్ర చేస్తున్నారని విజయసాయిరెడ్డి ఆరోపించారు. . జగన్మోహన్ రెడ్డి పై పగతో ఆయనపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని విజయసాయిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

# అమరావతి నిర్మాణానికి మంత్రాలయం పీఠాధిపతి విరాళం

- రూ.50 లక్షల చెక్కు సిఎంకు అందజేత
- చంద్రబాబు,లోకేష్‌కు ప్రత్యేక ఆశీర్వచనాలు



చెక్కును చంద్రబాబుకు అందిస్తున్న పీఠాధిపతి

**మంత్రాలయం,డిసెంబర్ 5,ప్రభాతవార్త:** ఏపిరాష్ట్ర రాజధాని నగరమైన అమరావతి నిర్మాణానికి మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు గురువారం రూ.50 లక్షల విరాళం అందించారు. అమరావతిలోని సిఎంక్యాంపు కార్యాలయంలో పీఠాధిపతి సిఎం చంద్రబాబునాయుడిని ప్రత్యేకంగా కలిసి ఈ విరాళం నగదు చెక్కును అందజేశారు. అమరావతి నిర్మాణంలో తమ వంతు సాయంగా ఈవిరాళం అందించినట్లు పీఠాధిపతి తెలియజేశారు. అనంతరం సిఎం చంద్రబాబు, మంత్రి నారాలోకేష్‌కు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటోలను అందజేశారు. పట్టువస్త్రాలు, పరిమళ ప్రసాదం, ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ప్రత్యేకంగా ఆశీర్వదించారు. వీరివెంట ఏఏఓ మాధవశెట్టి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహామూర్తి తదితరులు ఉన్నారు.

# 7న మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్

## హాజరుకానున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** తల్లిదండ్రుల సహకారం, భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 45,094 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకే సారి ఈ నెల 7 వ తేదీన భారీ తల్లిదండ్రుల ,ఉపాధ్యాయుల సమావేశం (మెగా పేరెంట్ - టీచర్ మీట్ )ను నిర్వహించనున్నట్లు రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. బాపట్ల మున్సిఫల్ హై స్కూల్ లో జరిగే కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ హాజరు అవుతారన్నారు. తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, సంబందిత పాఠశాలల్లో చదివిన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు, దాతలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు మెగా పేరెంట్ - టీచర్ మీట్ ను నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులను పెద్ద ఎత్తున ప్రభుత్వ పాఠశాలలకు ఆకర్షించే విధంగా ప్రైవేటు పాఠశాలల కంటే ఉత్తమంగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ మెగా పేరెంట్ - టీచర్ మీట్ ను నిర్వహిస్తున్నా మన్నారు. ఇటు వంటి కార్యక్రమాన్ని ఇప్పటికే చిన్న రాష్ట్రమైన ఢిల్లీలో నిర్వహించడం జరిగిందని, పెద్ద రాష్ట్రాల్లో తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ లోనే నిర్వహించడం జరుగుచ ున్నదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మరియు విద్యా ప్రమాణాలను పెద్ద ఎత్తున మెరుగు పర్చాలనే లక్ష్యంతో మౌలిక వసతులు మరియు విద్యా ప్రమాణాల ఆధారంగా ప్రతి పాఠశాలకు స్టార్ రేటింగ్ ఇచ్చే కార్యక్రమాన్ని రాష్ట్రంలో వినూత్నంగా అమలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. 05 స్టార్ రేటింగ్ విధానాన్ని ప్రతి పాఠశాలలో అమలు పరుస్తామని, ప్రతి పాఠశాలకు తొలుత ప్రకటించిన స్టార్ రేటింగ్ క్రమంగా ఏడాదికి ఏడాది వృద్ధి అయ్యే విధంగా ఆయా పాఠశాలల్లో మౌలిక వసతులు మరియు విద్యా ప్రమాణాలను మెరుగుపరుస్తూ గరిష్టంగా 5 స్టార్ రేటింగ్ లోకి అన్ని ప్రభుత్వ పాఠశాలలను తీసుకువెళ్లేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ నెల 7 వ తేదీన ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు రాష్ట్ర వ్యాప్తంగా నున్న 45,094 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఈ మెగా పేరెంట్ - టీచర్ మీట్ ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 35,84, 621 మంది విద్యార్థులు, 71,60,000 మంది తల్లి దండ్రులు, 1,88,266 మంది ఉపాధ్యాయులు, 50 వేలకు పైగా ప్రజా ప్రతినిధులు వివిధ పాఠశాలల్లో పాల్గొంటారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర మాన వనరుల అభివృద్ధి శాఖ మంత్రితో పాటు ఇతర మంత్రివర్యులు, పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేటర్లు, జెడ్పీ చైర్మన్లు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, సర్పంచులు తదితర ప్రజాప్రతినిధులు తమ తమ దగ్గరలో ఉన్న పాఠశాలలో పాల్గొంటారన్నారు.

# 14 నుండి సాగునీటి సంఘాలకు ఎన్నికలు

## మంత్రి నిమ్మల రామానాయుడు



**సచివాలయం,డిసెంబరు5,ప్రభాతవార్త:** ఈ నెల 14 నుండి సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ వ్యవసాయం, రైతాంగమే రాష్ట్రానికి ప్రాణం అనే ఉద్దేశ్యంతో ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి, చివరి ఎకరం వరకూ సాగు నీరు అందజేయాలనే లక్ష్యంతో సాగునీటి సంఘాలను పునరుద్దరించాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకోవడం జరిగిందన్నారు. సాగునీటి సంఘాలకు మూడు అంచెల్లో ఎన్నికలు జరుగుతాయని, తొలి రోజు సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులను, రెండో రోజు డిస్ట్రిబ్యూషన్ కమిటీకు, మూడో రోజు ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సేవా దృక్పథంతో పనిచేసే వ్యక్తులు ఈ సంఘాలకు ప్రతి నిధులుగా ఉండటం ఎంతో అవసరమని, అటు వంటి ఎన్నికల్లో ఎటు వంటి వర్గ, పార్టీ పోరు లేకుండా సాధ్యమైనంత మేర ఏకగ్రీవంగా ప్రతి నిధులను ఎన్నుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. దేశానికి వెన్నెముఖ అయిన రైతాంగం సంక్షేమాన్ని కాంక్షిస్తూ 2015 లో తమ ప్రభుత్వం సాగునీటి సంఘాలను ఏర్పాటు చేసి ఎన్నికల ద్వారా ప్రతి నిధులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వం వాటి విలువను గుర్తించకుండా 2020లో సాగు నీటి సంఘాలను అన్నింటినీ రద్దు చేయడం జరిగిందన్నారు. రైతులు, వ్యవసాయం పై గత ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యదోరణికి ఇది నిదర్శనం అన్నారు. గత ప్రభుత్వం సాగు నీటి పారుదల ప్రాజెక్టుల నిర్వహణకు ఎటు వంటి నిధులు విడుదల చేయకుండా ప్రాజెక్టులను అన్నింటినీ గాలికి వదిలేసిందన్నారు. ఫలితంగా గుండ్లకమ్మ, పులిచింతల, అన్నమయ ప్రాజెక్ట్ గేట్లు కొట్టుకు పోవడం జరిగిందన్నారు. ఈ మధ్య రైవస్ కెనాల్ గేటు కూడా కొట్టుకు పోయినట్లు ఆయన తెలిపారు. అటు వంటి పరిస్థితులు తిరిగి పునరావృతం కాకుండా ఉండేందుకై తమ ప్రభుత్వం సాగునీటి ప్రాజక్టుల నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# నేడు ఒడిశాకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 05, ప్రభాత వార్త:** ప్రస్తుత పండుగల సీజన్ లో ప్రయాణీకులరద్దీని దృష్టిలో ఉంచుకుని తెలుగు రాష్ట్రాల నుంచి వివిధప్రాంతాలకు వెళ్లే ప్రయాణీకుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే ఈనెల 06 నుంచి పండుగ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. డిసెంబర్ 06,13, 20,27 తేదీల్లో సికింద్రాబాద్ నుంచి బరంపురంకు బయలుదేరే నెంబర్ 07027 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ ప్రతి శుక్రవారం రాత్రి 07 15 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి, శనివారం మధ్యాహ్నం 0245 గంటలకు బరంపురం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బరంపురం నుంచి సికింద్రాబాద్ వెళ్ళే నెంబర్ 07028 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ డిసెంబర్ 07,14,21,28 తేదీల్లో శనివారం సాయంత్రం 0445 గంటలకు బరంపురం నుంచి బయలుదేరి, ఆదివారం ఉదయం 1135 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది.

# ఉమ్మడి తూర్పు-పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు 92.62శాతం పోలింగ్

## - రిటర్నింగ్ అధికారి, కాకినాడ కలెక్టర్ షణ్మోహన్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** ఉమ్మడి తూర్పుగోదావరి-పశ్చిమగోదావరి జిల్లాల పరిధిలోని ఆరు జిల్లాల్లో ఉన్న 16,737 మంది ఉపాధ్యాయ ఓటర్ల నిమిత్తం 116 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని గురువారం నిర్వహించిన ఎన్నికల్లో 92.62శాతం మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్సులను సురక్షితంగా కాకినాడ జేఎన్టీయూ, డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ సెంట్రల్ లైబ్రరీ వద్ద ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు తరలించడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 9న ఓట్ల లెక్కింపు అనంతరం ఫలితాలు వెల్లడి చేయడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు కంట్రోల్ రూమ్ నుంచి నిరంతరం ఓటింగ్ సరళిని పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు. పిఠాపురం, శంఖవరం మండలాల ఉమ్మడి తూర్పు- పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి కాకినాడ జిల్లా పిఠాపురం, శంఖవరం మండలాల పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లును ఓటింగ్ ప్రక్రియను తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు కె.హర్షవర్ధన్ పరిశీలించారు. కాకినాడ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు సందర్శించి ఓటింగ్ సరళిని పర్యవేక్షించారు. కాకినాడ జిల్లాలో 22 పోలింగ్ కేంద్రాల్లో 3,418 ఓటర్లకు గానూ 3,118 మంది ఓటు హక్కును వినియోగించుకోగా 91.22 శాతం పోలింగ్ నమోదైందన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో 20 పోలింగ్ కేంద్రాల్లో 2,990 మంది ఓటర్లకు గానూ 2,753 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 92.07శాతం పోలింగ్ నమోదైందన్నారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 22 పోలింగ్ కేంద్రాల్లో 3,296 ఓటర్లకు గానూ 3,138 మంది ఓటు హక్కు నియమించుకోగా 95.21 శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో 12 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 637 మంది ఓటర్లకు గానూ 565 మంది ఓటుహక్కు వినియోగించుకోగా 88.70 శాతం పోలింగ్ నమోదైందని పేర్కొన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో 20 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 3,729 ఓటర్లకు 3,484 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 93.43శాతం పోలింగ్ నమోదైందన్నారు. ఏలూరు జిల్లాలో 20 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 2,667 ఓటర్లకు గాను 2,444 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 91.64 శాతం పోలింగ్ నమోదైందన్నారు. మొత్తం ఉమ్మడి తూర్పుగోదావరి- పశ్చిమగోదావరి జిల్లాలో 116 పోలింగ్ కేంద్రాల్లో 16,737 మంది ఓటర్లకు 15,502 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు.

# రైల్వే ఎన్నికల్లో రెండవ రోజు 83.94 శాతం పోలింగ్

**గుంతకల్లు రైల్వే, ప్రభాతవార్త, డిసెంబర్ 5:** తెలుగు రాష్ట్రాలతో సహా, దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో రైల్వే కార్మిక సంఘాల గుర్తింపుకై జరుగుతున్న ఎన్నికల రెండవ రోజు పోలింగ్ ముగిసే సమయానికి 83.94 శాతంగా నమోదైంది. గురువారం సాయంత్రం పోలింగ్ ముగిసే సమయానికి అత్యధికంగా పోలింగ్ నమోదై గత రికార్డులను బ్రేక్ చేసింది. ఎపి, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల పరిధిలోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం 10 డివిజన్‌లలో మొత్తం 170 పోలింగ్ కేంద్రాలలో 78,293 మంది ఓటర్లకుగాను, తొలిరోజు 41,342 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోగా, రెండవరోజు పోలింగ్ ముగిసే సమయానికి అదనంగా 24,529 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 83.94శాతం పోలింగ్ నమోదైంది. రైల్వే జిఎం కార్యాలయంలో 2,584 ఓట్లు పోల్ కాగా, సికింద్రాబాద్ డివిజన్‌లో 16,626 ఓట్లు, హైదరాబాద్ - 5,480, విజయవాడ - 15,117, గుంతకల్లు డివిజన్ -11992 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 83.51 శాతం రికార్డు అయింది. గుంటూరు - 3,954, నాందేడ్ - 4,294, తిరుపతి వర్క్ షాప్ -1,275, గుంటుపల్లి వర్క్ షాప్ - 1,902, లాలాగూడ వర్క్‌షాప్ - 2,644, చొప్పున మొత్తం రెండు రోజులకు కలిపి 65,871 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో ఓటింగ్ శాతం 83.94గా నమోదైంది.

# కాకినాడ సెజ్, పోర్టు ఆక్రమణ కేసులో జగన్‌ను ఎ1గా చేర్చాలి

## - ఆనం వెంకటరమణారెడ్డి



**విజయవాడ డిసెంబర్ 5 ప్రభాతవార్త ప్రతినిధి:** కాకినాడ సెజ్ , పోర్టు ఆక్రమణ కేసు ఎఫ్ఐఆర్‌లో వైకాపా అధ్యక్షుడు జగన్‌ను ఏ1గా చేర్చాలని రాష్ట్ర ఆక్వా కల్చర్ అథారిటీ ఛైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఐడీని ఆయన కోరారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆనం మాట్లాడారు. 8320 ఎకరాల కాకినాడ సెజ్‌ను వైకాపా నేతలు దోపిడీ చేశారన్నారు. వాటాదారుగా ఉన్న కేవీ రావును అన్నివిధాలా బెదిరించి 4వేల ఎకరాల భూమిని అప్పనంగా కొట్టేశారని ఆరోపించారు. దేశంలో ఎక్కడా ఎకరా రూ.29వేలకు దొరకని భూమి జగన్ వర్గీయులకు కాకినాడ సెజ్‌లో ఎలా దొరుకు తుందని నిలదీశారు. ప్రముఖ కన్సల్టెంట్ రోహిత్ చతుర్వేది ఇచ్చిన నివేదిక ప్రకారం ఇక్కడ ఎకరా రేటు రూ.50 లక్షల పైచిలుక ఉందన్నారు. రూ.2 వేల కోట్ల రూపాయల విలువైన కేవీరావు వాటా భూమిని రూ.12కోట్లు ఇస్తామని చెప్పి కొట్టేశారన్నది సుస్పష్టమని చెప్పారు. చెక్ రూపంలో ఇచ్చిన రూ.12 కోట్లు కూడా 6 నెలల తర్వాత బ్యాంకులో జమ చేసుకోమనటాన్ని దోపిడీ? దొంగతనమనాలా అని నిలదీశారు.

# రాష్ట్రంలో ఆందోళనలు సృష్టించేందుకు జగన్ కుట్ర: యనమల రామకృష్ణుడు

**విజయవాడ డిసెంబర్ 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజా సమస్యలపై ఆందోళనలకు జగన్ పిలుపునివ్వడం హాస్యస్పదమని తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. ఆయన గత అయిదేళ్ళలో అనేక అవినీతి, అక్రమాలతో పాలన చేసి, ప్రజల చీత్కారంతో కనీసం విపక్షనేతగా కుడా నిలవలేకపోయారన్నారు. గత ప్రభుత్వంలో చోటు చేసుకున్న తప్పిదాలను ప్రస్తుత ప్రభుత్వానికి ఆయన బదిలీ చేయాలనకుంటున్నారని విమర్శించారు. ఖజానాను ఖాజీ చేసిన జగన్. అధికారం లేకుండా ఉండలేకపోతున్నట్లుందని వ్యాఖ్యానించారు. అరాచక పాలనను కొద్ది నెలల క్రితమే ప్రజలు తిరస్కరించారని ఈ విషయాన్ని జగన్ గుర్తించాలని యనమల హితవు పలికారు. వైకాపా ప్రభుత్వంలో పడిన అష్టకష్టాలను ప్రజలు ఇంకా మర్చిపోలేదని యనమల అన్నారు. వైకాపా ఆందోళనలతో రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య సృష్టించేందుకు జగన్ కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. గతంలో చెన్నారెడ్డి పాలనలో ఇలాగే చేసిన అనుభవం వైఎస్ఆర్ కుటుంబానికి ఉందని గుర్తుచేశారు.

# దివ్యాంగులకు ఉచితంగా త్రిచక్ర వాహనాలు



త్రిచక్ర వాహన నమూనా

**విజయవాడ డిసెంబర్ 05 ప్రభాతవార్త ప్రతినిధి:** దివ్యాంగులకు ఏపీ ప్రభుత్వం ఉచితంగా త్రిచక్ర వాహనాలను అందిస్తుంది. వారికి 100 శాతం రాయితీతో త్రిచక్ర వాహనాలు అందించాలని నిర్ణయించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దివ్యాంగుల సంక్షేమం పై దృష్టి సారించింది. ఈ ఏడాది 1750 మందికి త్రిచక్ర వాహనాలు అందించడంతోపాటు ఏటా ఇదే స్థాయిలో అర్హులను ఎంపిక చేసి ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయించింది. త్రిచక్ర వాహనాల పంపిణీకి దివ్యాంగుల అర్హతలను ప్రభుత్వం నిర్ధారించింది. డిగ్రీ ఆపై ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థులకు కనీసం ఏడాదికి పైబడి స్వయం ఉపాధి రంగంలో ఉన్నవారికి ఎంపికలో తొలి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. 70 శాతం అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్నవారు అర్హులు 18-45 ఏళ్ల మధ్య ఉన్నవారికి అందిస్తారు. రూ. 3 లక్షలలోపు ఆదాయ పరిమితి ఉండాలి. ఇప్పటికే దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో సంబంధిత అధికారులు ప్రతి పాదనలు సిద్దం చేసి ఆర్థికశాఖకు నివేదించారు. ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్ నుంచి నిధులు విడుదలైన వెంటనే తదుపరి చర్యలు తీసుకోనున్నారు. 20 24-25 ఏడాదికి, నియోజకవర్గానికి 10మంది చొప్పున 1740 మంది దివ్యాంగులకు త్రిచక్ర వాహనాలు అందించనున్నారు. ఒక్కో వాహనం ఖరీదు రూ.లక్ష వరకు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మొత్తం వాహనాల పంపిణీకి రూ.17.50 కోట్ల వ్యయం అవుతుందని ప్రాథమికంగా నిర్ధారించారు. ప్రభుత్వం నుంచి అనుమతి లభించిన వెంటనే టెండర్ల ప్రక్రియ నిర్వహించి నాలుగు నెలల్లో లబ్దిదారులను ఎంపిక చేసి పంపిణీ చేసేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు. త్రిచక్ర వాహనాలకు సంబంధించి భారీగా డిమాండ్ ఉంది.

# వైఎస్సార్సీ నేతలకు వ్యవసాయంపై చర్చించే ధైర్యం ఉందా?: అచ్చెన్నాయుడు

**విజయవాడ డిసెంబర్ 5 ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయంతో పాటు అనుబంధ సంస్థలను వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నాశనం చేసిందని మంత్రి అచ్చెన్నాయుడు ఆరోపించారు. వ్యవసాయ రంగాన్ని గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వ్యవసాయంపై చర్చకు వచ్చే ధైర్యం వైకాంగ్రెస్‌పార్టీ నేతలకు ఉందా? అని ప్రశ్నించారు. గతంలో ధాన్యం సేకరించి రైతులకు డబ్బులు ఇచ్చే పరిస్థితి లేదని ఇప్పుడు ప్రకృతి విపత్తులు, తుపానులకు దెబ్బతిన్న ధాన్యాన్ని సైతం కూటమి ప్రభుత్వం సేకరిస్తోందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. వ్యవసాయానికి గత అయిదేళ్ళ జగన్ చేసిందేమి లేదన్నారు. రైతు భరోసా పేరుతో రైతులను దారుణంగా మోసగించారన్నారు. అందుకు ఆయనను రైతులు విశ్వసించలేదన్నారు. రాష్ట్రానికి కీలక ఆదాయ వనరుగా వ్యవసాయం ఉందన్నారు. ఈ రంగాన్ని మరింత శక్తి వంతంగా ఉండాలన్నారు.

వార్త

వయసులో ఉన్నప్పుడే మంచి పనులు చేయి. ఆలస్యం అయితే కాలం నీ చేతిలో ఉండదు.

-ఎడ్వర్డ్ స్పెన్సర్

# సురక్షితమేనా!

నిన్న మొన్నటి దాకా వర్షాలతో, చలితో ఇళ్లు కదలని వారు సైతం ఇప్పుడు భూకంప ప్రకంపనలతో ఇంట్లోంచి రోడ్లపైకి పరుగులు తీసారు. తెలుగు రాష్ట్రాల్లో రిక్టర్ స్కేల్ మీద 5.3 తీవ్రతతో భూమి కంపించిన విషయం నమోదైంది. బుధవారం ఉదయం 7.27 ని॥లకు కొన్ని సెకన్లపాటు భూప్రకంపనలను జనం గుర్తించారు. తెలుగు రాష్ట్రాలోనే కాక ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర ప్రాంతాలలోను జనం భయభ్రాంతులయ్యారు. తెలంగాణ ప్రాంతంలోనిములుగు కేంద్ర బిందువుగా భూమిలోపల 40 కిలో మీటర్ల మేర రేడియేషన్ ఉద్భవించడం ఇప్పుడు శాస్త్రజ్ఞులకు అగ్ని పరీక్షగా మారింది. ములుగు జిల్లా మేడారంలో భూకంప కేంద్రాన్ని హైదరాబాద్‌లోని సిఎస్‌ఐఆర్, ఎన్ జిఆర్ఐ శాస్త్రవేత్తలు గుర్తించారు. భూకంప కేంద్రం నుంచి 250 కి.మీ పరిధిలో ప్రకంపనల ప్రభావం కన్పించింది. 1969లో భద్రాచలం పరిసరాల్లో ఇంతే తీవ్రతతో భూకంప ప్రకంపనలు ఏర్పడ్డాయని నమోదైన రికార్డుల్లోని అంశాలు నేటి ప్రకంపనల తీవ్రతలో శాస్త్రజ్ఞులు పోల్చుకున్నారు. మళ్లీ 55యేళ్లకు అదే ప్రాంతంలో అదే స్థాయిలో రావడం విస్తుగొల్పుతోంది. వాతావరణ మార్పులతో ప్రకంపనలకు ఎలాంటి సంబంధమూ లేదని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. కాగా ఇలాంటి విలయాలలో ఎక్కువ విధ్వంస ఘటనలు చూసిన జనానికి 95 రోజుల నాడు గత యేడాది ఆగస్టు 31 ఐలాపూర్ అటవీ ప్రాంతంలో 'టోర్నడో' తరహా గాలులకు ఎన్నో చెట్లు కుప్పకూలాయి. ఆ సంఘటనలపై లోతు అధ్యయనం జరుగుతున్న వేళ తాజా భూకంప సంఘటన తర్వాత ఎన్నో అనుమానాలు రేకెత్తాయి. ఆనాటి ఈదురు గాలులకు 50వేలకుపైగా చెట్లు నేల కూలాయి. ఏటూరు నాగారం నుంచి మేడారం మీదుగా తాడ్వాయి మండలం గోనెపల్లి వరకు దాదాపు 334 హెక్టార్ల ఎకరాల విస్తీర్ణంలో విధ్వంసం జరిగింది. అడవుల్లో టోర్నడోల తీవ్రత కారణంగా గత ఆగస్టులో లక్షలాది చెట్లు నేలకొరిగినప్పుడే భూకంపాల హెచ్చరికలు జారీ అయినట్లు గుర్తించాల్సి ఉండగా వీటిపై ఎన్‌జిఆర్ఐ ప్రత్యేక అప్రమత్తం అయిన దాఖలాలు లేవు. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో తీవ్ర పెనుగాలులతో చెట్లు భారీ విధ్వంసానికి ఎందుకు గురయ్యాయో ఇంతవరకు శాస్త్రీయ వివరణలేమీ లేవు. భారీ వర్షాలు పెనుగాలులకు గ్లోబల్ వార్మింగ్ వంటి వాతావరణ మార్పులే కారణం. వీటికి భూకంపాలకు ఎలాంటి సంబంధం లేదని కొందరు శాస్త్రజ్ఞులు విశ్లేషిస్తున్నారు. అయినా మరో విడత భూకంపాలు త్వరలో రానున్నాయని హెచ్చరికలుండడం తో ఇప్పుడు జనం ఆందోళనపడ్తున్నారు. ఈ కారణాల చేత భూమిలోపలి పొరల్లో ఎలాంటి మార్పులు జరిగాయో విశిష్ట పరిశోధనలు, అధ్యయనం జరగాల్సి ఉంది. హైదరాబాద్ జోన్ 2ను భూకంపాలు తక్కువగా వచ్చే జోన్‌గా నిర్దేశించినా అక్కడ కూడా తీవ్ర ప్రకంపనలే రావడం విశేషం. కొన్ని ప్రాంతాలలో సిమెంట్ ఇటుకలతో గోడలు పడిపోయాయి. కొన్ని ఇళ్లపై రేకులు విరిగిపోయాయి. ఇంటి గోడలు పడిపోయాయి. భూమి పొరలు, ఫలకాల మధ్య వ్యత్యాసాలున్నప్పుడు భూ ప్రకంపనలు వస్తాయని శాస్త్రజ్ఞులు చెప్పేమాట. గోదావరి బెల్ట్‌లో భూమి పొరల్లో చాలా తేడాలున్నందునే ఆ ప్రాంతంలో ఎక్కువ సార్లు భూ ప్రకంపనలు వచ్చాయని సైంటిస్టులు వివరించారు. భూకంపాల విషయంలో హైదరాబాద్ అత్యంత సురక్షిత ప్రాంతం. అలాంటిది హైదరాబాద్‌కు 212కి.మీ దూరంలో ఉన్న ములుగులో భూకంప కేంద్రం ఏర్పడడం అంతుపట్టని పరిస్థితి. దక్కన్ పీఠభూమికి పైన హైదరాబాద్ ఉన్నందున కూడా ఇక్కడ భూకంప ప్రమాదం తక్కువే. అయినా 1959 నుంచి ఇంతవరకు 158 సార్లు భూకంపాలు వచ్చినా అవన్నీ స్వల్పమైనవే. భూకంప పరిస్థితులను అంచనా వేసుకునేందుకు ఏర్పరచిన జోనలలో, బుధవారం నాటి భూకంప సృష్టించిన ప్రాంతం జోన్ 2లోకి వచ్చింది. ఈ విధంగా సురక్షిత ప్రదేశంలో ఉన్నామనే చెప్పుకోవాలి. 1969 జూన్ 13న తెలంగాణలో రిక్టర్ స్కేలుపై 5.3 భూకంపం వచ్చింది. 1983లో మేడ్చల్‌లో 4.5 తీవ్రతలో, 2021 జనవరి 26న పులిచింతలలో 4.8 తీవ్రతలో భూకంపాలు నమోదయ్యాయి. దక్షిణ భారతదేశంలో భూకంప తీవ్రత ఎక్కువగా ఉండదనే అభిప్రాయం శాస్త్రజ్ఞుల అంచనా. అయినా కానీ ఇరవై యేళ్లనాటి ఈ ప్రాంతంలోనే మళ్లీ ప్రకంపనలు ఏర్పడ్డాయి. గోదావరి పరీవాహక ప్రాంతంలోనే ఈసారి ఎక్కువ ప్రకంపనలు వచ్చాయని అవగతమౌతోంది. ఏటూరు నాగారంలోనే ప్రకంపనలు రావడాన్ని బట్టి, ఇతరత్రా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో భూకంప ప్రదేశాలను బట్టి చూస్తే అవన్నీ గోదావరి పరీవాహక ప్రాంతాలేనని గుర్తించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనైతే భూమి లోపల రెండు ఖండాలుగా పగుళ్లలో కదలికల వల్ల భూకంప కారణంగా శాస్త్రజ్ఞులు పేర్కొంటున్నారు. ఉత్తర భారతదేశంలో భూకంపం వచ్చిందంటే ఆస్థి, ప్రాణనష్టంఉండనే ఉంటుంది. రిక్టర్ స్కేలుపై ఏడు శాతంపైగా వస్తేనే ఈ ప్రమాదం ఎక్కువని అంచనా. గతంలో మహారాష్ట్రలోని లాతూర్‌లో 1993 సెప్టెంబరు 20న ఏర్పడిన భూకంప విలయం అంతకుముందు గుజరాత్ రాష్ట్రంలోని 'కచ్' భూకంపం భారతదేశంలోనే అతిపెద్దది. కాగా అంతటి విలయానికి నమోదైన భూకంప తీవ్రత 6.7 అంతకు ముందు 1969లో మహారాష్ట్రలోని కోయనగర్ భూకంప తీవ్రత కూడా 6.6గానే ఉంది. తాజా భూకంప తీవ్రత 5.3గా నమోదైంది. ఇంతకన్నా పెరితే నష్టం భారీగా ఉండే అవకాశముంది. మరోసారి భూకంపాలను ఎదుర్కోవాల్సి వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు తెలియచేయడమూ ముఖ్యమే.



మన జీవితానికి ఒక ఉద్దేశం, ఒక లక్ష్యం ఉంటేగాని అది జీవితం అనిపించుకోదు.

రాచెల్



మనిషికి మనసును మించిన మహాశత్రువు వేరొకరు లేరు. అందుకే మనస్సును జయిస్తే ప్రపంచాన్ని జయించవచ్చు.


గురునానక్

# పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ సద్వినియోగమయ్యేనా?

**పిల్లలలో అన్నిరకాల సృజనశక్తులను వెలికి తీయటానికి, కళల పట్ల మక్కువతో ప్రోత్సహించడానికి అన్ని విధాల సంయుక్తంగా ప్రయత్నించాలి. ఆయా కమిటీలో వారు తమ బాధ్యతలను కర్తవ్యాలను న్యాయం చేయగలిగితేనే వాటికి సార్థకత. పిల్లలకు పాఠశాల, ఇల్లేకాకుండా వారి చుట్టూ ఓ సమాజం ఉంటుంది. అది తనదైన దారిలో పోతుంటుంది. దాని దుష్ప్రభావాలు పిల్లలపై ఏమాత్రం పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సంబంధిత కమిటీలు, ప్రభుత్వం వారికి ఓ రక్షక కవచంగా ఉండాలి. ఇందుకు దీర్ఘకాల ఉమ్మడి కార్యాచరణ అవసరం. అందుకు ఇలాంటి సమావేశాలు తప్పనిసరిగా దోహదపడాలి. ఈ సమావేశాలు అందుకు ఏ కొంత మేర అయినా దోహదపడతాయని ఆకాంక్షి స్తూ, వీటిని పేరెంట్స్, టీచర్స్ బాలల మంచి భవిష్యత్తు సంపూర్ణంగా సద్వినియోగ పరుచుకుంటారని ఆశిద్దాం.**

బి. లలితానంద ప్రసాద్

రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలో ఈనెల 7న ఏర్పాటు చేస్తున్న పేరెంట్స్ టీచర్స్ సమావేశం ఎంతైనా ఆహ్వానించదగినది. పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్దే ప్రయత్నంలో ఇది మంచి ముందడుగు. దీన్ని అన్నివిధాల సద్వినియోగ పరచుకున్నప్పుడే ఇదిసాధ్యం. ఈ బృహత్తర కార్యక్రమంలో ఎలాంటి రాజకీయ పరమైన ఫ్లెక్సీలు, జెండాలు, గుర్తులు లేకుండా ఉండాలని ఆదేశించటం ఎంతైనా ముదావహం. తెల్లారిలేస్తే ప్రతిదీ రాజకీయం అవుతున్న ప్రస్తుతం సమకాలీనంలో ఇదో చక్కటి సాంప్రదాయానికి నాంది అవుతుంది. ఉత్తరోత్తర అన్ని ప్రభుత్వ కార్యక్రమాలకు దీనిని విస్తరించాలి. అప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం పరిపక్వ దిశగా పయనిస్తుంది. పటిష్టమైన పాఠశాల విద్య పునాదులపైనే అనంతర ఉన్నత విద్యాప్రమాణ సౌధాలు గగనాలకి ఎదుగుతాయి. ఈ సమావేశాలను సక్రమంగా వినియోగించుకోవడానికి కొన్ని దిగువ పరిశీలన అంశాలు దృష్టిలోఉంచుకోవాలి. సమాజ ప్రస్తుత, భవిష్యత్తు నిర్మాణంలో అధ్యాపకుల పాత్ర గురించి తరచూ ప్రస్తావనలు వస్తూనే ఉంటాయి. అవి ఎంత వరకు ఏమేరకు అమలులో ఉంటుంది. ఆయా ప్రమాణాలు, విలువల పాటింపులో, యువత ధోరణిలలో వివిధ రూపాల్లో ప్రదర్శితం అవుతున్నాయి. ప్రస్ఫుటం అవుతున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో వారికి వేతనాల్లో పురోగమనం, విద్యా ప్రమాణాలలో తిరోగమనం సభ్య సమాజానికి విస్తుగొలుపుతుంది. ఉద్యోగ భద్రత బాధ్యతారాహిత్యానికి సోపానం అవుతుందనే విమర్శ సర్వత్ర వినరావడం ఎంతైనా శోచనీయం. వీరిపై వెచ్చిస్తున్న ప్రజాధనం అంతా అదే ప్రజలసంతతికి ఎంతగా ఉపయోగపడుతుందో ఆత్మవలోకనం చేసుకోవాలి. అందుకు ఈ సమావేశాలు ఏకొంతైనా ఉపకరిస్తే అది దీర్ఘకాల బహుళ ప్రయోజనాలకు ప్రాతిపదిక కాగలదు. టీచర్స్ని ఆక్షేపించే ముందు, ఆరోపించే ముందు పేరెంట్స్ తమ సొంత బిడ్డలపట్ల తాము ఎంతవరకువిద్యుక్త ధర్మం నిర్వహిస్తున్నారో నిష్కర్షగా స్వీయ పరిశీలన గావించుకోవాలి. పిల్లలు పాఠశాలల్లో గడిపే కాలం కన్నా వారి ఇండ్లలో గడిపేకాలం రెండు రెట్లు ఎక్కువ. ఆ సమయంలో ఆయా గృహాల్లోని తల్లిదండ్రుల ఇతర కుటుంబ సభ్యుల ప్రభావం పిల్లలపై అపారంగా ఉంటుంది. సామాన్యంగా ఇటు అమ్మానాన్నలు అటు అధ్యాపకులు పిల్లలకి ఏమి తెలియదనుకుంటూ ఉంటారు. నిజానికి పసితనం నుండి వారు పరిసరాలలో ప్రతిదీ నిశితంగా గమనిస్తూనే ఉంటారు. వాటి నుండి ఎంతో కొంత మౌనంగానే గ్రహిస్తూ ఉంటారు. వారితో గడిపే వారి ముఖకవళికలు, స్వరంలో గమకాలు, బాడీ లాంగ్వేజ్, వారితో ప్రవర్తించే తీరుల నుండి అసమాన్యంగా మదించి అద్వితీయ రీతుల అంచనా వేస్తుంటారు. పైగా బాల్యంలో మెదడు అద్భుతంగా అధిక మోతాదులలో పని చేస్తుంది అంటారు మానసిక శాస్త్రవేత్తలు. వీటి రీత్యా పిల్లలు పసివారిగా ఉన్నప్పుడే వారి ఇల్లే వారికి తొలి పాఠశాల, తల్లిదండ్రులే తొలి గురువులు అవుతారు. మన పురాణ ఇతిహాసాలలో వీటికి చెందిన అనేక దృష్టాంతాలు కనిపిస్తాయి. అలాంటి తొలి గురువులైన ప్రతి తల్లిదండ్రులు తమ బిడ్డలకి ఇవ్వదగిన, ఇవ్వగలిగిన అపూర్వఅమూల్య, నిరంతర బహుమానం వీలైనంత అత్యధిక సమయంవారితోగడపడం మాత్రమే. ఇరువురికి ఈ మహత్తర అవకాశం మరల మరల రాదు. అపురూప అనురాగ దీపకాంతులు ఆ పిల్లల ఎదుగుదలతోపాటు విస్తరించి పరిసరాలను ప్రకాశవంతంగావిస్తాయి. ఈసంక్లిష్ట, వేగవంత పోటీ ప్రపంచంలో ఇది ఎంత వరకు సాధ్యంఅనే కుహనా సందేహాలు ప్రక్కనపెట్టి ఇందులకు తప్పకశక్తి వంచన లేకుండా తల్లిదండ్రులు ప్రయత్నించాలి. బిడ్డలతో తల్లిదండ్రుల అనుబంధం శాశ్వతం. అందుకు విరుద్ధం అయితే దాని సమస్త ఫలితాలు వారితోపాటు యావత్తు సమాజం భరించాల్సి వస్తుందనే విషయం విస్మరించరాదు. కాబట్టి వారి పట్లనిరక్ష్యం, అలక్ష్యం ఏ మాత్రం




క్షమార్హం కాదు. అవధులు లేని ప్రేమను వారికి అందించాలి. అటు పాఠ శాలల్లో అధ్యాపకులుగానీ ఇటు ఇంటి బడిలో అమ్మానాన్నలు గానివారు చెప్పినట్లు పిల్లలు చేయరనడంలో సందేహంలేదు. తప్పనిసరిగా వారు చేసినట్లే, చేస్తునేచేస్తారు. కాబట్టి వారి నుండిమనం ఆశించేది ఆచరణద్వారా చెప్పగలగాలి. తద్వారా మనకు గల ఆ నైతిక అర్హత వారికి శిలాశాసనంలా రాజీలేకుండా పాటించేలా చేస్తుందనే విషయం సదాస్మరణలోఉండాలి. ఆచరణలోకి అనువదించాలి. ఇలాంటి సందర్భాల్లోనే గ్రామాల్లో తరచూ వినవచ్చేది ఆవు చేలో మేస్తే దూడగట్టున మేస్తుందాఅనేది. బాల్యంలో తాము నిత్యం గడిపే పెద్దవారి ఔన్నత్యం, ఔదార్య మాటలకి చేతలకి తేడా లేనప్పుడే వారి వ్యక్తిత్వస్థాయి ఇనుమడిస్తుంది. తద్వారా తాము మంచి ఆదర్శ నమూనాగా పిల్లలను అత్యధికంగా ప్రభావితం గావించేది. మెరుగైన మంచిసమాజానికి వెలుగుదారులు చూపేది. పిల్లలు సహజంగానేమనం ఉన్నమన్నట్లు ఉండరు. మనం ఉంటున్నట్లే ఉంటారని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. పిల్లలలో భావోద్రేకాలు నియంత్రించమని ఒత్తిడి చేసేముందు ఆపని పెద్దవారైన మనం ఎంతవరకు చేస్తున్నామో ముందుగా ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఆంక్షలరహితంగా వారిని స్వేచ్ఛగా ఎదగటానికి అవకాశం కల్పించాలి. వారిని వారు బహిర్గత పరుచుకోవడానికి ఎలాంటి షరతులు ఉండరాదు. అప్పుడే వారిలో సర్వ సమగ్రంగా, సమున్నతంగా ఎదిగే దిశగా పరిణమించడానికి కావలసిన జీవ ధాతువు ఏర్పడుతుంది. పాఠశాలల్లో నిర్దేశిత కాలానుగుణ ప్రణాళికలు ఉంటాయి. అక్కడివారు వాటికి అనుగుణంగా ఆ చట్రంలోనే పనిచేయాలి. పైగా ఎంతోవైవిధ్యంగల అధిక సంఖ్యాకపిల్లలని కలుపుకుపోవాలి. ఎంతటి సమర్థులకైనా ఈప్రక్రియలో వారికి పలు పరిమితులుంటాయి. ఇండ్ల దగ్గర ఇందుకుభిన్నం. పరిమిత సంతానం వలన అమ్మానాన్నలు వారిపై పూర్తిదృష్టి కేంద్రీకరించి అధిక కాలం గడపవచ్చు. తాముఉన్నత, ఉత్తమస్థాయి నమూనాగా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో టీచర్స్‌ని మించిఆసక్తితో, అభిలాషతో, ముచ్చటపడుతూ ప్రయత్నించవచ్చు. వారికి చక్కటి వాతావరణం ఏర్పరచవచ్చు. అసంకల్పితంగా వచ్చే బదులు ఎప్పుడు, ఎక్కడ, ఎవరికైనా, ఏవిషయంలో నైనా మనసుంటే మార్గం ఉంటుంది. పిల్లలంతా మట్టి ముద్దలే కాదు మాణిక్యాలుకూడా. మలచుకోవడంలో, తీర్చి దిద్దుకోవడంలోనే ఉంటుంది. బాల్యదశలో ప్రతిదీసాధ్యమే ప్రయత్న లోపం ఉండరాదు. అందుకే మొక్కై వంగనిదిమానైవంగునా? అంటారు. ఇలాగాక మరికొందరైతే ఖరీదైన కాన్వెంట్లకి, కార్పొరేట్ స్కూల్కి, ఇంటర్నేషనల్ స్కూల్కి పంపించి చేతులు దులుపుకుంటారు. ఈ బాదరబందీ ఎందుకని విరామం లేకుండా ట్యూషన్ పెడుతున్నాం. ఇంకేంచేయాలనుకుంటారు. అనంతర ప్రభావాల ఫలితాలు తదనుగుణంగానేఉంటాయి. గంజాయి గింజలు నాటితులసి మొక్కలు రమ్మంటే రావని గుర్తుంచుకోవాలి. అమ్మానాన్నల ఆప్యాయత పూరిత ఆదర్శ శిక్షణకు ఏదీ ప్రత్యామ్నాయం కాదని గుర్తుంచుకోవాలి. ప్రతి తల్లిదండ్రులు, పాఠశాలలో టీచర్స్ పిల్లల్ని ప్రభావితంచేసినట్లు పైస్థాయివిద్యలో ఎవరు చేయరు, చేయలేరు. వారి విద్యార్థులస్థాయి ఆయా టీచర్స్ స్థాయికి కొలబద్ద. అందుకే టీచర్స్ శాశ్వత విద్యార్థులు. వెలిగేదీపమే మరొక దీపాన్ని వెలిగిస్తుంది అంటారు ఠాగూర్. వారుమంచి ఉద్యోగస్తులను, సంపాదపరుల్ని మాత్రమేకాదు ఆదర్శఉత్తమ ప్రపంచపౌరులను అందించగలగాలి. విద్యార్థులలోసాహిత్య అభినివేశం కలిగించాలి. ఈ విషయాలలో పేరెంట్స్ సహకారం తప్పనిసరి. పేరెంట్స్ కమిటీల్లో పాఠశాల, పిల్లల అంశాలకు సంబంధించిన పరిజ్ఞానం ఉన్నవారికి ప్రాధాన్యతనివ్వాలి. తద్వారా పాఠశాల సమస్త వనరులను ఆయారూపాల్లో గరిష్టంగా వినియోగించుకోవచ్చు. పాఠశాలలో నెలకొన్నస్థితి గతులను పరిశీలించి పరిస్థితులను మెరుగుదలకు ప్రయత్నించగలరు. అలాగే ఆటలకు, ఇతరసాంస్కృతి కార్యక్రమాల ఏర్పాటు, కొనసాగింపుకు అవసరమైన ఏర్పాట్లకు దోహదపడగలరు. పిల్లలలో అన్నిరకాల సృజనశక్తులను వెలికి తీయ టానికి, కళల పట్ల మక్కువతో ప్రోత్సహించడానికి అన్నివిధాల సంయుక్తంగా ప్రయత్నించాలి. ఆయా కమిటీలోవారు తమ బాధ్యతలను కర్తవ్యాలను న్యాయం చేయగలిగితేనే వాటికి సార్థకత. పిల్లలకుపాఠశాల, ఇల్లేకాకుండా వారి చుట్టూ ఓ సమాజం ఉంటుంది. అది తనదైనదారిలో పోతుంటుంది. దాని దుష్ప్రభావాలు పిల్లలపై ఏమాత్రం పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సంబంధిత కమిటీలు, ప్రభుత్వం వారికి ఓ రక్షక కవచంగా ఉండాలి. ఇందుకు దీర్ఘకాలఉమ్మడి కార్యాచరణ అవసరం. అందుకు ఇలాంటి సమావేశాలుతప్పనిసరిగా దోహదపడాలి. ఈ సమావేశాలు అందుకు ఏ కొంత మేర అయినా దోహదపడతాయి. ●

# పుతిన్ పర్యటన సఫలమవుతుందా!

కనుమ ఎల్లారెడ్డి

రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటనలో పెక్కు విషయాలు చర్చలకు రాబోతున్నాయి. ముఖ్యంగా ఉక్రైన్‌తో చేస్తున్న యుద్ధం ఆగిపోవాలని, శాంతి చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే సమస్య జటిలం కాకుండా చూడవలసిన బాధ్యత భారత్‌పై ఉంది. రష్యా అధ్యక్షుడు కూడా భారత్ రాజీ ఫార్ములాను అంగీకరించవచ్చు. ఎందుకంటే మనకు అత్యంత ప్రాణ ప్రదేశం రష్యానే, రష్యాకు కూడా భారత్ అంటే మక్కువ. ఒకవైపు అమెరికాతో చెలిమి ఉన్నా, రష్యాను కాదనలేని స్థితి. భారత్ కూడా రష్యా, చైనా సంబంధంపై పెద్దగా స్పందించలేదు. అంతర్జాతీయంగా దేశాలు సహాయ, సహకారాలు అందించుకోవాల్సిన అవసరంఉంది. భారత్ అంటే చైనాకు పొసగకున్నా, రష్యా అన్న అమెరికాకు సరిపోకున్న భారత్ మాత్రం అటు అమెరికా, ఇటు రష్యాతో తన మైత్రిబంధం కొనసాగిస్తుంది. అందుకే చైనా, రష్యాకు భారత్‌పై ఏమాత్రం ఫిర్యాదు చేయదు. ఎందుకంటే రష్యా, భారత్ స్నేహం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయంనుంచి గట్టి పడ్డాయి. ఇరవై సూత్రాల కార్యక్రమం రెండు దేశాలు విస్మరించవు. ప్రస్తుత ప్రధాని మోడీ రష్యాతో దృఢమైన బంధాన్నే కోరుతున్నాడు. ఉక్రెయిన్‌తో, రష్యా రాజీమార్గం పట్టాలనే ఆలోచనతో ఉన్నాడు. ఏదిఏమైనా రష్యా, ఉక్రెయిన్ యుద్ధం మోడీ ఫార్ములాతోనే ముగుస్తుందని, మోడీ రష్యా ముందుకు తెచ్చే అంశాలు రష్యా అంగీకరించవచ్చుని భోగట్టా. అటు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కి భారత్ పై బోలెడు ఆశ పెట్టుకున్నాడు. ఉక్రెయిన్ నాటోలో చేరకుండా చూసే బాధ్యత భారత్‌పై ఉంది. రష్యా దాడితో అతలాకుత



లమైనా ఉక్రెయిన్‌లోని పలు నగరాలను రష్యా తన సొంత ఖర్చుతో పునర్నిర్మించాలి. ఉక్రెయిన్‌కు అండగా ఉండాలి. ఉక్రెయిన్ కూడా విదేశీ సహాయం తీసుకోకూడదు. పుతిన్ భారత్‌లో ఉండగానే లేదా రష్యా వెళ్ళగానే ఉక్రెయిన్‌పై దాడి చేయం. ఆదేశం మాకు మిత్రదేశం అనే ప్రకటన చేయాలి. మా దాడిలో ధ్వంసం అయిన ప్రాంతాలను మానవతా దృక్పథంతో మేము ఆదుకుంటాం. అందుకు ఉక్రెయిన్ కూడా ఒప్పుకోవాలి అని రష్యా ప్రకటన చేయాలి. అందుకు జెలెన్స్కి కూడా దేశ భవిష్యత్ దృష్ట్యా, పౌరుల సంక్షేమం, సుస్థిర శాంతికి మార్గం సుగమం చేయాలి. ఇరుదేశాల సైనికులలో కూడా నిరుత్సాహం, బడలిక, అయిష్టత ఏర్పడింది. యుద్ధం ఎంత తొందరగా ముగిస్తే చాలు అనే ధోరణిలో ఉన్నారు. యుద్ధం ఎంత నష్టమో, దేశాలు ఎంత వెనక్కుపోతాయో మోడీ, పుతిన్‌కు వివరించవచ్చు. మోడీ దృష్టిలో రష్యా, ఉక్రెయిన్ రెండు ఒకటే. ఇరు దేశాలలోనూ ఆయన పర్యటించారు. ప్రస్తుతం అమెరికా నూతన అధ్యక్షుడు ట్రంప్ అధికారంలోకి రాకముందే యుద్ధం ఆగుతుందని ఆశిద్దాం. ఇదే జరిగితే ముందు సంతోషించేది భారతే. ఈ శాంతి ప్రక్రియ క్రిస్మస్ బహుమతిగా భావించవచ్చు. కనీసం శాంతికి మార్గం చూపే ఆ జీసస్‌ను చూసి రెండు దేశాలు పట్టువిడుపులకు, రెచ్చిపోకుండా ఉంటే ఇరు దేశాల పౌరులు, విశ్వం కూడా సంతోషిస్తుంది. ఇక కొద్ది రోజులలో క్రిస్మస్, నూతన సంవత్సరం రాబోతున్నాయి. క్రిస్మస్ రెండుదేశాలు ఉత్సాహంగాజరుపుకుంటాయి. నూతన సంవత్సరం విశ్వమంతా ఒక నిర్ణయానికి వస్తాయి. 2025లో రష్యా, ఉక్రెయిన్ యుద్ధంఆగి, మోడీ నిర్ణయానికిరష్యా అధ్యక్షుడు పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కిఅంగీకరిస్తారని, పుతిన్ భారత్ పర్యటన విజయవంతం కావాలి. ●

# అదానీ కేసులో జగన్‌ను అమెరికా విచారించగలదా?

శ్రీనివాస్ గుండోజు

అదానీ సోలార్ పవర్ ప్రాజెక్ట్‌కు సంబంధించిఅమెరికాలో పెట్టుబడుల సేకరణ విషయంలో గౌతమ్ అదానితో పాటు ఆయన అన్న కుమారుడు సాగర్ అదానీ కలిసి ప్రలోభాలకు గురిచేశారని, భారీగా ముడుపులు ఇచ్చి పెట్టుబడులు రాబట్టుకున్నారని అమెరికా న్యూయార్క్ కోర్టుపబ్లిక్ ప్రాసిక్యూటర్ అభియోగంలో పేర్కొన్నారు. అయితే ఇందులో ఏపి మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రస్తావన ఎందుకు వచ్చింది.? జగన్‌కు అమెరికాలో అదాని లంచం ఇష్యూకు సంబంధం ఏంటి?అనేది ప్రస్తుతం సామాన్యుల్లో నలుగుతున్న ప్రశ్న. అదాని సోలార్ పవర్ ప్రాజెక్టు కంపెనీలో అమెరికాలో లంచాలు ఇచ్చి పెట్టుబడులు రాబట్టినట్టు అమెరికా న్యూయార్క్ ప్రాసిక్యూటర్ అభియోగం చేశారు. అయితే ఇందులో జగన్ పేరు నేరుగా ఎక్కడాప్రస్తావించలేదు. ఏపీకి సంబంధించిన ఫారెన్ అఫీషియల్‌కు కూడా అదాని తన సోలార్ పవర్ పెట్టుబడుల కోసం 1750 కోట్ల రూపాయలు లంచంగా ఇచ్చారని అభియోగంలో పేర్కొన్నారు. తప్పుడు మోటివ్‌తో మోసపూరితంగా పెట్టుబడులు సేకరించినందుకు గౌతం అదాని, సాగర్ అదానీలపై క్రిమినల్ అభియోగాలు మోపింది. ఈ క్రమంలో గత మార్చి నెలలో సాగర్ అదాని ఫోన్ సీజ్ చేసి డాటా ఎక్స్ట్రాక్ట్ కూడా చేసింది. అయితే కేసులో జగన్ పేరు నేరుగా ప్రస్తావించకపోయినప్పటికీ ఏపీకి చెందిన ఫారెన్ అఫీషియల్‌గా పేర్కొంది. అలాగే అమెరికాకు చెందిన సెక్యూరిటీఅండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ ఫిర్యాదులో మాత్రం అప్పటి ఏపీసీఎం ప్రస్తావన ఉన్నట్టు సమాచారం. అంతేకాదు 201924 మధ్యకాలంలో సీఎంగా ఉన్న వ్యక్తి అంటూ స్పష్టంగా పేర్కొందట. ఈ క్రమంలో సెక్యూరిటీ అండ్ఎక్స్ఛేంజ్ కమిషన్ ఫిర్యాదు కొన్ని గొలుసుకట్టు సంఘటనలను ఫిర్యాదులో పేర్కొంది. దీని ప్రకారం2021 ఆగస్టు 7న అదాని మొదటిసారి అప్పటి ఏపీ సీఎం జగన్‌తో భేటీ అయ్యారు. సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిఫారసుల మేరకు ఒప్పందం చేసుకున్నారు. నజరాణాలను ఆశ చూపి ఏపీతో పవర్ఒప్పందం కుదుర్చుకున్నట్టు ఫిర్యాదులో పేర్కొంది. 2021 ఆగస్టు 8న గంగవరం పోర్టులో 10.4వాటాను అదాని పోర్ట్స్ అండ్‌స్పెషల్ ఎకనామిక్స్ జోన్ లిమిటెడ్‌కు 640కోట్ల రూపాయలకు అప్పటి ఏపిప్రభుత్వం అమ్మినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇక 2021 సెప్టెంబర్ 12న అదానీ, జగన్ మరోసారి భేటీ అయినట్టు అభియోగ పత్రంలో పేర్కొన్నారు. 2021 సెప్టెంబర్ 17న సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అదానీ సోలార్ పవర్ ప్రాజెక్టును సిఫారసుచేస్తూ ఏపీప్రభుత్వానికి లెటర్‌వచ్చింది. సెకి సిఫారసుల ఆధారంగానే ఏపి ప్రభుత్వం యూనిట్ ధర 2.49 రూపాయల చొప్పున 25సంవత్సరాలకు గాను రాజస్థాన్లోని అదానీ సోలార్ పవర్ ప్రాజెక్టుతో ఒప్పందం కుదుర్చుకుంది. దీనికోసం యుద్ధ ప్రాతిపదికన మరుసటి రోజే మంత్రివర్గ తీర్మానం చేసింది ఏపి ప్రభుత్వం. ఈ విషయాన్ని కూడా అమెరికన్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్‌లో పేర్కొన్నారు. ఈ కేసులో న్యూయార్క్ కోర్టు ప్రాసిక్యూటర్ మొత్తం 8 మందిపై అభియోగాలు మోపారు. అయితే న్యూయార్క్ కోర్టు ప్రాసిక్యూటర్ మోపిన అభియోగాలలో కేవలం ఎపి పేరు మాత్రమే లేదు. ఏపీతోపాటు ఒడిస్సా, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, జమ్మూ అండ్ కాశ్మీర్ ప్రధాన వాటాదారులుగా ఉన్నట్టు అభియోగంలో పేర్కొన్నారు. ఇప్పుడు ఈ కేసులో జగన్‌ను అమెరికా న్యూయార్క్ కోర్టు విచారిస్తుందా? అమెరికాతో నేరుగా క్రిమినల్ చర్యలకు లింకు లేకుండా ఉండే భారతదేశంలోని ఒక సీఎంను కానీ ఒక సామాన్యుడిని కానీ విచారించే అధికారం న్యూయార్క్ కోర్టుకు ఉంటుందా? అనే విషయాలను ఇప్పుడు పరిశీలిద్దాం. ఏదేని ఒక దేశంతో టెర్రరిస్ట్, క్రిమినల్, మనీ లాండరింగ్ మరే ఇతర నేరంలోనైనా నేరుగా సంబంధాలు ఉంటే ఆ దేశం సంబంధిత క్రిమినల్‌ను అప్పగించాలని.. క్రిమినల్ ఉన్న దేశానికి నోటీసులు పంపి రప్పించుకొని విచారణ చేపట్టాల్సి ఉంటుంది. ఈ కేసులో గౌతమ్‌అదాని, ఆయన అన్న కొడుకు సాగర్ ఆదాని మాత్రమే అమెరికాలో పెట్టుబడుల విషయంలో మోసపూరితంగా పెట్టుబడులు సేకరించినట్టు నేరుగా క్రిమినల్ అభియోగాలుమోపబడ్డాయి. మోసపూరిత పెట్టుబడుల విషయాన్ని వివరిస్తూ మాత్రమే ఏపీ సీఎంతో పాటు మిగతా రాష్ట్రాల పెట్టుబడులను అభియోగంలో పేర్కొన్నారు అనేది ఇక్కడ ప్రధానంగా గమనించాల్సిన విషయం. వివరించిన సంఘటనలకు సంబంధించిన వారందరినీ అమెరికా విచారించాల్సిన అవసరం ఉండదు. నేరుగా క్రైమ్‌తో సంబంధం ఉండి, ఆ క్రైమ్ అమెరికాకు నష్టం చేసే విధంగా ఉన్నప్పుడు మాత్రమే. అమెరికా ఆ వ్యక్తులను విచారించగలదు. ఇక్కడ జగన్ లంచం తీసుకున్నాడు అని వచ్చిన అభియోగాలు కూడా ప్రధానితోజగన్కు ఉన్న సంబంధం మాత్రమే తెలుపుతుంది తప్ప.. అమెరికాతో నేరుగా జగన్ క్రిమినల్ చర్యలు ఉన్నట్టుగా కాదు అని భావించాల్సి ఉంటుంది. అమెరికాతో నేరుగా మోసపూరిత చర్య అభియోగం ఉన్నది కేవలం గౌతం అదాని, సాగర్ అదానీలకు మాత్రమే. అమెరికా విచారించాల్సింది కూడా నేరుగా వారి దేశానికి నష్టం చేసిన వారిని మాత్రమే అనేది సుస్పష్టం. ఒకవేళ జగన్‌పై అమెరికాలో వివరించిన విధంగా అభియోగాలు ఉంటే అది భారతదేశం అంతర్గత సమస్యగా మాత్రమే పరిగణించాల్సి ఉంటుంది. ఆ విషయంలో దేశ ప్రధాని విచారణకు ఆదేశించవచ్చు. లేదా ప్రస్తుత ఏపీ ప్రభుత్వం కూడా ఈ విషయంలో విచారణకు ఆదేశించనూ వచ్చు. ఇది జగన్‌కు, అమెరికా న్యూయార్క్ కోర్టు విచారణకు సంబంధించిన లీగల్ పరిమితులు. సర్వసాధారణంగా ముఖ్యమంత్రులకు ఆయా కార్పొరేట్ శక్తులు ఇచ్చే నజరానాలలో భాగమే అని భావించక తప్పదు. దొరికిన వాడే దొంగ.. దొరకనివాడు సత్యహరిశ్చంద్రుడు అన్నట్టుగా మన దేశంలో పరిస్థితి తయారైంది. ●

## ప్రజావాక్కు



### కఠిన శిక్షలు వేయాలి

మన దేశంలో రోజురోజుకు అవినీతి పెరిగిపోతుంది. ముఖ్యంగా మనతెలంగాణాలో అక్రమార్కుల సంఖ్య అమాంతంపెరిగిపోయింది. లంచం తీసుకుంటూ దొరికిపోతున్న ప్రభుత్వ ఉద్యోగులకు సస్పెన్షన్‌తో సరిపెడుతున్నారు. దాంతో వారు నిర్భయంగా మళ్ళీ కొంత కాలానికి ఎలాగో అలా తిరిగివిధుల్లోకి చేరిపోతున్నారు. మళ్లీఅదే తంతు. అదే తీరు అనే విధంగా అక్రమాలకు పాల్పడుతున్నారు. కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని దిగమింగుతున్నారు. ముఖ్యంగా ఈ లంచావతారులు ఎక్కువగా జలమండలి ఎలక్ట్రిసిటీ ఇంజినీరింగ్, మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ రంగాలలోజరుగుతోంది. కావునా ప్రభుత్వందీనిపై గట్టి చర్యలు తీసుకోవాలి. కేవలం సస్పెండ్‌లతో సరిపెట్టకుండా చట్టాలు వీరిని కఠినంగా శిక్షి ంచాలి. నేరం రుజువు అయితే అటువంటి వారిని విధుల్లోకి ఎట్టి పరిస్థితుల్లో తీసుకోకూడదు.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### గ్రామీణ రోడ్లను బాగు చేయాలి

అనేక గ్రామాల్లోరోడ్లు గుంతల మయంగా మారి వాహనదారులు ప్రమాదాల బారిన పడే విధంగా ఉన్నాయి. గ్రామాల నుండి మండల కేంద్రాలకు వెళ్లేదారులు కూడా గుంతల మయంగా తయారయ్యాయి. వర్షాకాలం నేపథ్యంలో ఈ రోడ్లలోప్రయాణించేవారికి ప్రమాదాలుజరిగే అవకాశముంది. ఉద్యోగులు, గ్రామప్రజలు నిత్యం అనేక పనులకోసం రోజూ ఈ రోడ్లపై ప్రయాణించాల్సి ఉంటుంది. గ్రామీణ రోడ్లను వెంటనే బాగు చేయాలి లేదా కనీస ప్యాచ్ వర్క్ చేయాలి.

-తోట యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా

### నాణ్యతలేని విద్యాప్రమాణాలు

తెలుగు రాష్ట్రాల్లో ఉన్న పలు యూనివర్సిటీలు అభివృద్ధికి ఆమడదూరంలోఉన్నాయి. కేటాయిస్తున్న నిధులు సరిపోక, రెగ్యులర్ ఫ్యాకల్టీ లేక విశ్వవిద్యాలయాలు విలవిల్లాడుతున్నాయి. కొన్ని వర్సిటీలలో ఇంచార్జి విసిలతో, కాంట్రాక్ట్ అధ్యాపకులతో నెట్టుకొచ్చేస్తున్నారు. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీల సమస్యలు పరిష్కారం చేసి వాటిని అభివృద్ధి దిశగా నడిపించాలని అశేష విద్యార్థిలోకం కోరుతోంది. అధ్యాపకుల నియామకాలు చేపట్టకపోవడం, రిసెర్చ్ గ్రాంట్స్ విడుదల చేయకపోవడంతో పరిశోధనలు పక్కదారి పట్టాయి.

-ఎన్.ప్రతాప్, శ్రీకాకుళం

### బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేయాలి

గల్లీకొక శంకర్ దాదా గుట్టులను విశదీకరించి ప్రచురించిన వార్త పరమ సత్యం. గతంలో ఇటువంటి వార్తలెన్నో వచ్చినా ప్రభుత్వం ఏ చర్యలు సమగ్రంగా తీసుకోలేదని రుజువవుతూనే ఉంది. ఓపది పదిహేను మందులపేర్లను గుర్తుంచుకుని ఏజబ్బుకైనా వాటినే తిప్పితిప్పి రాస్తున్నారు. ముఖ్యంగా గల్లీల్లోనే వీరి ఆటలు సాగుతున్నాయి. ఖరీదయిన ఆసుపత్రులకు వెళ్లే స్తోమత లేక బీదలు వీరినే ఆశ్రయిస్తున్నారు. అధిక రోగాలను కొని తెచ్చుకుంటున్నారు. బస్తీదవఖానాలను రెండు తెలుగు రాష్ట్రాలలోనూ మరింతగా నెలకొల్పాలి. వాటిలో నర్సులతో బాటు అర్హత గల వైద్యులను నియమించాలి. లేకపోతే లేమితనంతో బాటు రోగాల బాటపడాలి. పరిస్థితిశృతిమించకుండాప్రభుత్వాలు మేలుకోవాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### యుద్ధానికి ముగింపు ఎప్పుడు?

దాదాపుమూడేళ్లుగా కొనసాగుతున్న రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఇప్పట్లో ముగిసేలా కనిపించటంలేదు. ఒక్క భారతదేశం తప్ప ఏదేశం, శాంతి చొరవకు రావడం లేదు. ఉక్రెయిన్ మాత్రం యుద్ధం ఆగిపోతుందనే ఆశతో ఉంది. కానీ రష్యా ఖండాంతర క్షిపణిదాడితో ఆ ఆశ సన్నగిల్లింది. దీనికి తోడు ఉత్తర కొరియా సేనలుకూడా రష్యాకు బాసటగా నిలవడం అగ్నికి ఆజ్యం పోసినట్టయింది. ఉత్తరకొరియా, చైనాలు అమెరికాతో నేరుగా యుద్ధం చేసే సాహసం లేక పరోక్షంగా రష్యాకు సహాయపడుతూ యుద్ధాన్ని మూడవ ప్రపంచ యుద్ధం స్థాయికి తీసుకెళ్లుతున్నాయి. ఇది చాలా ప్రమాదకరం. రష్యా ఒక వైపు శాంతికి తాము సిద్ధం అంటూనే ఇలా దాడి చేయడం సరికాదు. అమెరికా ప్రస్తుత ఎలెక్టెడ్ ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్ 2025, జనవరి 20న అధికారంలోనికి వచ్చిన తర్వాత యుద్ధాన్ని ఆపి శాంతి బాటపట్టిస్తానని చెప్పడం కొంత ఊరట కలిగించే సంగతే.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### కొత్త టీచర్లతో ప్రభుత్వ బడులకు ఊరట

మధ్యతరగతి, పేద ప్రజలు, యువత, మహిళలు, రైతులు వివిధవర్గాల వారెన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం వారిని చాలా ఇబ్బందులు పెడుతోంది. రూపాయి విలువ పతనం, ద్రవ్యోల్బణం, విద్వేషరాజకీయాలు, ఘరానా మోసగాళ్లు, బ్యాంకుదోపిడీలు, నిరుద్యోగం, నిరంకుశత్వం ఇంకా అనేక సమస్యలు దేశాన్నిపట్టి పీడిస్తున్నాయి. ప్రజలన్నింటిని మౌనంగా భరిస్తున్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

-పి.మోహన్‌రావు, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..


ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)


# గుంటూరు వార్త

## రెవెన్యూ సదస్సుకు అన్ని ఏర్పాట్లు : కలెక్టర్ నాగలక్ష్మీ

**గుంటూరు కలెక్టరేట్,డిసెంబర్ 5,ప్రభాతవార్త :** జిల్లాలోని 173 గ్రామాలకు గాను 9మండలాల్లో 62గ్రామల్లో రీసర్వే పూర్తియిందని, ఈనెల 6నుండి జనవరి 8వరకు నిర్వహించే రెవెన్యూ



సదస్సుకు అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ రాష్ట్ర రెవెన్యూ,స్టాంప్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు తెలిపారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణ నేపథ్యంలో మంగళగిరిలోని సిసిఎల్ఏ కార్యాలయం నుంచి జిల్లాకలెక్టర్లు,జాయింట్ కలెక్టర్లతో మంత్రి సత్యప్రసాద్ వీడియా కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ విసిలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ,సంయుక్త కలెక్టర్ భార్గవ్ తేజ,జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి, రెవెన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ అన్ని రకాల భూ వివాదాలకు పరిష్కారం చూపేందుకు ఈనెల 6నుంచి రాష్ట్రవ్యాప్తంగా 17,564గ్రామాల్లో రెవెన్యూ సదసు స్సలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గత ఐదేళ్ళలో వైసీపీ ప్రభుత్వం భూ వివాదాలను పరిష్కరించేందుకు ఎలాంటి ప్రయత్నం చేయకపోగా వారి స్వార్థం కోసం,భూములను ప్రజలనుండి లాగేసుకునేందుకు మరిన్న సమస్యలను కలి ్గంచారన్నారు.వీటిని పరిష్కరించి సామాన్య ప్రజలకు న్యాయం చేసే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎప్పటికప్పుడు రెవెన్యూ అంశాలపైన సమీక్షలు చేస్తున్నారన్నారు. ఈనెల 6నుంచి ఈ సదస్సులు ప్రారంభమై 33రోజులు రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో జరుగుతాయన్నారు. రాష్ట్ర రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార యదర్శి ఆర్పి సిసోడియా మాట్లాడుతూ గ్రామస్థాయిలో భూములకు



సంబంధించిన సమస్యలను పరిష్కరించే ప్రాధమిక ఉద్ధేశ్యంతో ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు. రెవెన్యూ సదసుల సందర్భంగా స్వీకరించే ఫిర్యాదులన్నింటిని రియల్ టైమ గవర్నెన్ సొసైటీ రూపొందించిన గ్రీవెన్స్ రిడ్రెసల్ పోర్టల్లోని ప్రతేక విండోలో ఆన్‌లైన్‌లో పొందుపర్చి ఉంచడం జరుగుతుందన్నారు. ఈ రెవెన్యూ సదస్సులు ప్రతిరోజు ఉదయం 9గంటలకు రెవెన్యూ గ్రామంలో నిర్ధేశించిన ప్రదేశంలో నిర్వహించాలని సిసోడియా తెలిపారు. రెవెన్య సదస్సులకు జాయింట్ కలెక్టర్ సమన్వయకర్తగా ఉంటారని, సబ్‌కలెక్టర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు వారి వారి డివిజన్లలో ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు షెడ్యూల్ ఖరారు చేసేవిధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఇళ్ల నిర్మాణ పనులు నిర్దేశిత లక్ష్యంలోగా పూర్తి చేయాలి : నగర కమిషనర్

**గుంటూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** నగరపాలక సంస్థ హౌసింగ్ లే అవుట్ల్లో ఇళ్ళ



నిర్మాణ పనులు కాంట్రాక్టు పొందిన కాంట్రాక్టర్లు, స్వంతంగా నిర్మాణం చేసుకునే వారు డిసెంబర్ నాటికి నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేసేలా హౌసింగ్, ఇంజనీరింగ్ అధికారులు ప్రతి రోజు పర్యవేక్షణ చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో ఇంజనీరింగ్, హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారులు, ఎమినిటీ కార్యదర్శులు, కాంట్రాక్టర్లు, మెప్మా సిబ్బందితో హౌసింగ్ లే అవుట్ల్లో ఇళ్ళ నిర్మాణ పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత లే అవుట్ వారిగా ఇళ్ళ నిర్మాణం ఏ మేరకు పూర్తైంది, గ్రౌండ్ లెవల్ ఎన్ని ఉన్నది, మౌలిక వసతులు, బిల్ల్ చెల్లింపు, ఇసుక, సిమెంట్, ఇనుము లభ్యత తదితర అంశాలను లే అవుట్ల వారీగా ఎమినిటీ కార్యదర్శులు, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. కాంట్రాక్టర్లు నిర్మాణ పనులపై చెక్ లిస్ట్ అందిస్తామని, అందుకు తగిన విధంగా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు వేగంగా చేయాలన్నారు. అలాగే స్వంతంగా నిర్మాణం చేసుకునే వారు కూడా త్వరగా చేసుకునేలా తోడ్పాటుని అందించాలన్నారు. ఇప్పటికే పేరేచర్ల లే అవుట్ లో నీటి సమస్య పరిష్కారానికి బోర్లు ఏర్పాటు చేశామని, త్వరలో లేఅవుట్ ప్రధాన రోడ్డు మరమ్మత్తులు పూర్తి చేస్తామని తెలిపారు. స్థల లబ్ధిదారుల్లోని ద్వారా సభ్యులకు బ్యాంకుల నుండి "రూ.35 వేలు ఋణం అందించేలా చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం ఉంటున్న మెప్మా సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసి మంగళవారం నాటికి రుణాలు మంజూరు పూర్తి చేయాలన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ సి.హెచ్.ఓబు లేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, మెప్మా పి.డి. విజయలక్ష్మి, హౌసింగ్ ఈఈ శంకరరావు, ఈఈ సుందరరామిరెడ్డి, డిఈఈలు, ఏఈలు, ఎమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పశ్చిమ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి


### - ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు క్రైమ్,డిసెంబర్ 5,ప్రభాతవార్త :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గురువారం 32వ డివిజన్లో మొత్తం రూ.49.60లక్షలతో బ్రాడీపేట 5వలైన్లో సిసి రోడ్డు, డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.. ఎప్పటినుంచో ఇక్కడ డ్రైన్లు కూడా లేని పరిస్థితి ఉంది కనుక ఈ పనుల ప్రారంభంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారన్నారు. మరో 20రోజుల్లోనే ఈ పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోనికి తీసుకొస్తామని ఎమ్మెల్యే మాధవి హామీ ఇచ్చారు. గత వైసిపీ ప్రభుత్వం గుంటూరు పశ్చిమ అభివృద్ధిని గాలికి వదిలేసిందని దీనివలన ప్రజలు ప్రధాన రోడ్లమీద ప్రయాణం చేయడానికి కూడా నరకం చూశారు. దీనికి ప్రత్యేకసాక్ష్యమే బ్రాడీపేట 4వ రోడ్డని వైసిపి హయాంలో ప్రధాన వ్యాపార కూడలి బ్రాడీపేట 4వ లైన్ రహదారి పనులు ఏడాదిన్నర కిందట ప్రారంభించి నిలిపివేశారని, దీంతో 28మీ మేర దారంతా గుంతలు పడి దారుణంగా దెబ్బతిని ప్రజలు ప్రత్యక్ష నరకం చూశారని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పనులను అత్యంత వేగంగా పూర్తిచేశామన్నారు. ఆయా ప్రాంతాల్లో సెల్లార్ దుకాణాలు, విద్యాసంస్థలు ఎక్కువగా ఉండడం వలన నిత్యం రద్దీ ఉంటుంది క నుక వ్యాపారులు తమ కష్టమర్ల వాహానాలను భవన సెల్లార్‌లోనే పార్కింగ్ చేసుకునే విధంగా చూడాలని వ్యాపారవర్గాలను కోరటం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో జూపిటర్ ప్రసాద్, హుస్సేన్, నేపాక పద్మావతి, సిరిపురపు శ్రీధర్, ఈరంటి వరప్రసాద్, నాగజయంతి, గద్దం శ్రీను, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు. 32వ డివిజన్ లో మొత్తం రూ.49.60లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన, 32వ డివిజన్ బ్రాడీపేట 1/18 నుంచి 2/18వరకు రూ.9.60లక్షలతో ఆర్‌సిసి కల్వర్టు, సీసి డ్రైయిన్ల నిర్మాణం, 32వ డివిజన్ బ్రాడీపేట 5/7నుంచి 5/9వరకు రూ.40లక్షలతో ఆర్‌సిసి కల్వర్టులు, డ్రైయిన్లు, సిసి రోడ్ల నిర్మాణం


## ఎంబిటిఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో టెక్నికల్ ఫెస్ట్

గుంటూరు విద్య, డిసెంబర్ 5, ప్రభాతవార్త : స్థానిక ఎంబిటిఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్, నల్లపాడుకు ఎంతో చారిత్రాత్మక గుర్తింపుఉంది. ఎంతోమంది మేధావులు ఈ పాలిటెక్నిక్‌లో చదివిన పూర్వవిద్యార్థులు ఉన్నతస్థానాల్లో స్థిరపడి తాము ఈ ఎంబిటిఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో చదివామని చెబుతూ కళాశాలకు ఎంతో గుర్తింపు తెచ్చారనడంలో అతిశయోక్తి లేదు. జిల్లాలోని ప్రభుత్వ ,ప్రైవేటు కళాశాలల్లోని 350మంది విద్యార్థులు సివిల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్ తదితర విభాగాల వారీగా నూతన ఆవిష్కరణలను ఈనెల 6,7తేదీల్లో టెక్ ఫెస్ట్-2024ద్వారా ప్రదర్శిస్తారని ప్రిన్సిపాల్ టి.శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ టెక్ ఫెస్ట్ ప్రారంబోత్స వానికి పత్తిపాడునియోజకవర్గం ఎమ్మెల్యే బూర్ల రామాంజ నేయులు(విశ్రాంత ఐఎఎస్), గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగ లక్ష్మి, ఏపి



స్టేట్ ఫ్యాక్టరీస్ జనరల్ సెక్రటరీ కొమ్మాలపాటి శ్రీనివాసరావు, తదితరులను ఆహ్వానిస్తు న్నట్లు తెలిపారు. 6వ తేది ఉదయం 10గంటలకు జరిగే క కార్యక్రమానికి ఎస్‌వియు రీజనల్ జాయింట్ డైరెక్టర్ నిర్మల్‌కుమార్ ప్రియా పర్యవేక్షణలో వేడుకలు జరుగుతాయన్నారు. 7వ తేది సాయంత్రం 4గంటలకు బహుమతి ప్రధానోత్స వం, ముగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యతను వెలికి తీసేందుకు ఉత్తేజపరిచేందుకు టెక్ ఫెస్ట్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇంటర్ ఒకేషనల్, ఇంజనీరింగ్ కళాశాల్లోని విద్యార్థులను కూడా ఆహ్వానించడం జరిగిందన్నారు. విద్యార్థుల్లో జిజ్ఞాస కలిగించేలా ఈ ప్రాజెక్టులు ఉంటాయన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను కూడా ఈ టెక్ ఫెస్ట్ కి సా ్వగతం పలుకుతున్నామన్నారు. స్కూల్స్, కళాశాల విద్యార్థులు ఈ టెక్ ఫెస్ ్టని సందర్శించి తమలో దాగిఉన్న నైపుణ్యాన్ని పెంచుకొని నూతన ఆవిష్కరణతో ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

## మిర్చియార్డు ఖ్యాతిని కాపాడుతాం : ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు క్రైమ్,డిసెంబర్ 5,ప్రభాతవార్త :** ఆసియా ఖండంలోనే అతిపెద్ద మిర్చియార్డు ఖ్యాతిని కూటమి ప్రభుత్వం కాపాడుతుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. మిరి ్చయార్డు ప్రక్షాళన, సమస్యల పరిష్కారానిఇ గుంటూరు విచ్చేసిన మార్కెటింగ్ శాఖ మంత్రి కింజారు అచ్చెన్నాయుడు తోకలసి సమీక్షీ సమావేశంలో పాల్గొన్నారు. సమీవేశంలో అంతర్జాతీయ ఖ్యాతి గడించిన మిర్చియార్డు ప్రతిష్ ్టతను కొందరు మసకబారే విధంగా చేశారని, రైతులను దోచుకున్నారని ఇది క్షమించరాని నేరమని ప్రభుత్వం దీనిమీద గట్టిగా చర్యలు తీసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు ను కోరారు. రైతులకు భరోసా ఇచ్చేలాగా నిర్ణయాలను తీసుకుంటామని, మిర్చియార్డు కమిటీలను కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేసి, ౖతులతో "ఇది మంచి ప్రభుత్వం" అనిపించుకునేలా పాలన అందిస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

# రైతులను ఇబ్బంది పెడితే రైస్ మిల్లులను సీజ్ చేస్తాం

## -మంత్రి పార్ధసారధి


కొల్లూరు, డిసెంబర్ 5 (ప్రభాతవార్త) : గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి గొట్టిపాటి రవికుమార్, మంత్రి పార్థసారధి, వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పార్ధసారధి మాట్లాడుతూ ఇప్పటికీ 30శాతం కోతలు అయ్యాయి, ఇంకా కోతలు త్వరగా అవ్వ చేయాలని అన్నారు. ధాన్యం తేమ శాతం 17శాతం నుంచి 25శాతం వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. బయట తక్కువ ధరకే అమ్ముకొని రైతులు మోసపోవద్దు అన్నారు. రైతుల దగ్గర్నుంచి ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. మిల్లర్లు ఎవరైనా సరే తేమశాతం ఎక్కువ ఉందని రైతులను ఇబ్బంది పెడితే రైస్ మిల్లులు సీజ్ చేస్తామన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో వారితో పాటు మిల్లర్లు కూడా ఒకళ్ళు అందుబాటులో ఉండి తేమశాతం పరిశీలించి ఫైనల్ చేయాలని సూచించారు. గత వైసిపి హయాంలో ధాన్యం కొనుగోలు చేసిన ఆరు ఏడు నెలలకు గాని డబ్బులు రైతులు ఖాతాలో జమ అయ్యేవి కాదు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 24గంటల్లో రైతుల ఖాతాలో నగదు జమ అవుతుందని అన్నారు. వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు మాట్లాడుతూ వర్షాలకు రైతులు కొంత మంది ఇబ్బంది పడ్డారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం హయంలో రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా పంట కొనుగోలు చేస్తున్నామన్నారు. రైతులెవరు నష్టపోకుండా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది అన్నారు.



గత వైసీపీ ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలు చేసిన ఆరు ఏడు నెలలకు కూడా డబ్బులు పడతాయో లేదో తెలిసేది కాదన్నారు. వాళ్ళ పార్టీ నాయకులు బ్రోకర్లు అవతారమెత్తి రైతులను మోసం చేసేవారు అన్నారు. ఈ పరిశీలనలో బాపట్ల జిల్లా జెసి ప్రకర్‌జైన్, రేపల్లె ఆర్డీవో రామలక్ష్మీ, డి.ఏ.ఓ.రామకృష్ణ, ఏడిఏ విజయ్ ్బాబు, కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, కొల్లూరు తహాశీల్దార్ బి.వెంకటేశ్వర్లు, కొల్లూరు మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్.వెంకటేశ్వరరావు, కొల్లూరు, వేమూరు మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు మార్కెట్‌యార్డుకు ఇంటర్నేషనల్ గుర్తింపు తెస్తాం

### -ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ



**వినుకొండ,డిసెంబర్5,ప్రభాతవార్త:** గుంటూరు మార్కెట్‌యార్డుకు ఇంటర్నేషనల్ గుర్తింపు తీసుకొస్తామని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. గుంటూరు మార్కెట్‌యార్డు ప్రక్షాళనపై మంత్రి అచ్చెన్నాయుడు నిర్వహించిన సమీక్షా, సమావేశంలో జీ.వీ పాల్గొన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి యార్డును అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని జీ.వీ పేర్కొన్నారు.

## 3,120టన్నుల ధాన్యం సేకరణ

**గుంటూరు కలెక్టరేట్,డిసెంబర్ 5,ప్రభాతవార్త :** నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీపడకుండా ప్రభుత్వం నిర్ధేశించిన ప్రమాణాల మేరకు కస్టమ్ మిల్లింగ్ బియ్యం రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ సూచించిన ఏపిఎస్‌డబ్ల్యూసి, గోడౌన్‌వద్ద నిర్ణీత సమయంలో అందజేయాలని సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ ఆదేశించారు. జిల్లాలో 156రైతు సేవా కేంద్రాలను 45క్లస్టర్ పాయింట్లుగా



ఏర్పాటుచేయబడ్డాయని, ఖరీఫ్ 2024-25సీజన్‌కు సంబంధించి జిల్లాలో ఇప్పటి వరకు సుమారుగా 3120టన్నుల ధాన్యం సేకరించి వాటిని సంబంధిత రైస్ మిల్లులకు తరలించారు. ఈ ప్రక్రియలో అందుకున్న ధాన్యానికి బదులుగా తత్స మాన బియ్యాన్ని అనగా 67శాతం బియ్యం తెనాలిలోని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోడౌన్‌లో జిల్లా సంయుక్త కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. రైతులు ధాన్య విక్రయమంలో వచ్చిన ఇబ ్బందులు జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్ 9491392717 కు ఫిర్యాదు చేస్తే సమస్యలు శీఘ్రగతిన పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ సృజన, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ జి.లక్ష్మీ, జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి కోమలి పద్మ, తహసీల్దార్ కె.వి.గోపాలకృష్ణ, ఏపిఎస్‌డబ్ల్యూ తెనాలి, మేనేజర్ నాగేశ్వరరావు, రైస్‌మిల్లర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకయ్యచౌదరి, తదితర అధికారులు, మిల్లర్లు పాల్గొన్నారు.

## లేడిస్‌హాస్టల్ చీఫ్ వార్డెన్‌గా డాక్టర్ మాధవి

### -మరో ఐదుగురు నూతన వార్డెన్‌ల నియామకం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,డిసెంబర్ 5,ప్రభాతవార్త :** వర్సిటీలో మహిళా వసతి గృహంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ వర్సిటీ అధికారులు నిర ్ణయం తీసుకున్నారు. మహిళా వసతి గృహాలకు చీఫ్ వార్డెన్‌తోపాటు అడిషనల్ చీఫ్ వార్డెన్, డిప్యూటీ వార్డెన్‌లను నియమిస్తూ ఇన్‌చార్జ్ విసి ఆచార్య గంగాధరరావు గురువారం ఉత్తర్వులు జారీచేశారు. చీఫ్ వార్డెన్‌గా బోటని అండ్ మైక్రోబయాలజి విభాగానికి చెందిన అధ్యాపకురాలు డాక్టర్ జే.మాధవి నియమితులయ్యారు. అదనపు చీఫ్ వార్డెన్‌గా డాక్టర్ వై.సునీత, (ఇంజనీరింగ్ కాలేజ్) డాక్టర్ ఎస్.సుజన (ఫార్మసీ కళాశాల), డిప్యూటీ వార్డెన్లుగా డాక్టర్ ఏ.ఎస్.వి.రాధిక, డాక్టర్ వి.సుభాషిణి, టి.ఝాన్సీలను నియమిస్తూ ఆదేశాలు జారీచేశారు. ఇంజనీరింగ్ కళాశాలకు చీఫ్ వార ్డన్‌గా అసిస్ ్టంట్ ప్రిన్సిపాల్‌గా విధులు నిర ్వహిస్తున్న డాక్టర్ ఎం.గోపికృష్ణను నియమించారు. మరొక అసిస్టెంట్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.చంద్రమౌళికి అడిషనల్ చీఫ్ వార్డెన్ బాధ్యతలు అప్పగించారు. అలాగే డిప్యూటీ వార్డెన్‌లుగా ఆర్.విజయ్‌ప్రకాష్, యు.సతీష్‌కుమార్, కె.ఎస్.రాజశేఖర్, డాక్టర్ సిహెచ్ పుణ్యశేఖర్, డాక్టర్ బి.విజయకుమార్‌లను నియమించారు. ఏడాదిపాటు వీరు వార్డన్లుగా విధులు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన వారిని ఇన్‌చార్జ్ విసి గంగాధరరావు, ఇన్‌చార్జ్ రెక్టార్ ఆచార్య కె.రత్నషీలా మణి, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం లు నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంలో దూరవిద్య కేంద్రం ఇన్‌చార్జ్ డైరెక్టర్ ఆచార్య వి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చిరస్మరణీయులు డాక్టర్ అంబేడ్కర్

**గుంటూరు విద్య,డిసెంబర్ 5,ప్రభాతవార్త :** భారత రాజ్యాంగం ద్వారా సమ సమాజ స్థాపన కొరకు విశేష కృషిచేసిన డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ప్రజలందరి హృదయాల్లో చిరస ్మరణీయులు గా నిలిచి ఉన్నారని ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు పేర్కొన్నారు. నేడు భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ముందస్తుగా పెదనంది పాడు, శాఖాగ్రంధాలయంలో ఆయన చిత్రపటానికి పలువురు పూలదండలు వేసి ఘనంగా



నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రంధాలయ నిర్వాహకులు పి.సుభాషిణి అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మోహనరావు మాట్లాడుతూ ఆనాటి సమాజంలోని అంటరానితనం, సామాజిక అసమానతలను రూపుమాపుట కొరకు డాక్టర్ అంబేడ్కర్ అలుపెరగని పోరాటం చేశారని ఎర్కొన్నారు. కార్యక్రమంలో గ్రంధాలయ నిర్వాహకురాలు పి.సుభాషిణి, విశ్రాంత ఉపాధ్యాయులు గారపాటి రమేష్, గుగ్గిలం సాయిబాబు, వెలినేని శివయ్య, వెంకటేశ్వర్లు, వీరయ్య, ఆనందరావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాసంలో అమరేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.కోటి 83 లక్షల 74 వేల 220



**అమరావతి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** శ్రీబాల చాముండిగ సమేత శ్రీ అమరేశ్వరస్వామి దేవస్థానం నందు కార్తీక మాసం నెలసరి ఆదాయం రూ.1,83,74,220లు వచ్చిందని ఆలయ ఈవో సునీల్‌కుమార్ గురువారం తెలిపారు. ప్రత్యేక దర్శనాల ద్వారా రూ.52,83,400 లు వచ్చాయన్నారు. కార్తీకమాస అభిషేకాల ద్వారా రూ.17,05,800 లు వచ్చాయన్నారు. కార్తీక మాస పరోక్ష నిత్యాభిషేక పూజ ద్వారా రూ.14,06,160లు వచ్చాయన్నారు. లడ్డూ ప్రసాదం ద్వారా రూ.22,64,400లు వచ్చాయన్నారు. పులిహోర ప్రసాదం ద్వారా రూ.20,310లు, అన్నదానం విరాళం ద్వారా రూ.13,71,304లు, లక్ష బిల్వార్చన ద్వారా రూ.3,51,364లు , ఇతర సేవలు కలిపి రూ.2,61,421లు వచ్చాయన్నారు. హుండీల ద్వారా రూ.57,10,061లు వచ్చాయని మొత్తం ఒక కోటి 83 లక్షల 74,220లు వచ్చాయని ఆలయ అధికారులు వెల్లడించారు.

## మంత్రి లోకేష్ సూచనలతో పలుచోట్ల స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు

**మంగళగిరి,డిసెంబర్ 5,ప్రభాతవార్త :** పట్టణ పరిధిలో తరచూ ప్రమాదాలుచోటుచేసుకుంటున్న



కొన్ని ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏరా ్పటు చేయాలన్న మంత్రి నారా లోకేష్ సూచనలతో బుధవారం రాత్రి మంగళగిరి పరిధిలో గౌతమ బుద్ధారోడ్డు కాళికామాత ఆలయం వద్ద, పెదవడ్లపూడి గ్రామంలో జెడ్పిహెచ్ఎస్ ప్రాంతంలో, ఏపిఎస్పీ క్యాంప్ రోడ్డు శ్రీశైలం నగర్ క్రాస్ వద్ద ఎంటిఎంసి అధికారులు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటుచేశారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలనుంచి వచ్చిన ఫిర్యాదులు, జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని మంత్రి మంగళగిరి ఎమ్మెల్యే, నారా లోకేష్ సూచనల మేరకు స్పీడ్ బ్రేకర్లు ఏరా ్పటు చేయడం జరిగిందని, ఇంకా కొన్ని ప్రమాదాలు జరిగేస్థలాలను గుర్తించామని ఆయా ప్రదేశాల్లో కూడా త్వరలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటుచేయనున్నామని ఎంటిఎంసి అధికారులు తెలిపారు. ప్రజా సమస్యలపై మంత్రి నారా లోకేష్ చూపిస్తున్న చొరవపట్ల మంగళగిరి వాహన దారులు, ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

## హిందూవులపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం

### -బిజేపి రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ

గుంటూరు విద్య, డిసెంబర్ 5, ప్రభాతవార్త : గత కొద్దిరోజులుగా బంగ్లాదేశ్‌లో హిందూవులపై జరుగుతున్న దాడులను యావత్ హిందూ సమాజం హిందూ ఐక్యవేదికగా తీవ్రంగా ఖండిస్తున్నామని బిజేపి రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరి జయప్రకాష్ నారాయణ తెలిపారు. ఇస్కాన్ చిన్మయ కృష్ణదాస్, ఆదిపురుష శ్యామ్ దాస్, రంగానంద్ దాస్‌లను అరెస్టు చేయాటాన్ని తీవ్రమైన చర్యగా భావిస్తున్నామన్నారు. బంగ్లాదేశ్‌లో 175మిలియన్ల ప్రజల్లో సుమారు 8శాతం హిందువులు మైనార్టీలుగా నివశిస్తున్నా ్ని గత కొద్ది రోజుల్లో 50జిల్లాల్లో సుమారు 200 మందిరాలపైన, గుడులపై దాడులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అధ్యక్షుడిగా ఉన్న మహ్మద్ యూనస్ దాడులను ఖండించకపోవడమే కాకుండా ప్రజలందర్ని భయభ్రాంతులకు గురిచేసే విధంగా సందేశాన్ని ఇస్తున్నారని విమర్శించారు. 1971లో బంగ్లాదేశ్‌లో ఆర్థిక ఇబ్బందులు ఉంటే ఇస్కాన్ స్థాపికులైన శీలం ప్రభుదాస్ 2.5మిలియన్ డాలర్లను ఫండ్స్ కలెక్ట్‌చేసి ఇవ్వడమే కాక అక్కడున్న ఎంతోమంది భాదితులకు సేవ చేయించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.

## నేడు అంబేడ్కర్ వర్ధంతి

**చార్య నాగార్జున విశ్వవిద్యాలయం,డిసెంబర్ 5,ప్రభాతవార్త :** వర్సిటీలో భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార ్య జి.సింహాచలం తెలిపారు. సెంటర్ ఫర్ డాక్టర్ అంబేడ్కర్ చైర్ ఆధ్వర్యంలో ఉదయం 10.30గంటలకు వర్ధంతి సభను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సభకు ముఖ్యఅతిధిగా ఇన్‌చార్జ్ విసి ఆచార్య కె.గంగాధరరావు, కీలకోపన్యాసకులుగా అంబేడ్కర్ వాది, రిటైర్డు లెక్చరర్ డాక్టర్ మారు ్ప విన్సెంట్ పాల్, గౌరవాతిధులుగా ఇన్‌చార్జ్ రెక్టార్ ఆచార్య కె.రత్నషీలా మణి, ప్రత్యేక ఆహ ్వానితులుగా వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య ఎం.సురేష్‌కుమార్, ఆచార్య కె.వీరయ్య, ఆచార్య పి.జాన్సన్, ఆచార్య పి.సిద్దయ్య, ఆచార్య ఏ.ప్రమీలరాణి, డాక్టర్ అంబేడ్కర్ చైర్ విభాగాధిపతి ఆచార్య వై.అశోక్‌కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.అబ్రహం లింకన్‌లు హాజరుకానున్నట్లు రిజిస్ట్రార్ పేరొ ్కన్నారు.

## ఎస్సీ వర్గీకరణ క్రిమిలేయర్‌కు వ్యతిరేకంగా చలో అమరావతి

గుంటూరు విద్య, డిసెంబర్ 5, ప్రభాతవార్త : ఎస్సీ వర్గీకరణ క్రిమిలేయర్‌కు వ్యతిరేకంగా హాలో దళిత్ చలో అమరావతి కార్యక్రమానికి సంబంధించి కరపత్రం లాడ్జిసెంటర్‌లోని డాక్టర్ అంబేడ్కర్ విగ్రహం ఎదుట దళిత బహుజన పార్టీ, మాలమహానాడు నేతలు విడుదల చేశారు. ఈ సందర్భంగా దళిత బహుజనపార్టీ జాతీయ అధ్యక్షుడు సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ మాటా ్లడుతూ వర్గీకరణపేరుతో దళిత జాతులను అణచివేయడానికి సామాజిక, రాజకీయ కుట్రలకు కేంద్ర, రాష్ట్ర మనువాద సర్కార్‌లుచేస్తున్న చర్యలకు వ్యతిరేకంగా మాలమహానాడు దళిత బహుజన పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటీల ఆధ్వర్యంలో ఈనెల 19న



చలోఅమరావతి పోరాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కృష్ణస్వరూప్ పిలుపునిచ్చారు. ఈ కరపత్రం విడుదల కార్యక్రమంలో పార్టీ గుంటూరు నగరశాఖ అధ్యక్షులు కలుకూరు నాగార్జున, పార్టీ ఏపి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జి.కె.బాబు, జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి మాదే సుజాత, మాలమహానాడు ఏపి ఎస్.ఎస్.ప్రసన్న కుమార్, పార్టీ యూత్ విభాగం అధ్యక్షులు షేక్ ఖాదర్‌వలీ, పార్టీ మీడియా విభాగం జిల్లా కన్వీనర్ ఎస్.ఆంజనేయకుమార్, పార్ ్ట నాయకులు పి.బుజ్జి యాదవ్, ఎస్.సైదావలీ, వేముల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, డిసెంబర్ 5,ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. పురపాలక సంఘ పరిధిలోని



8,9వార్డుల్లో గురువారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా తొలుత వార్డుల్లో పర్యటించి సమస్యలను తెలుసుకొన్నారు. ఆయా వార్డుల ప్రజలు తమకు మంచినీరు సక్రమంగా అందడంలేదని, విద్యుత్ పోల్స్ అవసరమని, కమ్యూనిటీ హాలు నిర్మాణం చేయాలని ఇంకా అనేక సమస్యలను ఎమ్మెల్యే ధూళిపాళ్ళ దృష్టికి తీసుకొచ్చారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే వార్డుల్లోని సమస్యలను తెలుసుకున్నామని, త్వరలో వాటన్నింటికి పరిష్కారం చూపిస్తామన్నారు. సమస్యలను సత్వరమే పరిష్కరించేవిధంగా చూడాలని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబును ఆదేశించారు. ఈ సందర్భంగా ముప్పాళ్ళ రమేష్‌బాబు మాట్లాడుతూ వార్డుల్లో అవసరమైన వారికి ఇల్లు మంజూరుకు ఇంటింటి సర్వే నిర్వహి స్తున్నామని, సర్వేలో గృహ యజమానులు సిబ్బందికి సహకరించి వివరాలను అందజేయాలన్నారు. ఇంటింటి సర్వే అప్పుడు ఇంటిలో ఎవరైనా లేనట్లయితే సంబంధిత సచివాలయంలో సంప్రదించి వివరాలను అందజేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సూపర్ సిక్స్ పథకాలను అందజేస్తామన్నారు. ప్రతి నిరుపేదకు ఇంటి కలను నెరవేరుస్తా మన్నారు. సమస్యలు తెలుసుకొని పరిష్కరిం చేందుకే వార్డుల్లో పర్యటిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం పాలనను పూర్తిగా విస్మరించిందన్నారు. ఇంటి స్థలం ఉన్నటువంటి వారు ఇంటి నిర్మాణం చేపట్టాలన్నా ఈ ప్రభుత్వం అందుకు తగ్గట్లుగా ఆర్థిక సహాయం చేస్తుందన్నారు. అర్హులందరూ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మొగసాటి శ్రీనివాస్, కూటమి నాయకులు పఠాన్ ఫిరోజ్‌ఖాన్, అహ్మద్‌ఖాన్, తోటకూర నరేష్, షేక్ కరీముల్లా, యన్నం నాయుడు, జాగర్లమూడి సుధీర్, సుఖవాసి సుధీర్‌చంద్, యరసాని శ్రీరామమూర్తి, యరసాని నాగభూషణం, వల్లంశెట్టి శ్రీధర్, ఆరె ప్రసాద్, గురుబాలు, గోవాడ వెంకటకృష్ణారావు, మాదల వెంకటేశ్వరరావు తదితరులున్నారు.

# పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట టౌన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** నరసరావుపేట పట్టణంలో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పర్యటించారు. బరంపేట చెరువు బైపాస్ రోడ్డు, మసీదు తదితర ప్రాంతాలలో పార్టీ నాయకులు, అధికారులతో కలిసి పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. డ్రైన్ల ప్రక్కన ఉన్న గడ్డి, పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని మున్సిపల్ సిబ్బందికి ఆయన



సూచించారు. పారిశుద్ధ్య కార్య క్రమాలు గత కొద్ది రోజులుగా శివసంజీవయ్యకాలనీ, క్రిష్టియన్‌పాలెం తదితర ప్రాంతాలలో కొనసాగుతున్నట్లు తెలిపారు. ఆయా వార్డుల్లో జరుగుతున్న పనులతో పాటు ప్యాచ్ వర్క్‌లు, డ్రైన్ల నిర్మాణాలలో ఎక్కడా నాణ్యతా లోపాలు లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వం క్లీన్ అండ్ గ్రీన్‌గా నిర్వహిస్తున్న పనులకు స్థానిక ప్రజలు తమ సహకారాన్ని అందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జశ్వంత్‌రావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దళిత ప్రజా సంఘాల నిరసన

**గుంటూరు విద్య,డిసెంబర్ 5,ప్రభాతవార్త :** శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ ప్రొఫెసర్ చంగయ్య పై భజరంగ్‌ధళ్ మతోన్మాద కార్యకర్తల దాడిని ఖండిస్తూ స్థానిక లాడ్జి సెంటర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట బుధవారం సాయంత్రం బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వరగాని ఏడుకొండలు ఆధ్వర్యంలో దళిత బహుజన ప్రజా సంఘాలు పెద్దఎత్తున నిరసన వ్యక్తంచేశారు. .ఆచార్య చంగయ్యపై జరిపిన మతోన్మాదుల దాడులను ప్రజాస్వామ్య వాదులు ప్రతిఒక్కరూ ఖండించాలన్నారు.కార్యక్రమంలో బిసి సీనియర్ నాయకులు హైకోర్టు న్యాయవాది వైకే,భగత్‌సింగ్,భీమ్ సేవాదళ్ అధ్యక్షులు నల్లపు నీలాంబరం,ఆంధ్రప్రదేశ్ రజక జనసేన సమితి ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు,ఆర్‌పిఐ ప్రధాన కార్యదర్శి విప్పర్ల ముత్తయ్య,విసికే పార్టీ రా ష్ట్ర మహిళా అధ్యక్షురాలు కైలా జయసుధ,బిఎస్పీ నేత చిరుతనగుండ్ల వాసు,సముద్రాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లిలో తెదేపా సభ్యత్వ నమోదు

**సత్తెనపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** పట్టణంలోని రఘురాంనగర్ ప్రజావేదిక నందు టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలన్నారు. రూ.100లతో పార్టీ



సభ్యత్వం తీసుకుంటే రూ.5 లక్షల వరకు ప్రమాద భీమా లభిస్తుందన్నారు. విద్య, ఉద్యోగ, వైద్య సహాయం అందుతుందన్నారు. దేశంలో ఏ పార్టీ కూడా ఇటువంటి కార్యక్రమం చేయడం లేదని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**లక్ష రూపాయలతో శాశ్విత సభ్యత్వం:** లక్ష రూపాయలతో శాశ్విత సభ్యత్వాన్ని పట్టణానికి చెందిన టిడిపి నాయకులు చౌట శ్రీనివాసరావు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా స్వీకరించారు. తెలుగుదేశంపార్టీ నాయకులు గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమం స్ఫూర్తివంతంగా ఉంటుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు. పార్టీ శ్రేణులకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలియజేశారు.

# నేటి నుంచి గ్రామాలలో గ్రామ రెవిన్యూ సదస్సు



**పెదకూరపాడు, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** మండలంలోని గ్రామాల్లో గ్రామ రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ డానియేల్ గురువారం తెలియజేశారు. రెవిన్యూ పరమైన సమస్యలు ఉంటే అర్జీ రూపంలో మీ గ్రామంలో నిర్వహించే గ్రామ సభల్లో అందించాలని సూచించారు. రెవిన్యూ సదస్సులను వినియోగించుకొని రైతులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తహశీల్దార్ డానియేల్ కోరారు.

# సాంబశివరావుకు నివాళులర్పించిన ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** మండలంలోని లక్కరాజుగార్లపాడు గ్రామానికి చెందిన ఇరపని సాంబశివరావు కనుమూశారు. ఆయన మృతి సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ వారి స్వగృహానికి వెళ్ళి సాంబశివరావు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సాంబశివరావు మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కన్నా వెంట పలువురు టిడిపి నాయకులు, గ్రామ పెద్దలు ఉన్నారు.



# చలమయ్య కళాశాల్లో నైపుణ్య శిక్షణార్థులకు సర్టిఫికేట్లు పంపిణీ

**గుంటూరు విద్య,డిసెంబర్ 5,ప్రభాతవార్త :** స్థానిక సంగడిగుంటలోని గుంటూరు చలమయ్య కరూ ర్రపు వెంకట నారాయణ డిగ్రీ కళాశాల్లో "మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్" వారిచే ఏర్పాటుచేసిన నైపుణ్య శిక్షణను పూర్తిచేసిన వారికి సర్టిఫికేట్లు పంపిణీచేశారు.కార్యక్రమానికి కళాశాల కార్యదర్శి కరూ ర్రపు రామకృష్ణ ప్రభు అధ్యక్షత వహించగా కమిటీ మెంబర్ కర్నూరపు సూర్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కళాశాల కార్యదర్శి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు నైపుణ్యత కలిగియుండటమే రాణిస్తారని, అర్హత కలిగిన ఉద్యోగాలను పొందుతారన్నారు. మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ అంతర్జాతీయ స్థాయిలో 3వేలకుపైగా బ్రాంచీలు కలిగి విద్యార్థుల భవిష్యత్తుకు ఉన్నతంగా తమ కళ్ళపై తాము నిలబడేటట్లుగా తీర్చిదిద్దాలనే ఆశయంతో పని చేస్తుండటం సంతోషించదగినదన్నారు.కమిటీ మెంబర్ సూర్యనారాయణ మాట్లాడుతూ సదాశయంతో పనిచేస్తున్న ఫౌండేషన్ లక్ష్యాలైన ఇంటర్వ్యూ,స్కిల్స్ కమ్యూనికేషన్ స్కిల్స్,వర్క్ ఎథిక్స్ లను నేర్పుతూ భవిష్యత్తులో రాణించాలన్నారు.ఫౌండేషన్ ప్లేస్మెంట్ ఆఫీసర్ పుష్పలత సంస్థ ప్రగతిని వివరించారు.ప్రిన్సిపాల్ మహంకాళి శ్రీనివాసరావు మాట్లాడుతూ లక్ష్యంపై మక్కువ పెంచుకొని ఆ దిశగా కృషిచేస్తే విశ్వశక్తి సైతం విజయానికి తోడవుతుందన్నారు.చివరగా శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్థులకు విచ్చేసిన అతిథులు సర్టిఫికేట్లను పంపిణీచేశారు.



# రాజుపాలెం మండలంలో తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు

**రాజుపాలెం, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** రాజుపాలెం మండలంలో తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.100లతో పార్టీ సభ్యత్వం తీసుకుంటే రూ.5 లక్షల వరకు ప్రమాద భీమా లభిస్తుందన్నారు. విద్య, ఉద్యోగ, వైద్య సహాయం అందుతుందన్నారు. పార్టీ కోసం ముందుకు వచ్చేవారికి ఖచ్చితంగా అండగా నిలుస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా పార్టీ అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు, జనసేన పార్టీ అధ్యక్షులు తోట నరసయ్య, ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు, కోట జోసెఫ్, అంచుల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి పగడాల శ్రీనివాసరావు, పులిబంద్ల సాంబశివ, చౌక్కా శ్రీనివాసరావు, చౌక్కా గాలయ్య, వాన వెంకటేశ్వర్లు, రాఘవ యాదవ్, గుర్రాల జగన్‌మోహన్‌రావు, కనపుల నరసింహారావు, పసుపులేటి వెంకటేశ్వర్లు, అల్లాభక్షు, వాసు, తమటం వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



# విజ్ఞాన్స్‌తో థెరల్లైన్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ మధ్య ఒప్పందం

**పొన్నూరు, డిసెంబర్ 5,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీతో హైదరాబాద్‌లోని థెరల్లైన్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని



బుధవారం యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో థెరల్లైన్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్ యలమంచిలి శ్రీనివాసరావుతో యూనివర్సిటీ డీన్ పీసీఎఫ్ డాక్టర్ దిరిశాల విజయరాము అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారని తెలిపారు. వర్సిటీ వీసి నాగభూషణ్ మాట్లాడుతూ ఈ అవగాహనా ఒప్పందం వల్ల ఎం.ఫార్మసీ చదివే ఇద్దరు విద్యార్థులకు నెలకు రూ.10వేలు చొప్పున రెండు సంవత్సరాలు అందిస్తామన్నారు. ఇలా 2024-25విద్యా సంవత్సరం నుంచి 2029-30 విద్యా సంవత్సరం అంటే ఐదు బ్యాచ్‌ల విద్యార్థులకు స్కాలర్‌షిప్స్‌ను అందజేస్తామన్నారు. అంతకాకుండా ఫ్యాకల్టీ ఎక్స్ చేంజ్ ప్రోగ్రామ్, ఉమ్మడిగా పరిశోధనలు, ఫ్యాకల్టీ ట్రైనింగ్ ప్రోగ్రామ్, అకడమిక్ ట్రైనింగ్ ప్రోగ్రామ్, టెక్నికల్ అసిస్టెన్స్ చేయడంతోపాటు డెవలప్‌మెంట్ ప్రాజెక్టులను సంయుక్తంగా చేయనున్నామన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకుల్లో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించ డానికి ఉమ్మడి శిక్షణ కార్యక్రమాలు, వర్క్ షాపులు, సెమినార్‌లు, ఇండస్ట్రీ అకాడెమియా ఇంటరాక్షన్స్‌ను నిర్వహిస్తామన్నారు. వీటితోపాటు విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశాలను అందించడం, ప్రాక్టికల్ ఇండస్ట్రీ అనుభవాన్ని అందించడంతో పాటు వృత్తిపరమైన వృద్ధిని పెంపొందిస్తామన్నారు. ప్రస్తుతం పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్ళను పరిష్కరించడం, వాటికి వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో ఉమ్మడిగా కృషి చేస్తామన్నారు. థెరల్లైన్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో మేనేజింగ్ డైరెక్టర్ యలమంచిలి శ్రీనివాసరావు మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీలో అవగాహనా ఒప్పందం కుదుర్చుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అధ్యాపకులను, విద్యార్థులను సరికొత్త టెక్నాలజీల వైపు ప్రోత్సహించడంతో పాటు వారికి ఆయా రంగాలలో తర్ఫీదునివ్వడమే ఈ ఒప్పందం యొక్క లక్ష్యమన్నారు. వీసితోపాటు ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు దామర్ల శివరామకృష్ణ

**మంగళగిరి,డిసెంబర్ 5,ప్రభాతవార్త :** సమాజంలో ఎంతోమంది పుడుతుంటారు పోతుంటారు కానీ మనిషిగా తన జన్మ సార్థకత చేసుకొని ఆదర్శంగా జీవించేవారు కొందరుంటారని అందులో దామర్ల శివరామకృష్ణ అందుకు ఉదాహరణ అని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య అన్నారు.మంగళగిరి ప్రముఖులు,సేవాతత్పరులు,పద్మశాలి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కమిటీ సభ్యులు,దామర్ల శివరామకృష్ణ దశదిన కార్యక్రమం సందర్భంగా మంగళగిరి చినకాకాని వై జంక్షన్ లక్ష్మీ ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని శివరామకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.పద్మశాలి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కమిటీ అధ్యక్షులు స్వర్గం పుల్లారావు,ప్రధాన కార్యదర్శి వెన్నకోట వెంకటేశ్వర్లు (కన్నా మాస్టారు) తెలుగుదేశం పార్టీ బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు,సత్యకృపాల్ డాంగే తదితరులు పాల్గొన్నారు.



# సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** సెమీ క్రిస్మస్ వేడుకల్లో గురువారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. మండలంలోని లక్కరాజుగార్లపాడు గ్రామంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ఆయన హాజరై కేక్ కటచేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన క్రైస్తవులకు సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలను తెలియజేశారు. క్రిస్మస్ పండుగ ప్రధాన్యతను తెలియజేశారు. ఏసుక్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్ధనలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్నా వెంట పలువురు పార్టీ నాయకులు, పాస్టర్లు ఉన్నారు.



# ఎంఈవో రవిచంద్రకు వినతిపత్రం అందజేత

**నూజెండ్ల,డిసెంబర్5,ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని



కోరుతూ మండల విద్యాశాఖా ధికారి ఎన్. రవిచంద్రకు మండల యూటిఎఫ్ అధ్యక్షులు డి. కోటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు. ఒత్తిడికి గురి చేస్తున్న యాప్‌లను తగ్గించాలని, సంక్రాంతి సెలవులను కుదించడం, ఆదివారాలు పని దినాలుగా మార్చడం, 10శాతం సెలవుల పేరుతో ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేయడం వంటి సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రంలో ప్రస్తావించారు. కార్యక్రమంలో యూటిఎఫ్ నాయకులు సిహెచ్ మల్లికార్జునరావు, డి అచ్యుత్‌కుమార్, శ్రీనివాసరావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వంతెన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

## -ఆర్‌అండ్‌బి ఈఈ విశ్వనాథరెడ్డి

**పొన్నూరు, డిసెంబర్ 5,ప్రభాతవార్త:** చేబ్రోలు కొమ్మమూరు కెనాల్‌పై నూతనంగా నిర్మాణం చేస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను గురువారం ఆర్‌అండ్‌బి ఈఈ విశ్వనాథరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులను పరిశీలించిన ఆయన సిబ్బందికి, స్థానిక అధికారులకు సూచనలు చేశారు.



బ్రిడ్జి నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించి సాధ్యమైనంత త్వరగా నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు. నిర్మాణ కాంట్రాక్ట్ పొందిన కంపెనీ ఇంజనీర్లకు పలు సలహాలు, సూచనలు చేశారు. బ్రిడ్జి నిర్మాణానికి పిల్లర్స్ లోతు ఎంత..? నాణ్యత పరిస్థితులను ఆయన పరిశీలించారు. ఈఈ వెంట డిఈ రాజేంద్రనాయుడు, జెఇ శ్రీనివాసరావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రభాకరరావు ఉన్నారు.

# ప్రజల ఆస్తులకు కూటమి ప్రభుత్వం రక్షణ కల్పిస్తుంది : కొమ్మాలపాటి

**రొంపిచర్ల, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** ప్రజల ఆస్తులకు కూటమి ప్రభుత్వం రక్షణ కల్పిస్తుందని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ అరబిందో అధీనంలో ఉన్న పోర్ట్ ఆస్తులను ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుంటుందన్నారు. కాకినాడ పోర్ట్, కాకినాడ సెజ్ వాటాదారులైన కె.వి.రావు, జి.ఎం.ఆర్.ల మెడపై కత్తి పెట్టి రూ.6 వేల కోట్ల ఆస్తులను విజయసాయిరెడ్డి కుటుంబసభ్యులు రాయించుకున్నారన్నారు. ముంబాయికి చెందిన ఆడిట్ సంస్థ ద్వారా



ఆడిట్ రాయించి ప్రభుత్వానికి రూ.1000 కోటుల బకాయి పడ్డారని, పోర్టులను తమకు అప్పగించకుంటే కుటుంబం మొత్తం జైలుపాలు అవుతుందని బెదిరించారని కొమ్మాలపాటి శ్రీధర్ ఆరోపించారు. గత ఐదేళ్ళ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడ్డారన్నారు. సిఐడి విచారణ త్వరగా పూర్తిచేసి నిందితులకు శిక్ష పడేలా చేయాలని కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు.

# ఎరువుల దుకాణంపై కేసు నమోదు

**నూజెండ్ల,డిసెంబర్5,ప్రభాతవార్త:**మండలంలోని మూర్తిజా పురం గ్రామంలోని హరిణి ఫెర్టిలైజర్స్ షాపుపై రీజనల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు చేశారు. పురుగుమందులు, ఎరువల ఇన్వాయిసులను, రిజిస్టర్లను, లైసెన్స్‌లను పరిశీలించగా సరైన పత్రాలు చూపని కారణంగా రూ. 6.83లక్షలు విలువ గల ఎరువులను సీజ్ చేసి 6ఏ కేసు నమోదు చేశారు. తనిఖీల్లో అధికారులు పి. శివాజీ, ఏవో ఆదినారాయణ, వ్యవసాయాధికారులు, మండల వ్యవసాయాధికారి సుగుణాబేగం పాల్గొన్నారు.



# 7న జరిగే మెగా సమావేశాన్ని విజయంతం చేయాలి

## -మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరెడ్డి

**పొన్నూరు, డిసెంబర్ 5,ప్రభాతవార్త:** ఈ నెల ఏడవ తేదీన ప్రభుత్వ పాఠశాలల్లో జరిగే తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల మెగా సమావేశాన్ని విజయంతం చేయాలని మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి కోరారు. మండలంలోని 87ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని విధిగా నిర్వహించాలన్నారు. సమావేశంలో ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, దాతలు, పూర్వ విద్యార్థులు అధికారులు కార్యక్రమంలో హాజరయ్యేవిధంగా చూడాలన్నారు. విద్యార్థి యొక్క ప్రగతి, వ్యక్తిగత ఆరోగ్య అంశాలతో కూడిన విద్యార్థి యొక్క సంపూర్ణ మూర్తిమత్వము తెలియజేసే హోలిస్టిక్ ప్రోగ్రెస్ రిపోర్టును పంపిణీ చేసి విద్యార్థుల ప్రగతి క్రమశిక్షణ తదితర విషయాలను తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వ్యక్తిగతముగా చర్చించాలన్నారు. సమావేశంలో పాఠశాల మౌలిక వసతులు, విద్యా వికాసం తదితర సమస్యలపై చర్చించి సలహాలు తీసుకోవాలన్నారు. పూర్వ విద్యార్థులను ఆహ్వానించి వారి విజయ గాథలను విద్యార్థులకు వినిపించాలన్నారు. విద్యార్థుల తల్లులకు రంగోలి పోటీలను, తండ్రులకు టగ్ ఆఫ్ వార్ నిర్వహించి బహువతులను అందజేయాలన్నారు. కార్యక్రమంలో 9గంటలకు ప్రారంభించాలన్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనముతో(సహపంక్తి భోజనము)తో ముగుస్తుందన్నారు. ప్రొటోకాల్ ప్రకారము ప్రజాప్రతినిధులను, దాతలను, పూర్వ విద్యార్థుల ను అధికారులను తప్పకుండా ఆహ్వానించి, రాజకీయాలకు అతీతంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఒక పండుగలా నిర్వహించాలన్నారు.

# గీతాంజలి స్కూల్ నందు ప్లాంటేషన్ డ్రైవ్

**వినుకొండ,డిసెంబర్5,ప్రభాతవార్త:** స్థానిక గీతాంజలి స్కూల్ నందు ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు మొక్కలు చేతబూని పురవీధుల్లో ప్రదర్శన చేశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి. కృష్ణవేణి, కరస్పాండెంట్ కిషోర్, డైరెక్టర్ శేషగిరిరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఇస్సపాలెం మహంకాళి అమ్మవారి ఆలయంలో హుండీ లెక్కింపులు

**నరసరావుపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న



శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానంలో గురువారం హుండీ లెక్కింపులను నిర్వహించారు. ఆలయ ఈవో నలబోతు మాధవిదేవి వివరాలను తెలియజేశారు. అమ్మవారి దేవస్థానంలో నాలుగు నెలలకు గాను హుండీలను తెరిచి లెక్కింపును నిర్వహించామన్నారు. దేవాదాయ ధర్మాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ మంజూష హుండీ లెక్కింపులను పర్యవేక్షించారు. మొత్తం రూ.8,13, 981లను భక్తులు అమ్మవారికి కానుకల రూపంలో సమర్పించారని ఆలయ ఈవో మాధవిదేవి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయదుర్గ సేవా సమితి సభ్యులు, ఆలయ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మెదడు, నరముల ఆరోగ్య సమస్యలకు మ్యాక్సికేర్‌లో ఉత్తమ వైద్య చికిత్సలు

**నరసరావుపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** మెదడు, నరముల ఆరోగ్య సమస్యలకు మ్యాక్సి కేర్‌లో ఉత్తమ వైద్య చికిత్సలు అందిస్తున్నట్లు డాక్టర్ ఎస్.లక్ష్మిమానస గురువారం తెలియజేశారు. స్థానిక వైద్యశాలలో డాక్టర్ మానస మాట్లాడుతూ మెదడు, నరాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే తక్షణమే మ్యాక్సి కేర్ సాయి తిరుమల సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌ను సంప్రదించాలన్నారు. మెడనొప్పి, మెడ వాపును నిర్లక్ష్యం చేయవద్దన్నారు. పక్షవాతం, స్ట్రోక్ వంటి వాటికి తక్షణ వైద్యసేవలు మంచి ఫలితాన్ని ఇస్తాయన్నారు. చేతులు, కాళ్ళు తిమ్మిర్లు,



అరికాళ్ళలో మంటలు, వెన్నునొప్పి, మెదడువాపు, నిద్రలేమితనం వంటి ఇబ్బందులకు అత్యాధునిక వైద్యసేవలను అందిస్తున్నామని పేర్కొన్నారు. వైద్యసేవలకు సంబంధించి ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీతో పాటు అన్ని ప్రముఖ ఇన్సూరెన్స్‌ల ద్వారా క్యాష్‌లెస్ వైద్యసేవలు అందించడం జరుగుతుందని డాక్టర్ ఎస్.లక్ష్మిమానస తెలియజేశారు.

# నేటి నుండి రెవిన్యూ సదస్సులు : తహశీల్దార్ నెహ్రుబాబు

**అమృతలూరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** మండలంలోని వివిధ గ్రామాల్లో రెవిన్యూ



సదస్సులు 06.12.2024 నుండి 8.1.2025 వరకు నిర్వహించడం జరుగుతుందని తహశీల్దార్ కె.నెహ్రుబాబు తెలిపారు. ఈ నెల 6వ తేది తురుమెళ్ళ, కోరుతాడిపర్రు గ్రామాల్లో, 10న మూల్పూరులో, 12న పాంచాళవరంలో, 17న కూచిపూడిలో, 19న మోపర్రులో, 21న ప్యాపర్రులో, 26న ఇంటూరులో, 28న గోవాడలో, 02-01.2025న అమృతలూరులో, జనవరి 4న పెదపూడి, 5న యడవూరు, 7న యలవర్రు, 8న బోడపాడు గ్రామాల సచివాలయాల్లో ఉదయం 9గంటలకు రెవిన్యూ సదస్సు ప్రారంభించడం జరుగుతుందని తహశీల్దార్ నెహ్రుబాబు తెలిపారు. రెవిన్యూ సదస్సుల్లో భూ సమస్యలు, సర్టిఫికెట్స్‌కు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని చెప్పారు. సదస్సు జరిగిన తరువాత గ్రామాల్లో రెవిన్యూ సిబ్బంది ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహిస్తారని, వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి 48రోజుల్లో పరిష్కరించడం జరుగుతుందని తహశీల్దార్ తెలిపారు. ఆయా గ్రామాల్లో జరిగే రెవిన్యూ సదస్సులకు సంబంధిత అధికారులు, గ్రామస్తులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంతో ఎంతో మేలు : నాగోతు శౌరయ్య

**నకరికల్లు, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంతో ఎంతో మేలు సమకూరుతుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. విద్యా వ్యవస్థలో గొప్ప మార్పును ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకువస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇంటర్



విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని తొలగించారని గుర్తు చేశారు. పేద విద్యార్థుల చదువులకు ఊతమిచ్చేలా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలియజేశారు. పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఉన్నతాధికారులతో మానవనరులశాఖామంత్రి నారా లోకేష్ ఇప్పటికే సమీక్ష నిర్వహించారని తెలియజేశారు. పేద విద్యార్థుల్లో డ్రాపౌట్స్‌ను తగ్గించేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో హాజరుశాతం పెంచడమే లక్ష్యంగా కార్యక్రమం జరుగుతుందన్నారు. విద్యా ప్రమాణాల పెరుగుదలకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య తెలియజేశారు.

# నిప్స్ స్పోర్ట్స్ ఫియస్టా - 2024లో హిందూ ఫార్మసీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**గుంటూరు విద్య,డిసెంబర్ 5,ప్రభాతవార్త :** నరసరావుపేట ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీలో నవంబర్ 27,28,29తేదీల్లో నిర్వహించిన స్టేట్ లెవల్ స్పోర్ట్స్ మీట్ లో హిందూ ఫార్మసీ కళాశాల విద్యార్థులు పాల్గొని వాలిబాల్,త్రోబాల్ పోటీల్లో ద్వితీయ స్థానం పొందారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు.పోటీలకు రాష్ట్రంలోని 18ఫార్మసీ కళాశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు.వారిలో ద్వితీయ స్థానం పొందిన సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు,వారిని పర్యవేక్షించిన కళాశాల పిజికల్ డైరెక్టర్ లెఫ్టినెంట్ సిహెచ్ అజిత్‌బాబు కు కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు,కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ప్రత్యూష,డాక్టర్ పి.సీతారామయ్య అభినందనలు తెలిపారు.

# అక్రమ వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి : ప్రజా సంఘాలు

**నకరికల్లు, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** అక్రమ వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని గురువారం డిఎస్పీ కె.నాగేశ్వరరావుకు ప్రజా సంఘాలు నాయకులు, బాధితులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో న్యాయవాది యశ్వంత్ మాట్లాడుతూ వడ్డీ వ్యాపారులైన నాయుడుబాబు, చల్లా శ్రీనివాసరావులు అధిక వడ్డీలు వసూలు చేస్తూ అమాయక ప్రజలను దోచుకుంటున్నారన్నారు. డాక్యుమెంట్లు, ఖాళీ నోట్లు, బ్యాంక్ చెక్కులపై సంతకాలు చేయించుకుంటున్నారని తెలిపారు. సొంత బంధువులు అని కూడా చూడకుండా స్థలాలు, ఇళ్ళు కాజేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మస్తాన్‌వలి, చిన్న, థామస్, రామకృష్ణ, బాధితులు పద్మ, ప్రభావతి, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# నేడు సామాజిక తనిఖీపై ప్రజావేదిక

**పెదకూరపాడు, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా పెదకూరపాడు మండలంలోని 20 గ్రామ పంచాయితీల్లో సామాజిక తనిఖీలు నిర్వహించనున్నారని ఏపీవో కోటేశ్వరరావు తెలిపారు. డిసెంబర్ 1వతేదీ నుండి 31 వరకు జరిగిన పనులపై సామాజిక తనిఖీ చేపట్టారని తెలిపారు. నవంబర్ 25 నుండి డిసెంబర్ 6 వరకు గ్రామాల్లో తనిఖీలు నిర్వహిస్తారన్నారు. 6వతేదీన మండల అభివృద్ధి కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ప్రజావేదిక జరుగుతుందని ఏపిఓ కోటేశ్వరరావు తెలియజేశారు.

# పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

-ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, డిసెంబర్ 5,ప్రభాతవార్త:** ప్రభుత్వ వైద్యశాలల్లో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ వైద్యులను ఆదేశించారు. నిడుబ్రోలు ప్రభుత్వాసుపత్రిలో గురువారం కెనరా బ్యాంకు వారు అందించిన సుమారు రూ.11లక్షల విలువ గల



ఎక్విప్‌మెంట్‌ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. కెన్‌ఫిన్ కార్ప్ సహకారంతో వైద్యశాలను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. త్వరలో ప్రభుత్వం వైద్యశాలలకు కమిటీలను నియమించనుందని చెప్పారు. హృద్రోగులకు ఖరీదైన ఇంజక్షన్‌లు ప్రభుత్వ ఆసుపత్రిలలో లభ్యమవుతున్నాయన్నారు. ప్రభుత్వ వైద్యశాలలలో అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. అనారోగ్యంగా ఉన్నవారు ఆర్‌ఎంపిలను సంప్రదించకుండా ప్రభుత్వ వైద్యశాలలకు వచ్చి మెరుగైన వైద్య సేవలను పొందాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహించేవారిని సహించబోమని హెచ్చరించారు. కెన్‌ఫిన్‌కార్ప్ నిడుబ్రోలు ఆసుపత్రికి రూ.11లక్షలు విలువ చేసే ఎక్విప్‌మెంట్‌ను అందించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో కెనరాబ్యాంకు సిబ్బంది, మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళరమేష్‌బాబు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మొగసాటి శ్రీనివాస్, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వాసుపత్రి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుల్లో స్వల్ప మార్పులు


-తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్



**పొన్నూరు, డిసెంబర్ 5,ప్రభాతవార్త:** భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ కోరారు. ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు షెడ్యూల్‌లో కొంత మార్పు చేశామని, ఈ మార్పును ప్రజలు గుర్తించాలన్నారు. 6వ తేదీ నుంచి జనవరి 8వ తేదీ వరకు జరిగే ఈ సదస్సుల్లో రైతులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ప్రతి రోజు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అధికారులు సంబంధిత సచివాలయంలో ఉండి సమస్యలను పరిష్కరిస్తారని చెప్పారు. 6వ తేదీన మామిళ్ళపల్లి, 10న ఆరెమండ, 11న మునిపల్లె, 12న వెల్లలూరు, 13న బ్రాహ్మణకోడూరు, 17న ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు జూపూడి, 18న మన్నవ, 19న ఉదయం దొప్పలపూడి, 20న వల్లభరావుపాలెం, 21న ఉప్పరపాలెం, 24న పొన్నూరు, 26న చింతలపూడి, 27న నండూరు, 28న ములుకుదురు, 31న వడ్డిముక్కల మధ్యాహ్నం 2గంటల వరకు, జనవరి 2న మధ్యాహ్నం 2గంటల వరకు జడవల్లి, 3న నిడుబ్రోలు, 4న కొండముది, 7న దండమూడి మధ్యాహ్నం 2గంటల వరకు, 8న పచ్చలతాడిపర్రు మధ్యాహ్నం 2గంటల వరకు సదస్సులకు సంబంధించిన గ్రామ సభలు జరుగుతాయన్నారు. సదస్సులు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించాలని తహశీల్దార్ ఆదేశించారు.

# బాపూజి వృద్ధాశ్రమంలో శానం నరేంద్రనాథ్ తృతీయ వర్ధంతి సందర్భంగా అన్నదానం

**చిలకలూరిపేటటౌన్,డిసెంబర్5,ప్రభాతవార్త:** పట్టణంలోని జాగుపాలెంకు చెందిన శానం నరేంద్రనాథ్ తృతీయ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం పట్టణంలోని చీరాల రోడ్‌లో గల బాపూజి



వృద్ధాశ్రమంలో నరేంద్రనాథ్ మిత్రబృందం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తోట మల్లిఖార్జునరావు, ఉమ్మడి గుంటూరు జిల్లా బ్లూ క్రాస్ మెంబర్ సురేష్, కఠారి సుధాకర్, కుమార్, అన్నపరెడ్డి నాగేశ్వరరావు, ప్రగడా రాజశేఖర్, సిహెచ్ కిషోర్, కాసా భార్గవ్ మరియు జాగుపాలెం యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# సాతులూరు గ్రామంలో నేడు రెవెన్యూ సదస్సు

- తెదేపా నాదెండ్ల మండల అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ


**నాదెండ్ల,డిసెంబర్5,ప్రభాతవార్త:** మండలంలోని సాతులూరు గ్రామ సచివాలయంలో నేడు గ్రామ రెవెన్యూ సదస్సు జరుగుతుందని టిడిపి నాదెండ్ల మండల అధ్యక్షుడు బండారుపల్లి సత్కనారాయణ తెలిపారు. గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ రెవెన్యూ సదస్సు సచివాలయంలో ఉదయం 9గంటలకు ప్రారంభమవుతుందని, ఈ సదస్సులలో భూములకు సంబందించిన అన్ని సమస్యలను పరిష్కరించాలనే ప్రాధమిక లక్ష్యంతో ఈనెల5వ తేదినుండి 31 వతేదిరకు సదస్సులు నిర్వహిస్తారని ఆయన తెలిపారు.. రెవెన్యూ సంబందిత అంశములైన మ్యూటేషన్, ఎల్ఈసి కార్డుల మంజూరు, భూతగాదాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణ, మరియు సెక్షన్ 22ఎ తారుమారు వంటి అంశములపై విచారణ చేసి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.ఈ రెవెన్యూ సదస్సులకు తహసిల్దార్, మండల సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ రెవెన్యూ సహాయకులు, ఇన్‌స్పెక్టర్ దేవాదాయధర్మాదాయశాఖ,ఇన్‌స్పెక్టర్ వక్ఫ్ బోర్డు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు పాల్గొంటారన్నారు. ప్రతి మండలానికి డిప్యూటి కలెక్టర్ పర్యవేక్షణాధికారిగా ఉంటారని, గ్రామ సభల ద్వారా భూ సమస్యలు 45 రోజులలో పరిష్కరిస్తారని సత్యనారాయణ తెలిపారు. ఈ సమావేశంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాచర్ల మండలంలో నేటి నుండి గ్రామసభలు

**మాచర్ల, డిసెంబరు 5 ప్రభాతవార్త:** మాచర్ల మండలంలో నేటి నుంచి గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఇన్‌ఛార్జి తహశీల్దారు బత్తుల వాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఈ గ్రామసభలు దోహదపడతాయన్నారు. మండల పరిధిలోని గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు గ్రామసభలు జరుగుతాయన్నారు. శుక్రవారం గన్నవరం, కంభంపాడు గ్రామ సచివాలయాల్లో గ్రామసభలు జరుగుతాయన్నారు. గ్రామసభల్లో తహశీల్దారుతోపాటు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారి, మండల సర్వేయర్, అవసరమైన చోట్ల దేవాదాయ శాఖ, వక్ఫ్‌బోర్డు ప్రతినిధి, రిజిస్ట్రేషన్ శాఖ ప్రతినిధులు, అటవీశాఖ ప్రతినిధులు హాజరవుతారన్నారు. 6వ తేదీన గన్నవరం, 7న కంభంపాడు, 10న ముత్యాలంపాడు, 11న రాయవరం, 12న అమ్మానిజమ్మలమడక, 13న కొత్తపల్లి, 17న భైరవునిపాడు, 18న కొప్పునూరు, 19న లచ్చమ్మబావి, 20న నాగులవరం, 21న విజయపురిసౌత్, 24న చింతలతండా, 26న పశువేముల, 27న కొత్తూరు, 28న ఏకోనాంపేట, 31న తాళ్లపల్లి, జనవరి 2న మాచర్ల మున్సిపల్ కార్యాలయంలో గ్రామసభలు జరుగుతాయన్నారు. ఆయా గ్రామాల అధికారులు సభల ఏర్పాట్లను పర్యవేక్షించాలన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణం పట్ల కాలనీ వాసులు హర్షం

తెనాలి, డిసెంబర్ 5 (ప్రభాతవార్త) : స్థానిక ఆర్‌ఆర్ నగర్‌లో సుదీర్ఘ కాలంగా నిర్మాణానికి నోచుకోని, సిసి రోడ్ నిర్మాణం విషయంలో మంత్రి నాదెండ్ల మనోహర్ చొరవ చూపడం పట్ల ప్రజలు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు గురువారం



మంత్రి మనోహర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి తమ హర్షం వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా సరైన రోడ్డు లేక అవస్థలు పడుతున్న కాలనీ వాసులకు మంత్రి మనోహర్ ఆదేశాల మేరకు రోడ్డు నిర్మాణం కావడం సంతోషకరమన్నారు. ఎన్నికల సమయంలో ప్రచారానికి వచ్చినప్పుడు మనోహర్ దృష్టికి కాలనీ వాసులు రోడ్డు సమస్య తెలుపగా, అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యను పరిష్కరించే విధంగా హామీ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఇచ్చిన హామీ మేరకు మంత్రి మనోహర్ రోడ్డు సమస్యను పరిష్కరించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో పలువురు కాలనీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

-ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల, డిసెంబరు 5 ప్రభాతవార్త:** నియోజక వర్గ పరిధిలో దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి



బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం అబ్దుల్‌కలాం సేవా సమితి ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పట్టణంలోని బీఎస్సార్ ఫంక్షన్ హాలులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందంరెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు రూ.3 వేల నుంచి రూ.6 వేలకు పెంచడం చంద్రబాబు గొప్పతనమన్నారు. దివ్యాంగుల సమస్యల గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరలో ఒక మంచి కార్యక్రమాన్ని తీసుకురాబోతున్నారన్నారు. దివ్యాంగులకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న షేక్ పాషావలిని అభినందించారు. ఈ సందర్భంగా త్యాగరాజ సంగీత కళాశాల ఉపాధ్యాయులు చిన్న లాలూ సాహెబ్ ప్రార్థనాగీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, తెదేపా సీనియర్ నాయకులు యనుముల కేశవరెడ్డి, పలనాడు ప్రతిభ, వికాస్ కళాశాలల డైరెక్టర్ పటాన్ నాగూర్‌వలి, మాచర్ల పట్టణ తెదేపా అధ్యక్షుడు దుర్గారావు తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు హెల్త్‌కార్డులు అందజేశారు. పేద వికలాంగులకు ప్రతి జూనియర్ కళాశాల విద్యార్థులు సేకరించిన బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం నాయకులు బాషా, చాకలి ఐలమ్మ సేవా సమితి అధ్యక్షులు మన్నెం పాండురంగారావు, జనసేన నాయకులు రామకృష్ణ, దాతలు వేముల శ్రీనివాసరావు, ఆవుల వెంకటేశ్వర్లు, దివ్యాంగుల నాయకులు అంజిబాబు, శివశంకర్, మను, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్

**నరసరావుపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు గురువారం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ కోన శశిధర్ ఈ సందర్భంగా మాట్లాడారు. పల్నాడు జిల్లాలో ఈ నెల 7వతేదీ నుండి నిర్వహించనున్న మెగా పేరెంట్స్



టీచర్స్ మీటింగ్‌లపై ఈ సందర్భంగా కలెక్టర్ అరుణ్‌బాబు తమ వైపుగా సలహాలు, సూచనలు చేశారు. పల్నాడు జిల్లాలో చేసిన ఏర్పాట్ల గురించి వివరించారు. జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ, జేసి సూరజ్‌గనోరే కార్యక్రమంలో పాల్గొన్నారు.

**వ్యవసాయ సిబ్బంది గ్రామాలకు వెళ్ళాలి :** వ్యవసాయ సిబ్బంది గ్రామాలకు వెళ్ళి రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశాలిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొన్నారు. ధాన్యం కొనుగోలు కార్యక్రమాలు రైతుల కోసం జరుగుతున్నట్లు తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని దళారులకు విక్రయించవద్దన్నారు. తక్కువ ధరకు అమ్ముకొని నష్టపోవద్దన్నారు. రైతులు ధాన్యం విక్రయాలకు సంబంధించి వచ్చిన ఇబ్బందులను కలెక్టర్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ నెంబర్ 8897798430 కు తెలియజేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సూచించారు.

# నేటి నుండి రెవెన్యూ గ్రామసభలు



**దుర్గి, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** దుర్గి మండలంలో శుక్రవారం నుంచి రెవెన్యూ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దారు ఫణీంద్రకుమార్ తెలిపారు. 6వ తేదీ శుక్రవారం అడిగొప్పల గ్రామంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు గ్రామసభలు జరుగుతాయన్నారు. 7వ తేదీన నిదానంపాడు పంచాయితీ కార్యాలయంలో, 10వ తేదీన ఓబులేశునిపల్లె గ్రామ సచివాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సభలు జరుగుతాయన్నారు. 12వ తేదీన దుర్గి పంచాయితీ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, 17వ తేదీ జంగమహేశ్వరపాడు పంచాయితీ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, 19వ తేదీ కోలగొట్ల గ్రామ సచివాలయంలో, 21వ తేదీ కాకిరాల పంచాయితీ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, 24వ తేదీ ముటుకూరు గ్రామ సచివాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 5 గంటల వరకు, 26వ తేదీ ముటుకూరు గ్రామ సచివాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, 27వ తేదీ నెహ్రూనగర్‌తండా పంచాయితీ కార్యాలయంలో, 28వ తేదీ పోలేపల్లి గ్రామ సచివాలయంలో, 31వ తేదీ తేరాల పంచాయితీ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సభలు జరగనున్నాయి. జనవరి 2వ తేదీ ఆత్మకూరు గ్రామ సచివాలయంలో, 3వ తేదీన ధర్మవరం గ్రామ సచివాలయంలో,4వ తేదీ శ్యామరాజుపురం పంచాయితీ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రెవెన్యూ సదస్సులు జరుగుతాయన్నారు. ఈ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారం జరుగుతుందని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు ఫణీంద్రకుమార్ తెలిపారు.

# కోర్టు ఉత్తర్వులతో విధుల్లోకి చేరిన విఓఏలు


**దుర్గి, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** కోర్టు ఉత్తర్వులతో విఓఏలు గురువారం విధుల్లోకి చేరారు. దుర్గి వెలుగు కార్యాలయంలో



విఓఏలుగా పనిచేస్తున్న ఓబులేశునిపల్లెకు చెందిన మిరియాల కవిత, సిహెచ్ ఆదిలక్ష్మి, కంచరకుంటకు చెందిన కోటా పృధ్వీ రాజుకుమార్, ముటుకూరుకు చెందిన పేరుపోగు నాగమణినిలను గత కొంత కాలం నుంచి విధులను నుంచి తప్పించారు. వారు తమను విధుల నుంచి తప్పించటం న్యాయం కాదని, న్యాయం కోసం హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు వీరికి అనుకూలంగా తీర్పునిస్తూ ఉత్తర్వులు అందాయి. ఈ మేరకు కోర్టు ఉత్తర్వులను సిసిలకు అందచేసి విధుల్లోకి చేరారు.

# కెఎస్‌ఆర్ షాపింగ్ మాల్ ప్రారంభించిన మాజీ మంత్రి ఆలపాటి


తెనాలి, డిసెంబర్ 5 (ప్రభాతవార్త) : స్థానిక బోసురోడ్డులోని నూతనంగా ఏర్పాటైన కెయస్‌ఆర్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోగినేని ఉమ, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, పలువురు పట్టణ ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరై షాపింగ్ మాల్ యాజమాన్యానికి అభినందనలు



తెలిపారు. షాపింగ్ మాల్ యాజమాన్యం దినేష్‌జైన్, రాకేష్‌జైన్ కుటుంబ సభ్యులు అతిథులకు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలో వస్త్ర వ్యాపారం అంటే ముందుగా గుర్తుకు వచ్చేది ఐదు దశాబ్దాల అనుభవం కలిగిన కేసర్ షోరూమ్ అని దినేష్‌జైన్, రాకేష్‌జైన్‌ల ఆధ్వర్యంలో బారీ షాపింగ్ మాల్ ప్రజలకు అందుబాటులోకి రావడం శుభపరిణామం అన్నారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోగినేని ఉమ మాట్లాడుతూ వస్త్ర వ్యాపార రంగంలో పట్టణానికి వన్నెతెచ్చిన కేసర్ షోరూం నూతన షాపింగ్ మాల్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మహ్మద్ ఖుద్దూస్, తోటకూర వెంకట రమణరావు, పసుపులేటి త్రిమూర్తి, దొడ్డక ఆదినారాయణ, అమిరినేని రాజా, ఎల్.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతిని కాపాడుకుంటే ప్రకృతి మనల్ని రక్షిస్తుంది : ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** ప్రకృతిని కాపాడుకుంటే ప్రకృతి మనల్ని రక్షిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. మండలంలోని జొన్నలగడ్డ గ్రామంలో గురువారం ప్రపంచ నేలల దినోత్సవాన్ని నిర్వహించారు. వ్యవసాయశాఖ



అధికారులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద్‌బాబు మాట్లాడుతూ ప్రకృతిని రక్షించుకోవడం వలనే మానవ మనుగడకు భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమం ద్వారా విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలు చైతన్యవంతులు కావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నల్లపాటి రాము, స్థానిక గ్రామ పెద్దలు పాల్గొన్నారు. తొలుత వ్యవసాయశాఖ అధికారులు గ్రామ పెద్దలతో కలిసి పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేశారు.

# బొమ్మువానిపాలెంలో వారధి కార్యక్రమం

**కొల్లిపర,డిసెంబరు 5 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం పాత బొమ్మువానిపాలెం గ్రామంలో వారధి ప్రోగ్రాం నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమానికి తెనాలి రూరల్ సిఐ బెల్లంకొండ శ్రీనివాసరావు,కొల్లిపర ఎస్ఐ కోటేశ్వరరావు,సిబ్బంది పాల్గొన్నారు.



# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



**మాచర్ల, డిసెంబరు 5 ప్రభాతవార్త:** కులం పేరుతో దూషించిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరుతూ మాచర్ల నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాచర్ల చిన విజయ్‌కుమార్ (రూబేను) అన్నారు. కులాన్ని కించపరిచేలా మాచర్ల మండలం తాళ్లపల్లి గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న యేసురాజును మాదిగ కులం వాడనుకొని చెప్పులు శుభ్రం చేయాలంటూ, మాదిగ కులాన్ని కించపరుస్తూ ఆవుల వెంకట్రామయ్య మాట్లాడారని ఆరోపించారు. అదేవిధంగా యేసురాజు యాదవ కులానికి చెందినవాడై మాదిగ కులం గురించి తక్కువగా మాట్లాడారని, ఇరువురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని రూరల్ సీఐ నఫీజ్‌బాషాకు గురువారం ఫిర్యాదు చేశారు.

# చిలకలూరిపేట పురపాలక సంఘం మాజీ చైర్మన్ బింగి రామ్మూర్తి మృతి



**చిలకలూరిపేట,డిసెంబర్5,ప్రభాతవార్త:** చిలకలూరిపేట పురపాలక సంఘం మాజీ మున్సిపల్ చైర్మన్ బింగి రామ్మూర్తి (86) గురువారం స్వర్గస్థులయ్యారు. గత కొద్ది నెలలుగా ఆయన తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. వారిని ఇటీవల కాలంలో మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు బింగి రామ్మూర్తి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. బింగి రామ్మూర్తి మృతి పట్ల ప్రత్తిపాటి తన ప్రగాఢ సానుభూతిని వారి కుటుంబసభ్యులకు తెలియచేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

# పురపాలక సంఘ మాజీ చైర్మన్ బింగి రామ్మూర్తి భౌతిక కాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ



**చిలకలూరిపేట,డిసెంబర్5,ప్రభాతవార్త:** పురపాలక సంఘం మాజీ చైర్మన్ బింగి రామ్మూర్తి గురువారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ గురువారం మెయిన్ బజార్‌లోని బింగి రామ్మూర్తి స్వగృహానికి వెళ్లి ఆయన భౌతికకాయాన్ని పరామర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య సంఘ నాయకులు, శరాబ్ బజార్ వర్తకులు పాల్గొని బింగి రామ్మూర్తి భౌతికకాయానికి నివాళులు అర్పించారు.

# ఎమ్మెల్సీ ఓటుకు ఈ నెల 9 వ తేదిలోపు ధరఖాస్తు చేసుకోవచ్చు : తెదేపా అధికార



**చిలకలూరిపేట,డిసెంబర్5,ప్రభాతవార్త:** కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి ఓటర్ల నమోదును ఈనెల 9వ తేదివరకు గడువు పెంచిన సంగతి విదితమే. కాగా గతంలో యంయల్‌సి ఓటు కోసం ధరఖాస్తు చేసిన వారికి సంబందించి ఇప్పటివరకు సంబందిత పోలింగ్ స్టేషన్‌కు సంబందించిన బిఎల్‌ఓలు ధరఖాసు దారుని ఇంటికి రాకపోతే అటువంటి వారందరూ మరలా ఎంఎల్‌సి ఓటుకు ధరఖాస్తు తప్పనిసరిగా ధరఖాస్తు చేసుకోవాలని టిడిపి అధికార ప్రతినిధి మురకొండ మల్లిబాబు తెలిపారు. గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలు సాంకేతిక కారణాల దృష్ట్యా ధరఖాస్తులు పెద్ద ఎత్తున తిరస్కరణకు గురి అయ్యాయని, ఈ నేపద్యంలో ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ తమ తమ పేర్లను జాబితాలో చెక్ చేసుకొని ఓటు నమోదు కాని ఎడల ఈనెల 9వ తేది లోపు ధరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

# జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణకి సత్కారం

**గుంటూరు విద్య,డిసెంబర్ 5,ప్రభాతవార్త :** గుంటూరు జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి రోగులకు



సేవలందించడంలో తనదైన పరిపాలనా పటిమతో ముందుకు దూసుకువెళ్తున్న సూపరింటెండెంట్ ఎస్.ఎస్.వి.రమణను స్కోప్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ డి.కొండలరావు ఘనంగా సత్కరించారు. జిజిహెచ్‌లో రమణ వివిధ హోదాల్లో వైద్యునిగా 25సంవత్సరాలు దాటి సేవలందించడం నిజంగా పేదల పట్ల ఆయనకున్న సేవాభావం గుర్తుకు తెస్తుందని కొండలరావు ప్రశంసించారు.రోగులను చిరునవ్వుతో పలకరిస్తూ ఆప్యాయత అనురాగాలతో వైద్యం అందిస్తూ అందరికీ అత్యుత్తమ స్థాయిలో దగ్గరైన ప్రముఖ వైద్యులు ఎస్ఎస్‌వి రమణ అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్ఎస్‌వి రమణ మాట్లాడుతూ స్కోప్ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు ఎనలేనివన్నారు.కరోనా సమయంలో ఎంతోమందికి స్కోప్ ఫౌండేషన్ ద్వారా కొండలరావు సేవలందించారని కొనియాడారు.

# థియేటర్ ఆర్ట్స్ విద్యార్థులకు రూ.1లక్ష ఆర్థిక సాయం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,డిసెంబర్ 5,ప్రభాతవార్త :** పెర్ఫార్మెన్స్ అండ్ ఫైన్ ఆర్ట్స్‌లోని థియేటర్ ఆర్ట్స్ విద్యార్థులకు ప్రముఖదర్శకులు, నటులు,వ్యాపారవేత్త డాక్టర్ ముప్పవరపు సురేష్‌బాబు రూ.1లక్ష ఆర్థిక సాయం అందజేశారు .వర్సిటీ విద్యార్థులు సౌత్‌జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల యువజన ఉత్సవాల్లో పాల్గొంటున్న సందర్భంగా వారి ప్రదర్శనలకు సంబంధించి అవసరమయ్యేందుకు దృశ్యబంధ నిర్మాణం తదితర



అవసరాల నిమిత్తం ఆర్థికసాయాన్ని ఇన్‌చార్జీ విసి ఆచార్య కె.గంగాధరరావు చేతుల మీదుగా అందించారు.ఈ సందర్భంగా ముత్తవరపు సురేష్‌బాబు రానున్న రోజుల్లో రంగస్థలం అభివృద్ధి నిమిత్తం అవసరమగు అన్ని విషయాల్లో తనవంతు సహకారం అందిస్తానని తెలియజేశారు.కార్యక్రమానికి ప్రముఖ నాటక విశ్లేషకులు,పరిశోధకులు,నటులు,దర్శకులు డాక్టర్ కందిమళ్ళ సాంబశివరావు,డిపార్ట్‌మెంట్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ శాఖాధిపతి ఆచార్య ఎల్.వి.నాగభూషణరావు,తదితరులు పాల్గొన్నారు.

# 23న జరిగే జెండర్ క్యాంపెయిన్ పోస్టరు ఆవిష్కరణ

**గుంటూరు కలెక్టరేట్,డిసెంబర్ 5,ప్రభాతవార్త :** జెండర్ క్యాంపెయిన్ లో భాగంగా లింగ వివక్షపై రూపొందించిన అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి,సంయుక్త కలెక్టర్ భార్గవ్ తేజ తో కలసి ఆవిష్కరించారు.కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో సమాజంలో లింగ వివక్షత రూపుమాపేందుకు సంబంధించి రూపొందించిన ప్రచార పోస్టర్లను



ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ డిసెంబర్ 23న జరిగే జండర్ క్యాంపెయిన్ ను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలన్నారు.దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని మన జిల్లాలో కూడా చేపడుతున్నట్లు తెలిపారు.జెండర్ ఆధారిత హింసను పెద్దఎత్తున పరిష్కరించడం ఈ క్యాంపెయిన్ ముఖ్యఉద్దేశ్యమన్నారు.చైతన్య కార్యక్రమాల సందర్భంగా జెండర్ ఆధారిత హింస,ఆడపిల్లలకు విద్య,బాల్యవివాహాల నిర్మూలన,గృహ హింస పై అవగాహన పెద్దఎత్తున కలిగించాలని సూచించారు.గ్రామ,మండల,జిల్లా స్థాయిలలో పెద్దఎత్తున ర్యాలీలు,సమావేశాలు,వక్తృత్వ పోటీలు,రంగోలి పోటీలు అన్ని శాఖల సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు.కార్యక్రమంలో పిడి డిఆర్‌డిఏ,డ్వామా విజయలక్ష్మి,శంకర్,జిల్లా వ్యవసాయ శాఖాధికారి వెంకటేశ్వర్లు,గ్రౌండ్‌వాటర్ డిడి వందనం, డిడి సోషల్ వెల్ఫేర్ మధుసూధనరావు,డిఎస్‌ఓ కోమలి పద్మ,డిఈఓ రేణుక,సిపిఓ శేషశ్రీ,డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి : కమిషనర్ శ్రీనివాసులు

**గుంటూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని విలీన గ్రామాల



ప్రజలకు త్రాగునీటిని అందించడానికి ప్రతిపాదించిన గోరంట్ల కొండ మీద రిజర్వాయర్ పనులు అత్యవసరమని, అగ్రిమెంట్ మేరకు పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయని కాంట్రాక్టర్‌కి నోటీసు ఇవ్వాలని ఇంజినీరింగ్ అధికారులను కమిషనర్ శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం కమిషనర్ శ్రీనివాసులు రిజర్వాయర్ పనులు, ఇన్నర్ రింగ్‌రోడ్‌లో పంపింగ్ లైన్ మీద ఏర్పడిన లీకులను పరిశీలించి తగు ఆదేశాలు జారీ చేశారు. గోరంట్ల కొండ మీద రిజర్వాయర్ నిర్మాణం వలన చుట్టుపక్కల పలు ప్రాంతాలకు త్రాగునీటి కొరతను తీర్చడానికి వీలు కలుగుతుందన్నారు. అటువంటి ప్రాధాన్యత కల్గిన రిజర్వాయర్ పనులు ఇప్పటికే తీవ్ర జాప్యం జరిగాయని, ఇక పనుల్లో అలా జరగడానికి వీలు లేదని స్పష్టం చేశారు. రిజర్వాయర్ నిర్మాణ పనులను టెండర్ అగ్రిమెంట్ మేరకు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయని కాంట్రాక్టర్‌కి నోటీసులు ఇవ్వాలన్నారు. స్పందన మేరకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఈ సుందర్రామిరెడ్డి, డిఈఈ రమేష్‌బాబు, హనీఫ్, ఏఎంహెచ్‌ఓ ఆనందకుమార్, ఏఈలు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రజల ఆస్తుల రీ సర్వేకు సిద్ధమైన అధికారులు

తెనాలి, డిసెంబర్ 5 (ప్రభాతవార్త) : పట్టణంలో రీ సర్వే ప్రక్రియ ద్వారా ప్రజలు ఆస్తులకు నమ్మకమైన నివేదికను అందించి చేయవలసిన బాధ్యత లక్ష్యంగా ఓ నిర్దిష్టమైన కార్యాచరణతో రీ సర్వే కొనసాగుతుందని రెవెన్యూ మున్సిపల్ అధికారులు వెల్లడించారు. సర్వే ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు పట్టణములు రీ సర్వే ప్రక్రియను శుక్రవారం నుండి ప్రారంభించనున్న నేపథ్యంలో గురువారం మండల తహశీల్దార్ కార్యాలయం సమీపంలో సర్వే నిర్వహణ తీరుపై డెమో నిర్వహించారు.




ఈ సందర్భంగా మండల తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ మాట్లాడుతూ రీ సర్వే నిర్వహణ ద్వారా ప్రజల ఆస్తులకు పటిష్టమైన భద్రత ఏర్పడుతుందని అన్నారు. మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న మాట్లాడుతూ రీ సర్వే నిర్వహణ విధి విధానాలను వివరించారు. ప్రజల ఆస్తుల సర్వే పక్కాగా ఉండాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రీ సర్వే జరుగుతుందని అన్నారు. ఇందుకు సంబంధించి నోటీసులు ప్రభుత్వ టీం ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పట్టణంలో ఐదు టీములు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రజలు ఈ విషయంలో ఎలాంటి అపోహలకు లోను కాకుండా సర్వే సిబ్బందికి సహకరించాలన్నారు. డెమో నిర్వహణ కార్యక్రమంలో సర్వే సిబ్బంది, టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఉన్నారు.

# రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగించుకోవాలి

## - తహశీల్ధార్ గుమ్మడి సిద్దార్ద

**కొల్లిపర,డిసెంబరు 5 ప్రభాతవార్త:** రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగించుకోవాలని తహశీల్ధార్ గుమ్మడి సిద్దార్ద అన్నారు.గురువారం



మండల కేంద్రం కొల్లిపర తహశీల్ధార్ కార్యాలయంలో విఆర్‌ఓలు,విఆర్‌ఏలతో సమీక్షా సమావేశం నిర్వహించి రెవిన్యూ సదస్సులు ఏర్పాట్లపై తగిన సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా సిద్ధార్ధ మాట్లాడుతూ భూసమస్యలు పరిష్కరించటమే రెవిన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశమన్నారు.ఈ నెల 6 వ తేదీ నుండి జనవరి 8 వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు చెప్పారు.విఆర్‌ఓలు రెవిన్యూ సదస్సులు ఏర్పాట్ల గురించి గ్రామాల్లో మైక్ ద్వారా తెలియజేయాలన్నారు.ఈ నెల 6 వ తేదీన వల్లభాపురం,10 వ తేదీ మున్నంగి,12 వ తేదీన దంతలూరు,17 వ తేదీన పిడపర్రు,19 వ తేదీన అత్తోట ,21 వ తేదీన కుంచవరం,24న సిరిపురం,27 న శివలూరు,28 న తూములూరు,31 న దావులూరు,జనవరి 2 వ తేదీన జెముడుబాడు,4 న అన్నవరం,7 వ తేదీన బొమ్మువానిపాలెం,8 వ తేదీన కొల్లిపరలో రెవిన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# ఎక్కువ పొదుపు చేయండి...అధిక రుణం పొందండి

## -డిఆర్‌డిఏ ఏపిఎం రమాదేవి



**కొల్లిపర,డిసెంబరు 5 ప్రభాతవార్త:** డ్వాక్రా మహిళలు నెల నెలా సమావేశాలు ఏర్పాటు చేసుకోవటంతో పాటు బ్యాంకులలో ఎక్కువ పొదుపు చేసుకుని అధిక రుణాలు పొందాలని డిఆర్‌డిఏ ఎపిఎం రమాదేవి అన్నారు.గురువారం స్ధానిక స్త్రీశక్తి భవనంలో యానిమేటర్లకు ,పొదుపు సంఘ సభ్యులకు సమీక్షా సమావేశం నిరక్వహించి బ్యాంకు రుణాలపై తగిన సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ మండలంలో ఇప్పటి వరకు 502 గ్రూపులకు 20 కోట్లు 64 లక్షల రూపాయలు రుణాలు ఇవ్వటం జరిగిందన్నారు.స్రీనిధి ద్వారా కూడా 418 గ్రూపులకు 20 కోట్ల 64 లక్షల రూపాయలను ఇచ్చినట్లు తెలిపారు.సమావేశంలో సిసిలు విజయకుమార్,మధు,ఎమ్ఎస్‌ఏ సీతామహాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# రాయచోటి ఘటనపై ఉపాధ్యాయ బృందాల నిరసన

**జగ్గయ్యపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** రాయచోటిలోని కొత్తపల్లె ఉర్దూ ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ఎజాజ్ అహ్మద్‌ను పాఠశాల విద్యార్థులు దారుణంగా కొట్టి హత్యచేయటం అమానుషమని ఆవేదన వ్యక్తం చేస్తూ జగ్గయ్యపేట ప్రాంతంలో ఉపాధ్యాయ బృందాలు, సంఘాలు గురువారం నిరసన వ్యక్తం చేశాయి. నేరస్థులైన విద్యార్థులను




శిక్షించాలని, ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని నినదిస్తూ మృతి చెందిన ఉపాధ్యాయుడు అహ్మద్‌కు ఆత్మశాంతి చేకూరాలని జెడ్‌పి బాలుర హైస్కూలు ఉపాధ్యాయులు మౌనం వహించి శ్రద్ధాంజలి ఘటించారు. ఫ్యాప్టో రాష్ట్ర కమిటి పిలుపు మేరకు జగ్గయ్యపేట మండల కేంద్రమైన చిల్లకల్లులోగల మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులు ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిరసన వ్యక్తంచేసి ఎంఇఒకు వినతిపత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో ఫ్యాప్టో నేత టివిఎల్ నరసింహారావు తదితర ఉపాధ్యాయ నేతలు పాల్గొన్నారు.

# గత వైకాపా ప్రభుత్వం మమ్మల్ని రోడ్డున పడేసింది

## -తిరిగి మాఉద్యోగాలను పునరుద్దరించండి -రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమ ప్రాజెక్టు ఉద్యోగుల విజ్ఞప్తి

## -డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్‌ను కలిసేందుకు జనసేన కార్యాలయానికి వచ్చిన ఉద్యోగులు

**మంగళగిరి,డిసెంబర్ 5,ప్రభాతవార్త :** రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమ ప్రాజెక్టు కింద నారా చంద్రబాబునాయుడు తమకు 2018లో ఉద్యోగ అవకాశాలు కల్పించారని ప్రాజెక్టు ఉద్యోగులు తెలిపారు.2019లో జగనో్మహనరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తమను విధుల నుంచి తొలగించారని వాపోయారు.కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన నేపథ్యంలో తిరిగి తమను విధుల్లోకి తీసుకోవాలని తమ ఉద్యోగాలను పునరుద్దరించాలని కోరుతూ గురువారం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌ను కలిసేందుకు గురువారం వచ్చారు.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి సుమారు 50మంది జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం వద్దకు చేరుకున్నారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హాయాంలో తమను ఉద్యోగాల్లో నుండి తొలగించి జగన్మోహన్‌రెడ్డి తమను రోడ్డున పడేశారని వాపోయారు.ఆర్‌బిఎస్‌కె ప్రాజెక్టు ను ఏర్పాటుచేసి చంద్రబాబు నాయుడు తమకు ఉద్యోగ





అవకాశాలు కలి ్పంచారని చెపా ్పరు.2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచి ్చందని అప్పట్లో కంటి వెలుగు ప్రాజెక్టు కింద విధులు కూడా నిర్వహించామన్నారు.తమను విధుల నుంచి తొలగించబోమంటూ జగన్మోహనరెడ్డి హామీ ఇచ్చారని అయినప ్పటికీ ఉద్యోగాల నుంచి తీసేశారని వాపోయారు.దీనివల్ల రాష్ట్రవ్యాప ్తంగా సుమారు 2,500మంది కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలిపారు.కరోనా సమయంలోను తాము విధులు నిర్వహించామని అయినప్పటికీ కనికరం లేదన్నారు.తమను విధుల్లోకి తీసుకొని ఉద్యోగాలను పునరుద్దరిస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని గుర్తుచేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఉద్యోగాల పునరుద్దరణ పై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆర్‌బిఎస్‌కె ఫైల్‌పసై సంతకం చేయడంతో తమలోఆశలు చిగురించాయన్నారు.2018లో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు తమకు ఉద్యోగ అవకాశాలు కలి ్పంచారని తిరిగి ఆయన నేడు సీఎంగా ఉన్నారని తమను విధుల్లోకి తీసుకోవాలని కోరుతున్నట్లు చెప్పారు.దీనిపై ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్,మంత్రి నారా లోకేష్‌లు చొరవ తీసుకొని తమ ఉద్యోగాలను పునరుద్దరణకు చర్యలు తీసుకోవాలని కోరారు.మీడియాతో మాట్లాడిన వారిలో ప్రబోధి,వసంత లక్ష్మీ,సరస్వతి, తదితరులు ఉన్నారు.

# డాక్టర్ పంకజ్‌కు ప్రతిష్టాత్మక సిఐఐ అవార్డు

## -అవార్డును ప్రధానం చేసిన కేంద్రమంత్రి భూపేందర్ యాదవ్

మంగళగిరి,డిసెంబర్ 5,ప్రభాతవార్త : ఏపి ఎస్ఆర్ఎం యూనివరి ్సటీ కి చెందిన పర్యావరణ శాస్త్రవేత్త మరియు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పంకజ్ పాఠక్‌కు 2024సంవత ్సరానికి గాను ప్రతిష్టాత్మక సిఐఐ 4ఆర్ అవార్డు లభించింది.కేంద్ర పరిశోధన రంగ సహకారంతో భారతీయ వాణిజ్య మండలి (సిఐఐ) ఇటీవల న్యూఢిల్లీలో వ్యర్థాల నుంచి సంపద సృష్టించే సాంకేతికతపై 9వ అంతర్జాతీయ సదస్సును నిర్వహించింది.ఈ సదస్సుకు ముఖ్యఅతిధిగా హాజరైన కేంద్ర అటవ,పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ శాస్త్రవేత ్తల సేవలను




కొనియాడి అవార్డులను ప్రధానం చేశారు.ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ పంకజ్ పాఠక్ గడిచిన ఆరేళ్ళుగా పర్యావరణ పరిరక్షణ వ్యర్థాల సమగ్ర నిర్వహణపై పరిశోధనలు చేసు ్తన్నారు.2024వార్షిక సంవత్సరానికి గాను డాక్టర్ పంజ్ పాఠక్‌ను పరిశోధన మరియు విద్యాసంస్థల కేటగిరిలోఅవార్డుకు ఎంపిక చేసింది.ఈ సందర్భంగా డాక్టర్‌పంకజ్ పాఠక్‌కు యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పి.సత్యనారాయణన్ ,విసి ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా,రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్‌కుమార్ లు అభినందించారు.

# సుందరీకరణ చెరువును మీరు శుభ్రపరుస్తారా.. మమ్మల్నే చేయమంటారా !

**జగ్గయ్యపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** గత ప్రభుత్వం నాలుగు కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పర్చిన జగ్గయ్యపేట ఊర



చెర్వును ప్రస్తుతం నిర్లక్ష్యం చేస్తుండటం వలన ఆవులు, గేదెలు చెరువులోకి వెళ్ళటం, గుర్రపుడెక్క పెరిగిపోవటం, కుళ్ళి మురిగిపోయి దుర్గంధం వెలువరిస్తుండటం, వాకింగ్‌ట్రాక్ కూడా మురికిగా మారిపోవటం వలన నివాసిత ప్రాంతవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోకపోవటం దారుణమని వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు ఆరోపించారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుతో గురువారం వైఎస్ఆర్‌సిపి నాయకులతో కలిసి ఆయన చెరువు ప్రాంతాన్ని సందర్శించారు. ఈసందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు, పాలకవర్గ పర్యవేక్షణ లేకపోవటం వలన చెరువు మురికికూపంగా మారిందని ఆరోపించారు. అప్పటికప్పుడే కమిషనర్ రామ్మోహన్‌కు ఫోన్‌చేసి చెరువు దుస్థితి గురించి ప్రశ్నించారు. వారం రోజుల్లో సుందరీకరణ జరుగాలని లేని పక్షంలో తామే స్వచ్ఛందంగా శుభ్రపరుస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్ వట్టెం మనోహర్, పార్టీ నేతలు చల్లా వైకుంఠరావు, జుబేర్, లాహోరి బద్దూనాయక్, కన్నమాల శ్యామ్యూల్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, మన్నె అప్పారావు, వేముల విజయ్, గోగుల వెంకయ్య, గంగోలు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# త్రిశూలం నాటక పుస్తకావిష్కరణ

**గుంటూరు కల్చరల్,డిసెంబర్ 5,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై కళావిపంచి,ఆరాధన ఆర్ట్స్ అకాడమీ,నటరత్న ఎన్టీఆర్ కళాపరిషత్ సౌజన్యంతో ఉషోదయ కళానికేతన్ 18వ వార్షికోత్సవ వేడుకల్లో ప్రముఖ దర్శకులు,నటులు,రచయిత చెరుకూరి సాంబశివరావు రచించిన త్రిశూలం నాటక పుస్తకావిష్కరణ సభ జరిగింది.ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షులుగా రచయిత,నాటక ప్రయోక్త కందిమళ్ళ సాంబశివరావు,ముఖ్యఅతిధి ఛైర్మన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ గోనుగుంట్ల కోటేశ్వరరావు పుస్తకావిష్కర్తగా రంగస్థల,సినీ నటులు డాక్టర్ ముత్తవరపు




సురేష్‌బాబు,కెసిపి ఇండియా లిమిటెడ్,ఉపాధ్యక్షులు వజ్జా మధుసూదనరావు,నటులు,రచయిత,దర ్శకులు జరుగుల రామారావు,రచయిత,దర ్శకులు కావూరి సత్యనారాయణ,ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య,నటులు మానాపురం సత్యనారాయణ,బ్రేక్ ఇన్స్పెక్టర్ బి.మదుసూదనరావు,కళావిపంచి అధ్యక్షులు బొప్పన నరసింహారావు పాలొ ్గని త్రిశూలం పుస్తకాన్ని ఆవిష్కరించారు.తొలిప్రతిని డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబుకు రచయిత చెరుకూరి సాంబశివరావు అందించారు.అనంతరం ఉషోదయ కళానికేతన్,కట్రపాడు వారి నిర్వహణలో చెరుకూరి సాంబశివరావు రచన,దర్శకత్వం వహించిన కిడ్నాప్ నాటిక సందేశాత్మకంగా సాగింది.ఆరాధన ఆర్ట్స్ అధ్యక్షులు డి.తిరుమలేశ్వరరావు,నటరత్న ఎన్టీఆర్ కళాపరిషత్ ,సాతులూరు,గరికపాటి వెంకటరామారావు,యువకళావాహిని ప్రధాన కార్యదర్శి జి.మల్లికార్జునరావు,ప్రధాన కార్యదర్శి రచయితల సంఘం సయ్యద్ జానీభాషాల ఆధ్వర్యంలో కళాకారులను,అతిధులను సత్కరించారు.ముఖ్యఅతిధి గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలోని అనేక రుగ్మతలను ఉన్నది ఉన్నట్లు తెలుపుతూ సమాజాన్ని జాగృతం చేస్తున్న చెరుకూరి సాంబశివరావు నాటికలు 18నంది అవార్డులను సాధించడం విశేషమన్నారు.

# ఓటింగ్ యంత్రాల సాంకేతికతపై వస్తున్న అనుమానాలను నివృత్తి చేయాలి

గుంటూరు కల్చరల్,డిసెంబర్ 5,ప్రభాతవార్త : ఓటింగ్ యంత్రాలు సాంకేతికంగా ఎంత ఉత్తమమైనవి అయినప్పటికీ వాటిమీద అనుమానలు మాత్రం తలెత్తుతూనే ఉన్నాయని వాటి బ్యాటరీలకు సంబంధించిన ప్రశ్నలు ఉదయిస్తూనే ఉన్నాయని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.ఈ మధ్య జరుగుతున్న అన్ని ఎన్నికల్లో ఓటింగ్ యంత్రాల పనితీరుపై అనేక ఆరోపణలు వస్తున్నాయని ఎలక్ట్రానిక్ ఓటింగ్ పరికరాల ద్వారానే ఏదో మతలబు జరుగుతుందన్న అనుమానం పెరిగిపోతుందని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.అనేక మంది నిపుణులు ఇప్పటికే ఓటింగ్ యంత్రాలను మాయచేయడం సాధ్యమేనని నిరూపించారని ఇలాంటి సవాళ్ళను సహేతుకంగా ఎదుర్కొని ఎన్నికల ఫలితాలపై అనుమానాలు నివృత్తి చేయాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# గ్రీన్ గుంటూరుగా ఉండేలా అధికారులు, కార్మికులు కృషి చేయాలి : కమిషనర్

**గుంటూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని పార్కులు, ప్రధాన, అంతర్గత రహదారులు పచ్చదనంతో గ్రీన్ గుంటూరుగా ఉండేలా పార్క్ అధికారులు, కార్మికులు కృషి చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాలులో ఏడిహెచ్ శ్రీనివాసరావుతో కలిసి నగరంలో పచ్చదనం పెంపు, కార్మికుల పని



విధానంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. తొలుత కమిషనర్ హాజరు రిజిస్టర్ మేరకు జిఎంసి ఏడిహెచ్ పరిధిలో ఎంత మంది సిబ్బంది, కార్మికులు ఉన్నారు, వారి ప్రస్తుత పని ప్రదేశం వివరాలు అడిగి తెలుసుకున్నారు. గుంటూరు నగరం రానున్న కాలంలో పచ్చదనంతో నిండిన గ్రీన్ గుంటూరుగా ఉండాలని, అందుకు తగిన విధంగా పార్కులు, ప్రధాన, అంతర్గత రహదారుల్లో మొక్కలను విరివిగా నాటి సంరక్షించాలని ఆదేశించారు. ప్రతి కార్మికునికి ఐరిష్ ద్వారా తీసుకున్న హాజరు మేరకే జీతాలు ప్రాసెస్ చేయాలని, అలాగే పార్కుల వారీగా సంబంధిత వార్డు, సచివాలయ కార్యదర్శుల ద్వారా హాజరు తీసుకోవడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.

# డ్రైవర్లు అంకితభావంతో విధులు నిర్వహించాలి : కమిషనర్

**గుంటూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** నగరపాలక సంస్థ వెహికల్ షెడ్‌లోని డ్రైవర్లు అంకితభావంతో విధులు నిర్వహించాలని, నిర్లక్ష్యంగా ఉండే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. గురువారం స్థానిక కెవిపి కాలనీలోని జిఎంసి వెహికల్ షెడ్‌ని విభాగాధిపతులతో కలిసి ఆయన పరిశీలించారు. అలాగే డ్రైవర్ల రోజువారి పని విధానంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాసులు హాజరుని పరిశీలించి ప్రతి ఒక్కరూ సకాలంలో విధులకు హాజరుకావాలన్నారు. సెలవులు ముందస్తు అనుమతితోనే తీసుకోవాలన్నారు. నగరంలో ప్రతి రోజు ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను తరలించే వాహనాల డ్రైవర్లు అంకితభావంతో విధులు నిర్వహిస్తే క్లీన్ గుంటూరు సాధ్యమవుతుందన్నారు. ప్రతి రోజు ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను తరలించే వాహనాల డ్రైవర్లు అంకితభావంతో విధులు నిర్వహిస్తే క్లీన్ గుంటూరు సాధ్యమవుతుందన్నారు. ప్రతి డ్రైవర్ తమకు కేటాయించిన వాహనం ద్వారా నిర్దేశిత వార్డుల్లో సకాలంలో చెత్త లిఫ్ట్ చేయాలన్నారు. వాహనాల జాప్యం వలన పలు ప్రాంతాల్లో వ్యర్థాలు రోడ్ల మీద అస్తవ్యస్థంగా ఉండి ప్రజా జీవనానికి అసౌకర్యంగా ఉంటుందన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ సి.హెచ్.ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సి.హెచ్.శ్రీనివాసరావు, టి.వెంకటకృష్ణయ్య, సిటి ప్లానర్ రాంబాబు, ఈఈ సుందర్రామిరెడ్డి, సిఎంఓహెచ్ డాక్టర్ శోభారాణి, ఎంహెచ్‌ఓ డాక్టర్ రవిబాబు, శానిటరీ ఎస్ఎస్‌లు, ఇన్స్పెక్టర్లు , ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# నన్ను నిలబెట్టండి మహాప్రభో!

**కారంపూడి, డిసెంబరు 5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రెడ్డిపల్లె నుంచి భట్టువారిపాలెం గ్రామానికి వెళ్లే రహదారికి పక్కనే నేనున్నాను. నా పేరు విద్యుత్తు స్తంభం. గత నాలుగు నెలలుగా పక్కకి ఒరిగిపోయి ఉన్నాను. ఈ దారిన చాలామంది వస్తున్నారు, పోతున్నారు. అయినా నన్ను ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. విద్యుత్తు అధికారులు గానీ, కాంట్రాక్టు సిబ్బంది గానీ నన్ను మరచిపోయారు. నా నుంచి గ్రామస్థులకు, రైతులకు, పరిశ్రమలకు ఎంత ఉపయోగం ఉంటుందో మీకు చెప్పనవసరం లేదు. నేను గానీ పూర్తిగా పడిపోతే గ్రామస్థులు, రైతులు, పరిశ్రమల్లో పనిచేసే వారు ఇబ్బందులు పడాల్సిందే. ఇంతగా నేను ఉపయోగపడుతున్నా, ఒరిగి పడిపోతున్నా ఎవరూ నన్ను పట్టించుకోవడం లేదు. ఇటుగా వెళ్తున్న 'ప్రభాతవార్త' విలేకరన్న నన్ను చూసి తన కెమెరాతో క్లిక్‌మనిపించాడు. దీంతో నా ఆశలు చిగురించాయి. నా గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యకు పరిష్కారం చూపుతాడనే నమ్మకం నాకు కలిగింది. అధికారుల పుణ్యమో, లేక కాంట్రాక్టర్ల పుణ్యమో నాసిరకంగా పనులు చేసి ఇలా చేతులు దులుపుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నా సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నాను.



**విద్యుత్తు ఏఈ వివరణ:** ఈ విషయంపై విద్యుత్తు ఏఈ రామాంజనేయులు మాట్లాడుతూ త్వరలోనే ఆ విద్యుత్తు స్తంభం పడిపోకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఎవరికీ ఉపయోగపడని ఆయుష్మాన్ భారత్ పథకం

**గుంటూరు కల్చరల్,డిసెంబర్ 5,ప్రభాతవార్త :** కేంద్రం అట్టహాసంగా ప్రకటించి అమలు అవుతుందని ప్రకటించిన ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జనారోగ్య యోజన 70ఏళ్ళు పైబడిన వారికి ఏమాత్రం ఉపయోగకరంగా లేదని,అసలు దాని అమలుపై అందరికీ సందేహాలు ఉన్నాయని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో సమావేశమైన సీనియర్ సిటిజన్స్ ఆవేదన వెలిబుచ్చారు.సంస్థ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సీనియర్ సిటిజన్స్ ఆయుష్మాన్ భారత్ కార్డులు - ఉపయోగాలు అన్న అంశం పై చర్చించారు. చకార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ఫోరం నాయకులు సిరసవల్లి కృష్ణారావు,విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య,విశ్రాంత అధికారి భావన్నారాయణ,ె ఽ.ఎస్.ఎస్,వరప్రసాద్,సిహెచ్ ప్రసాద్,కోటేశ్వరరావు,జె.ఆర్.నాయుడు తదితరులు ప్రసంగించారు.




# రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో ఉచితంగా సైకిళ్లు అందజేత

**మంగళగిరి,డిసెంబర్ 5,ప్రభాతవార్త :** మంగళగిరి మండలంలోని చిన కాకాని జెడ్పీ హైస్కూల్ నందు పేద విద్యార్థినులకు గురువారం ఉచితంగా సైకిళ్లను అందజేశారు.రోటరీ క్లబ్ మంగళగిరి అధ్యక్షులు గాజుల శ్రీనివాసరావు తదితరులు హాజరైయ్యారు.



# ఉండవల్లి శ్రీదేవిని సన్మానించిన మంగళగిరి ఆర్యవైశ్య మహిళ సంఘం

**మంగళగిరి,డిసెంబర్ 5,ప్రభాతవార్త :** మంగళగిరి మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఉండవల్లి శ్రీదేవి పదవీ బాధ్యల చేపట్టిన సందర్భముగా మంగళగిరి ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మంగళగిరి ఆర్యవైశ్య మహిళ సంఘం అధ్యక్షురాలు నేరెళ్ల పద్మజ,కార్యదర్శి మాజేటి శ్రీదేవి,కోశాధికారి సంకారాధికా,డాక్టర్ గిరిజా,మాజేటి లలిత, తాటికొండ నటరాజకుమారి పాల్గొన్నారు.



6-12Pg5exN.qxd:6-12Pg5exN.qxd 01/01/01 7:43 AM Page 1



# అంతరిక్ష ప్రయోగాలలో సరికొత్త చరిత్ర



శాస్త్రవేత్తలను అభినందిస్తున్న ఇస్రో చైర్మన్ సోమనాథ్

## పిఎస్ఎల్‌వి-సి59తో పాటు ప్రోబా-3 ఉపగ్రహాలు కూడా ఎంతో విభిన్నం

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 5 ప్రభాతవార్త :** అంతరిక్ష ప్రయోగాల్లో గురువారం ఇస్రో సరికొత్త చరిత్ర సృష్టించింది. విభిన్న ప్రయోగాలతో ఇప్పటికే స్వదేశీ, విదేశీ ఉపగ్రహాలను అంతరిక్షానికి చేర్చి ప్రపంచ దేశాలతో పోటీపడిన ఇస్రో పిఎస్ఎల్‌వి-సి59 ద్వారా మరో చరిత్రకు శ్రీకారం చుట్టింది. భూమికిఏకంగా 60వేల కిలోమీటర్లకు పైగా దూరంలో ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టడం ఇది తొలిసారి. ఇందుకు సంబంధించి ఎప్పటికప్పుడు ఆన్‌బోర్డు సాఫ్ట్‌వేర్‌లను మార్పులు చేస్తూ ఇస్రో శాస్త్రవేత్తలు ముఖ్యంగా పిఎస్ఎల్‌వి రాకెట్లు రూపొందిస్తున్నారు. తక్కువ బరువు ఉన్న ఉపగ్రహాలను ప్రయోగించేటప్పుడు స్ట్రాపాన్లు లేకుండా పిఎస్ఎల్‌విలు తయారు చేస్తారు. కొంత తేలికైన ఉపగ్రహాలను ప్రయోగించే సమయంలో నాలుగు స్ట్రాపాన్ బూస్టర్లతో రాకెట్ తయారు చేస్తారు. 500 కిలోల బరువు కలిగిన ఉపగ్రహాలను ప్రవేశపెట్టేటప్పుడు ఆరు స్ట్రాపాన్ బూస్టర్లతో శక్తివంతమైన పిఎస్ఎల్‌విలు తయారు చేస్తారు. అనంతరం రాకెట్ నుంచి అంతరిక్షంలో వేర్వేరు కక్ష్యలలోకి ఉపగ్రహాలను ప్రవేశపెట్టడం కూడా ఇస్రోకి సాధ్యమవుతుంది. నాలుగో దశను మళ్లీ భూకేంద్రాల నుంచి నియంత్రించి దానిని ఒక ప్రయోగశాలగా కూడా చేసుకుంటున్నారు. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన ప్రైవేటు సంస్థ ఎలాన్ మస్క్ రాకెట్లు సైతం ఒకే కక్ష్యలోకి చేర్చిన సందర్భాలు ఎక్కువగా ఉన్నాయి. అయితే మన ఇస్రో రూపొందించే రాకెట్లు విభిన్నమైన సాఫ్ట్‌వేర్లు కలిగి సరికొత్త పరిశోధనలకు దారులు చూపిస్తున్నాయి. ఇదిలా వుంటే పిఎస్ఎల్‌వి-సి59 అంతరిక్షంలో ప్రవేశ పెట్టిన ప్రోబా3 ఉపగ్రహాల శ్రేణి సైతం ఎంతో విభిన్నమైనది. ఈ ఉపగ్రహాలు సూర్యుడిపై పరిశోధనలు మాత్రమే కాకుండా మానవాళిని రక్షించగలిగే శక్తి కలిగి ఉన్నట్లు శాస్త్రవేత్తలు అంటున్నారు.

సూర్యుని చుట్టూ భూమి తిరిగేటప్పుడు ఒక్కోసారి సౌరతుపాను ప్రమాదం ఏర్పడుతుంటుంది. అటువంటి సమయాన సౌర తుపానులను కొంత ముందే పసిగట్టి భూకేంద్రా లకు సమాచారం అందించే సామర్థ్యం ప్రోబా3 లోని శక్తివంతమైన ఉపకరణాలకు ఉంది. అంటే అయస్కాంత తుపానులు వచ్చేటప్పుడు ముందుగా పసిగట్టిగలిగిన సామర్థ్యం వీటికి ఉంది. దీనివలన ప్రపంచంలోని శాస్త్రవేత్తల సూచనలతో కొన్ని ఎలక్ట్రానిక్ వ్యవస్థలను నిలిపివేసి అయస్కాంత తుపాను ఆగిన తర్వాత మళ్లీ సరిచేసుకునే అవకాశం దొరుకుతుందని అంటున్నారు.



# వయనాడ్‌ను ఆదుకోండి

## హోంమంత్రి అమిత్‌షాను కలిసిన ప్రియాంక

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** ప్రకృతి భీభత్సంలో తీవ్రంగా నష్టపోయిన వయనాడ్ ప్రజలను ఆదుకోవాలని ఎంపి ప్రియాంక గాంధీ ఆధ్వర్యంలో ఎంపిలు కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు వినతిపత్రం అందించారు. కుండపోత వర్షాలతో ఈ ఏడాది జులై 30న వయనాడులో మట్టిపెళ్లలు విరిగిపడి సుమారు 400 మందికి పైగా మృతిచెందిన విషయం తెలిసిందే. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వయనాడును సందర్శించి బాధితులతోమాట్లాడారని ఆయన నుంచి సహాయం అందుతుందని స్థానికులు ఆశించినా ఇంతవరకూ ఏమీ అందలేదని ప్రియాంక మీడియాకు తెలిపారు. వయానడు వరదలకు పాఠశాలలు, ఇళ్లు, వ్యాపారాలు అన్నీ కొట్టుకుపోయాయని బాధితులకు కేంద్రం కాకమరెవరు సాయం చేస్తారని ఆమెప్రశ్నించారు. రాజకీయాలు పక్కనపెట్టి వయనాడు వరద బాధితులకు సహాయం చేయాలని కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను అభ్యర్థించినట్లు తెలిపారు. వివరాలు రప్పించి 24 గంటల్లోనే ఏవిషయం తెలియజేస్తానని అమిత్‌షా చెప్పారని ప్రియాంక విలేకరులకు తెలిపారు.

# బంగ్లా జైళ్ల నుంచి 700 మంది పరార్

**ఢాకా, డిసెంబరు 5:** బంగ్లాదేశ్ విద్యార్థి ఉద్యమం సమయంలో జైళ్లను బద్ధలు కొట్టడంతో పెద్ద సంఖ్యలో కరుడుగట్టిన ఉగ్రవాదులు, ఉరిశిక్ష పడిన హంతకులు పరారయ్యారు. వారిలో 700 మంది ఆచూకీ ఇప్పటికీ తెలియలేదు. ఈ విషయాన్ని ఆ దేశ అధికారులే బుధవారం వెల్లడించారు. నాటి ప్రధాని షేక్ హసీనాపై తిరుగుబాటు సందర్భంగా జరిగిన ఆందోళనల్లో దేశవ్యాప్తంగా 2,200 మంది ఖైదీలు తప్పించుకొన్నారు. ఈ విషయాన్ని జైళ్ల శాఖ చీఫ్ సయిద్ మహమ్మద్ మోతెర్ హోస్సైన్ ధ్రువీకరించారు. వీరిలో దాదాపు 1500 మందిని భద్రతా దళాలు తిరిగి అదుపులోకి తీసుకొన్నాయని పేర్కొన్నారు. పరారీలో ఉన్న 700 మంది ఖైదీల్లో 70 మంది వరకు కరుడుగట్టిన ఉగ్రవాదులు, ఉరిశిక్ష పడిన ఖైదీలు ఉన్నట్లు వెల్లడించారు. జూలై 19న అల్లర్ల సందర్భంగా ఢాకా నగరానికి తూర్పున ఉన్న నార్సింగిలోని జైలుపై వందల మంది దాడిచేసి నిప్పుపెట్టారు. అనంతరం పెద్దసంఖ్యలో ఖైదీలను విడిపించారు. ఆ తర్వాత వారాల్లో మరో నాలుగు జైళ్లపైకూడా దాడులుజరిగాయి. వీటిల్లో కరడుగట్టిన నేరస్థులను ఉంచే కషిమ్‌పుర్ జైలు కూడా ఉంది. పోలీసు శాఖ ప్రతినిధి ఇమామ్ హోస్సైన్ సాగర్ మాట్లాడుతూ పరారీలో ఉన్న ఖైదీల కోసం తీవ్రంగా గాలిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే వీరి సమాచారం దేశంలోని అన్ని పోలీసు స్టేషన్లకు పంపామన్నారు.

# వాయునాణ్యత మెరుగుపడటంతో ఆంక్షల సడలింపు

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** వాయుకాలుష్యకోరల్లో చిక్కుకున్న దేశ రాజధాని ఢిల్లీలోప్రజలు నిత్యం తీవ్ర సమస్యలు ఎదురొనకంటున్నారు. కాలుష్య నియంత్రణకు గ్రేడెడ్‌రెస్పాన్స్ యాక్షన్‌ప్లాన్-4 నిబంధనలు విదించడం కాస్త సత్ఫలితాలు ఇచ్చాయి. దీనితో గ్రాప్ యాక్షన్‌ప్లాన్ నిబంధనలు కొంతమేర సడలించింది. ఢిల్లీ ఎన్సీఆర్‌పరిధిలో వాయుకాలుష్యాన్ని అరికట్టేందుకు తీసుకున్నచర్యలపై న్యాయస్థానం విచారణ చేపట్టింది. గతనెల రోజులుగా కాలుష్యం కారణంగా జనజీవనం అస్తవ్యస్తంగామారింది. తాజాగా గాలి నాణ్యత సూచీలో మెరుగుదల కనిపించింది. దీనితో గ్రాప్-4 ఆంక్షల సడలింపునకు న్యాయస్థానం అనుమతినిచ్చింది. పంజాబ్, హర్యానాల్లో వరికంకులు కాల్చడం వల్లనే కాలుష్యంపెరిగిందని అధికారులు చెపుతున్నారు.

# గాజాపై తీర్మానంలో ఉగ్రవాదం, హమాస్ అంశాలుండాలి

## విదేశాంగ మంత్రి జైశంకర్



**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** గాజా సమస్యకు ద్విదేశ పరిష్కారానికి భారత్ మద్దతు ఇస్తుందని విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టం చేశారు. ఆయన పార్లమెంట్‌లో నేడు ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. గాజాపై చేసే ఏ తీర్మానంలో అయినా ఉగ్రవాదం, హమాస్ బందీల అంశం ప్రస్తావించకపోతే అది వాస్తవిక పరిస్థితిని ప్రతిబింబించదు, సమతౌల్యంగా ఉండదని చెప్పారు. భారత్ స్వయంగా ఉగ్రవాద బాధిత దేశం. అలాంటిది మనమే ఉగ్రవాదాన్ని విస్మరించడం, తక్కువగా చూపడం వంటివి మన ప్రయోజనాలకు విరుద్ధం. ఎటువంటి తీర్మానాన్ని అయినా అందులో వాడిన పదాలతో సహా పరిపక్వతతో భారత్ చూస్తుంది. ఉగ్రవాదాన్ని, ప్రజలను బంధించడాన్ని న్యూఢిల్లీ ఖండిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఏ దేశానికి సాధారణ పౌరుల ప్రాణాలను కూడా దృష్టిలో ఉంచుకోవాలి. మానవీయ చట్టాలకు, కాల్పుల విరమణకు, హింస ముగింపునకు భారత్ మద్దతు ఇస్తుంది అని విదేశాంగ మంత్రి పేర్కొన్నారు.

ఇక ఇజ్రాయెల్‌లో రక్షణ సహకారంపై ఆయన మాట్లాడుతూ దీనికి సంబంధించిన నిర్ణయాలు జాతీయ భద్రతా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని తీసుకొంటామన్నారు. జాతీయ భద్రతా ప్రయోజనాల విషయంలో ఇజ్రాయెల్‌తో బలమైన బంధం ఉంది. మన భద్రత ప్రమాదంలో పడిన సందర్భాల్లో అండగా నిలిచిన దేశం అది. మనం జాతీయ భద్రతా ప్రయోజనాలను బట్టి ఓ నిర్ణయం తీసుకొంటాం అని పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌లో యూఎన్ఆర్ఎడబ్ల్యు సంస్థను బ్యాన్ చేయడంపై భారత్ వైఖరిని టిఎంసి నేత సాకేత్ గోపాల్ ప్రశ్నించారు. ఆ సమయంలో వెస్ట్‌బ్యాంక్‌లో అక్రమ సెటిల్మెంట్లపైనా విదేశాంగ మంత్రి స్పందించాలని కోరారు. దీనికి జైశంకర్ సమాధానమిస్తూ యూఎన్ఆర్ ఎడబ్ల్యూకు మద్దతు ఇవ్వడంతోపాటు సహకరించాలని భారత్ నిర్ణయించింది. దీనికే కట్టుబడి ఉంటాము.

తాజాగా ఆ సంస్థకు సాయం కూడా పంపించాము అని పేర్కొన్నారు. ఆ సంస్థకు ఏటా అయిదు మిలియన్ డాలర్ల సాయం పంపిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. పాలస్తీనా ప్రజలకు అవసరమైన సాయం భారత్ నుంచి అందుతోందన్నారు. 70 మెట్రిక్ టన్నుల సహాయ సామగ్రి, 16.5 మెట్రిక్ టన్నుల ఔషధాలను పంపించినట్లు చెప్పారు.

# సామాజిక విభజనకు పాల్పడే వ్యక్తులతో ప్రమాదం

## యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్



**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** ఉత్తరప్రదేశ్‌లోని సంభల్ అల్లర్ల అంశం రాజకీయ దుమారం రేపుతున్న వేళ ఆ రాష్ట్ర సిఎం యోగి ఆదిత్యనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో అయోధ్య, ఇటీవల సంభల్, బంగ్లాదేశ్‌లో చోటు చేసుకున్న పరిణామాలను ఉటంకిస్తూ ప్రజల మధ్య చిచ్చుపెట్టి, సామాజిక విభజనకు పాల్పడే వ్యక్తులు అన్ని చోట్ల ఉన్నారని, వాళ్లతో చాలా ప్రమాదమని అన్నారు. అయోధ్యలో నిర్వహించిన రామాయణ్ మేళాలో ఆయన మాట్లాడుతూ సమాజాన్ని ఏకతాటిమీదకు తీసుకొచ్చిన వ్యక్తి రాముడని కొనియాడారు. సమాజాన్ని విభజించే కుట్రలను మనం గతంలోనే తిప్పి కొట్టి ఉంటే, ఈ దేశం వలస రాజ్యమై ఉండేది కాదు. మన మధ్య విభేదాలు సృష్టించిన వారు విజయం సాధించారు. కులం పేరుతో ప్రజల మధ్య విభజనలు సృష్టించి ఐక్యతను నీరుగారుస్తున్న వ్యక్తులు ఇప్పటికీ సమాజంలో ఉన్నారు అంటూ కుల గణన చేపట్టాలని డిమాండ్ చేస్తున్న ప్రతిపక్ష పార్టీలపై ఆదిత్యనాథ్ విరుచుకు పడ్డారు. ఈ సందర్భంగా పొరుగుదేశం బంగ్లాదేశ్‌లో చోటు చేసుకున్న పరిస్థితులను యోగి ప్రస్తావించారు. అక్కడి మైనారిటీలైన హిందువులపై జరుగుతున్న దాడులను ఖండించారు. హిందూ సాధువు చిన్మయ్ కృష్ణదాస్‌పై దేశద్రోహ నేరారోపణలు మోపి అరెస్టుచేయడాన్ని తప్పుబట్టారు. అక్కడి మైనారిటీలకు తగిన రక్షణ కల్పించాల్సిన అవసరముందన్నారు. సంబల్‌లో అల్లర్ల వెనుక బిజెపి ప్రమేయం ఉందంటూ ప్రతిపక్ష సమాజ్‌వాది పార్టీ నేత అఖిలేశ్ యాదవ్ ఆరోపణలపైనా ఆదిత్యనాథ్ స్పందించారు. సమాజ్‌వాది పార్టీ నేతలు సోషలిస్ట్ సిద్ధాంత కర్త రామ్ మనోహర్ లోహియా గురించి మాట్లాడతారని, కానీ ఆయన భావజాలాన్ని మాత్రం అనుసరించరని విమర్శించారు. రాజకీయ నాయకులకు లోహియా ఓ దిక్సూచి లాంటివారు. నిజమైన సోషలిస్టు.

తన వారసులపైనా, సంపదపైనా ఏ మాత్రం వ్యామోహం లేని వ్యక్తి. కానీ ఇప్పటి సోషలిస్టులు రాజవంశీయులు. గూండాలు, నేరస్తుల మద్దతు లేకుండా వారు ముందుకు ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేరు. అవి లేకపోతే నీటి నుంచి తీసిన చేపపిల్లలా గిలగిలా కొట్టుకుంటారు అని ఎద్దేవా చేశారు.

# నాసా చీఫ్‌గా ప్రైవేట్ వ్యోమగామి జేర్డ్ ఐజాక్‌మెన్

## మస్క్‌కు బిజినెస్ ఫ్రెండ్.. ట్రంప్ మరో కీలక ఎంపిక



**వాషింగ్టన్, డిసెంబరు 5:** అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధమవుతున్న రిపబ్లికన్ నేత డొనాల్డ్ ట్రంప్ తన పాలకవర్గంలో నియామకాల జోరు కొనసాగిస్తున్నారు. తాజాగా అగ్రరాజ్య అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా తదుపరి చీఫ్‌గా బిలియనీర్, ప్రైవేట్ వ్యోమగామి జేర్డ్ ఐజాక్‌మెన్‌ను నామినేట్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈయన స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్‌మస్క్ వ్యాపార సహచరుడు కావడంతో ఈ ఎంపిక చర్చనీయాంశంగా మారింది. 'వ్యాపారవేత్త, దాత, పైలట్, వ్యోమగామి అయిన జేర్డ్ ఐజాక్ మెన్‌ను నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేటర్‌గా నామినేట్ చేస్తున్నందుకు ఆనందంగా ఉంది. ఆయన నాయకత్వంలో నాసా మిషన్ మరింత పురోగతి సాధిస్తుంది. స్పేస్‌సైన్స్, టెక్నాలజీలో సరికొత్త లక్ష్యాలను చేరుకుంటుందని విశ్వసిస్తున్నా' అని ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో రాసుకొచ్చారు.

**ఎవరు ఈ జేర్డ్ ఐజాక్‌మెన్?**

'షిఫ్ట్ 4 పేమెంట్స్' కంపెనీ సిఇఒగా ఉన్న 41 యేళ్ల ఐజాక్‌మెన్.. తన 16వ యేటలోనే ఈ కంపెనీని ప్రారంభించారు. ప్రభుత్వం, రాజకీయాలతో పెద్దగా పరిచయాలు లేని ఆయనకు రెండుసార్లు అంతరిక్షంలోకి వెళ్లిన అనుభవం ఉంది. అంతరిక్షంలో స్పేస్‌వాక్ చేసిన తొలి ప్రైవేట్ వ్యోమగామిగా గుర్తింపు సాధించారు. ఈ యేడాది సెప్టెంబరులో స్పేస్‌ఎక్స్ సంస్థ 'పొలారిస్ ప్రాజెక్టు కింద ఫాల్కన్-9 రాకెట్‌లో నలుగురు వ్యోమగాములను నింగిలోకి పంపిన సరికొత్త చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. వారిలో ఒకరైన ఐజాక్‌మెన్ క్యాప్సుల్ నుంచి బయటకు వచ్చి స్పేస్‌వాక్ చేశారు. ప్రొఫెషనల్ వ్యోమగాములు కాకుండా.. అంతరిక్షంలో స్పేస్‌వాక్ నిర్వహించిన తొలి వ్యక్తిగా ఆయన చరిత్ర సృష్టించారు.

ఇక, స్పేస్‌ఎక్స్ కార్యకలా పాల్లోనూ ఐజాక్‌మెన్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. 2021లో ఈ కంపెనీ చేపట్టిన ఇన్స్పిరేషన్ 4 ఆర్బిటల్ మిషన్‌కు ఈయన సొంతంగా 200 మిలియన్ డాలర్లు ఇచ్చినట్లు సమాచారం. ఈ ప్రాజెక్టుకు కమాండర్‌గానూ వ్యవహరించి తొలిసారి అంతరిక్షంలోకి వెళ్లొచ్చారు.

# భారత్‌లో పెట్టుబడులు, ఉత్పత్తియూనిట్లు స్థాపిస్తాం: పుతిన్

**మాస్కో, డిసెంబరు 5:** ప్రధానిమోడీ విధానాలు ప్రణాళికలు పెట్టుబడిదారులను ఆకర్షించేవిధంగా ఉన్నాయని, ఇకపై రష్యా కూడా భారత్‌లో మేకిన్ ఇండియాను ఫాలో అవుతుందని, రష్యాకంపెనీల ఉత్పత్తి కేంద్రాలను భారత్‌లో కూడా ఏర్పాటుచేస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ అన్నారు.

ప్రధాని మోడీ నేతృత్వంలో స్థిరమైన పాలసీ విధానాలు భారత్‌ను మరింత ముందుకు నడిపిస్తున్నట్లు పుతిన్ వ్యాఖ్యలుచేసారు. ప్రధాని మోడీ భారత్ ఫస్ట్ విధానాలు ఎంతో మంచివని అన్నారు. మాస్కోలో జరిగిన పెట్టుబడుల సదస్సులో పుతిన్ మాట్లాడుతూ ప్రధానిమోడీ మేకిన్ ఇండియా కార్యాచరణ భారత్‌ను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టిందని అన్నారు. రష్యా కంపెనీ రోస్నెట్ ఇటీవలే 20 బిలియన్ డాలర్ల మేర భారత్‌లోపెట్టుబడులు పెట్టిందన్నారు.

దేశ అవసరాలకు తగినట్లుగా ప్రధాని విధివిధానాలున్నాయని అందువల్లనే భారత్ శరవేగంగా వృద్ధిని సాధిస్తోందని చెప్పారు. అంతేకాకుండా దేశప్రజల సంక్షేమానికి మోడీ ఎంతో కృషిచేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా చిన్నమధ్యతరహా పరిశ్రమలకు కూడా మోడీ ప్రభుత్వం ఎంతోప్రోత్సాహం ఇస్తోందని పుతిన్ చెప్పారు. చిన్నపరిశ్రమల వృద్ధికి బ్రిక్స్‌దేశాలు సమిష్టిగా కృషిచేయాలని సభ్యదేశాలు కీలక రంగాలను గుర్తించి వచ్చే ఏడాది బ్రెజిల్‌లోజరిగే సదస్సులో పరస్పర ప్రోత్సాహం అందించుకునేందుకు కృషిచేయాలన్నారు. బ్రిక్స్‌దేశాలకు పెట్టుబడుల ఫోరం వేదికగానే ఈ పిలుపునిస్తున్నట్లు పుతిన్ అన్నారు. బ్రిక్స్‌దేశాలతోకలిసి రష్యా అభివృద్ధి బాగస్వామికంగా ముందుకు వెళుతుందని చెప్పారు. గ్లోబల్‌సౌత్, గ్లోబల్ ఈస్ట్‌ఆర్థికాభివృద్ధికి బ్రిక్స్ కూటమి కృషి కీలకంకాగలదని అన్నారు.





# 11 మందితో హేమంత్‌సోరెన్ కేబినెట్

## మంత్రులుగా రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** రాష్ట్రముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారంచేసిన ఆరురోజులకు జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ తన మంత్రివర్గ విస్తరణచేపట్టారు. మొత్తం 11మంది మంత్రులుగా గురువారం ప్రమాణస్వీకారంచేసారు. కొత్తగా తీసుకున్నవారిలో నలుగురు కాంగ్రెస్; ఆరుగురు జెఎంఎం ఒకరు ఆర్జెడి నుంచి ఉన్నారు. జెఎంఎం కాంగ్రెస్ పార్టీలు పాత మంత్రివర్గంలో తమ సభ్యులు 50శాతం మందిని ఉపసంహరించారు. కొత్తముఖాలకు ఛాన్స్ ఇచ్చారు.

కొత్త మంత్రివర్గంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాధాకృష్ణకిశోర్‌కూడా ఉన్నారు. గవర్నర్ సంతోష్ గాంగ్వార్ రాజ్ భవన్‌లో వీరందరిచేత ప్రమాణంచేయించారు. కాంగ్రెస్ కోటా కింద ప్రమాణాలుచేసినవారిలో దీపికా పాండేసింగ్, శిల్పినేహా టిర్కీ, డాక్టర్ ఇర్ఫాన్ అన్సారిలు ఉన్నారు.

జార్ఖండ్ ముక్తి మోర్చానుంచి ప్రమాణం చేసిన వారిలో దీపికా బిరువా, చామ్రా లిండా, రామ్‌దాస్ సోరెన్; హఫిజుల్ హసన్, యోగేంద్ర ప్రసాద్; సుదివ్యకుమార్‌సోనులు ఉంటే సంజయ్ యాదవ్ ఆర్జెడి తరపున సోరెన్ మంత్రివర్గంలో ఉన్నారు. 11 మందిని మంత్రివర్గంలోకి తీసుకోవడంతో ఇక జార్ఖండ్‌లో కేబినెట్ ఏర్పాటు పూర్తిచేసినట్లయింది. కొత్త ప్రభుత్వంలో నలుగురు ఎమ్మెల్యేలు సంతాల్‌పరగణ ప్రాతంనుంచి మంత్రులుగా ఉన్నారు. జెఎంఎం, కాంగ్రెస్ పార్టీలు ఈప్రాంతానికి చెందినవారికే మంత్రి పదవులకు సూచించాయి.

# ప్రత్యక్ష రాజకీయాలనుంచి ఢిల్లీ స్పీకర్ నిష్క్రమణ

## ఆప్ జాతీయ కన్వీనర్‌కు లేఖరాసిన రామ్‌నివాస్ గోయల్



**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ షహద్ర ఎమ్మెల్యే రామ్‌నివాస్ గోయల్ గురువారం తాను రాజకీయాలనుంచి రిటైర్ అవుతున్నట్లుప్రకటించారు. ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్‌కు ఆయన ఈమేరకు లేఖరాసారు. 76 ఏళ్ల గోయల్ స్పీకర్‌గా ఢిల్లీ అసెంబ్లీలో కొనసాగారు. పార్టీకి సేవలందిస్తానని, ఎన్నికల రాజకీయాలనుంచి మాత్రం నిష్క్రమించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఢిల్లీ అసెంబ్లీకి వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్న క్రమంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రామ్‌నివాస్‌గోయల్ నిష్క్రమణం తీవ్ర చర్చకు దారితీసింది. గడచిన పదేళ్లుగా తాను పార్టీకి ప్రభుత్వంలోను సేవలందించానని, ఎమ్మెల్యే స్పీకర్‌గా తన శక్తివంచలేకుండా కృషిచేసానని అన్నారు. మీరంతాకూడా తనకు ఎంతో గౌరవం ఇచ్చారని సేవలందించే అవకాశం కల్పించారని అన్నారు. పార్టీ ఎమ్మెల్యేలుకూడా తనను ఎంతో గౌరవించారని, ఇందుకు సర్వదా కృతజ్ఞుడనని అన్నారు. ప్రస్తుతం వయోభారం రీత్యా తాను ఎన్నికల రాజకీయాలనుంచి తప్పుకోవాలనుకుంటున్నానని, అయితే ఆప్ లోనే కొనసాగుతా నని, పార్టీకి సేవలంది స్తానని చెప్పారు. పార్టీ పరంగా ఎలాంటి బాధ్యతలు అప్ప గించినా సేవలంది స్తానన్నారు. రామ్‌నివాస్ నిష్క్రమణం మాకు ఎంతో ఉద్విఘ్న క్షణాలని ఆయన మార్గదర్శనం తమను సవ్యదిశగా నడిపించిందని కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. ఆయనఆరోగ్యం, వయోభారం వల్లనే ప్రత్యక్షరాజకీయాలనుంచి తప్పుకోవాలని భావించారని ఆయన నిర్ణయాన్ని గౌరవిస్తామని కేజ్రీవాల్ అన్నారు. 2025 తొలినాళ్లలోనే ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతాయి. 70 స్థానాల్లో 62 స్థానాలను ఆప్ గెలుచుకుని ఏకైక అతిపెద్దపార్టీగా అవతరించి ప్రభుత్వం ఏర్పాటుచేసింది.

# సిద్ధిఖీ కంటే ముందే సల్మాన్ హత్యకు ప్లాన్

## దర్యాప్తు బృందానికి వెల్లడించిన షూటర్

**ముంబయి:** ఎన్సీపి నేత బాబా సిద్ధిఖీ కంటే ముందే బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్‌ఖాన్‌ను హత్య చేయాలని షూటర్లు ప్లాన్ చేశారట. కానీ అది సాధ్యం కాకపోవడంతో బాబా సిద్ధిఖీని హత్య చేసినట్లు దర్యాప్తు బృందాలు గుర్తించారు. ఈ కేసుకు సంబంధించి నిందితుల ఇంటరాగేషన్‌లో ఈ విషయాలు బయటపడినట్లు తెలుస్తోంది. తమ హిట్‌లిస్ట్‌లో సల్మాన్ ఖాన్ టాప్‌లో ఉన్నట్లుషూటర్ దర్యాప్తు బృందానికి వెల్లడించాడు.

తొలుత ఆయన్నే హత్య చేయాలని తమకు ఆదేశాలున్నాయని చెప్పాడు. ఈ క్రమంలో నిందితులు ఆయన ఇంటి వద్ద రెక్కీ కూడా నిర్వహించారు. కానీ ఆయన భద్రతా వలయంను దుర్భేద్యంగా ఉండటంతో తాము బాబా సిద్ధిఖీని టార్గెట్ చేసినట్లు తెలిపాడు. దీనికి సంబంధించిన వాంగ్మూలాలు, డిజిటల్ ఆధారాలను కూడా అధికారులు సేకరించారు. లారెన్స్ బిష్ణోయ్‌గ్యాంగ్ ఇప్పటికే సల్మాన్‌ఖాన్‌ను హత్య చేస్తామని బెదిరించడంతో ఆయనకు వై ప్లస్ కేటగిరి భద్రతను కల్పించారు. ప్రస్తుతం రెండు ఎస్కార్ట్ వాహనాలతో సహా దాదాపు 60 మంది సిబ్బంది ఆయన రక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

అక్టోబర్ 12న ముంబయిలోని బాంద్రా వద్ద జీషాన్ సిద్ధిఖీ కార్యాలయ సమయంలో బాబా సిద్ధిఖీని షూటర్లు కాల్చి చంపిన విషయం తెలిసిందే. వాస్తవానికి ఆ సమయంలో జీషాన్ అక్కడ లేకపోవడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. హంతకుల హిట్‌లిస్ట్‌లో అతడు కూడా ఉన్నాడు. మహారాష్ట్ర వ్యవస్థీకృత నేర నియంత్రణ చట్టం కింద అన్మోల్ బిష్ణోయ్ పేరును అధికారులు చేర్చారు. ప్రస్తుతం అతడు అమెరికాలోని జైల్లో ఉన్నట్లు సమాచారం. ఇతడే ముగ్గురు షూటర్లకు బ్రెయిన్ వాష్ చేసి బాబా సిద్ధిఖీ హత్యకు ప్రేరేపించినట్లు తెలుస్తోంది.

# హత్యాయత్నంతో బాదల్‌కు జడ్‌ప్లస్ భద్రత

**చండీఘర్, డిసెంబరు 5:** తనపై హత్యాయత్నం జరిగిన తర్వాత మరుసటిరోజు కూడా శిరోమణి అకాలిదళ్ నాయకుడు టంఖా విధులు నిర్వహించారు. అలాగే స్వర్ణదేవాలయం బయట సేవాదార్ విధులు కూడా నిర్వహించారు. ఈసారి కేంద్ర బలగాలు భారీ ఎత్తున బందోబస్తు ఏర్పాట్లుచేసాయి. తక్త్ కేశ్‌ఘర్‌సాహిబ్‌వద్ద సేవాదార్ విధుల సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటుచేసారు. పంజాబ్‌లోని రూప్‌నగర్ జిల్లాలోని మందిరవద్ద ఈ సేవాదార్ విధులు నిర్వహించారు. సుఖ్‌బీర్‌సింగ్ బాదల్‌కు ఇప్పటికే జడ్‌ప్లస్ కేటగిరీ భద్రత ఉంది. గురువారం ఆనంద్‌పూర్ సాహిబ్ మందిరం వద్దకు వచ్చారు. చుట్టూగట్టిభద్రతా వలయం, రాష్ట్రపోలీసులు, పారామిలిటరీ సిబ్బంది ఆయనకు రక్షణగా వచ్చారు. బల్లెం చేతపట్టి గురుద్వారా ప్రవేశ ద్వారం వద్దసేవాదార్ యూనిఫాం ధరించి బాదల్ సేవాదార్ విధులు నిర్వహించారు. ఆయన భార్య హర్‌సిమ్రత్‌కౌర్‌తోకలిసి కీర్తనలు విన్నారు. కుమారుడు అనంత్‌వీర్‌సింగ్ బాదల్ మొత్తం కుటుంబం గురుద్వారాలో వంటపాత్రలు శుభ్రంచేసారు. హత్యాయత్నం జరగడంతో రాష్ట్రపోలీసులు గట్టిబందోబస్తు ఏర్పాటుచేసారు. ఎస్ఎస్‌పి రూప్‌నగర్ గుల్నీత్‌సింగ్ ఖురానా మాట్లాడుతూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసామన్నారు. సాదాసీదా దుస్తుల్లో ఉన్న పోలీసులను కూడా నియమించామని, మొత్తం వీరంతా అక్కడిపరిస్థితిని గమనిస్తారన్నారు. బాదల్‌తోపాటు అకాలిదళ్ నాయకులు, కార్యకర్తలు కూడా గురుద్వారాకు వచ్చారు. మతపరమైన శిక్ష అనుభవిస్తున్న బాదల్ స్వర్ణదేవాలయంతోపాటు అనేక సిక్కు గురుద్వారాల్లో కూడా ఆయన సేవాదార్‌విధులు నిర్వహించారు. సుఖ్‌బీర్‌సింగ్‌కు ఇచ్చిన జడ్‌ప్లస్ కేటగిరీలో 36 మంది ఉంటారు. వారిలో పదిమందికిపైగా సిఆర్‌పిఎఫ్ కమాండోలు ఉంటారు.

# పల్లవరం కంటోన్మెంట్‌లో కలుషిత నీటిసరఫరా

## ఇద్దరు మృతి, 35 మందికి అస్వస్థత

**చెన్నై, డిసెంబరు 5:** తమిళనాడులోని పల్లవరం కంటోన్మెంట్‌పరిసరాల్లో రక్షిత మంచినీటిలో కలుషితనీరు కలిసిపోయి ఆ నీటిని సేవించడం వల్ల ఇద్దరు మృతిచెందగా 35 మంది తీవ్ర అస్వస్థతకు లోనయ్యారు. మృతులు తిరువీధి(54), ఎం మోహనరంగం (43)గా గుర్తించారు. పల్లవరంలోని కోయిల్‌వీధికి చెందిన వారు ఒకరు కాగా మంగాడునుంచి వచ్చి కామ రాజనగర్‌లో ఉంటున్న తాత్కాలిక నివాసితుడు మరొకరని రెవెన్యూ అధికారులు తెలిపారు. పల్లవరం కంటోన్మెంట్; మల్లైమేడు, కామరాజనగర్ ప్రాంతాల్లో ప్రజలకు వాంతులు, విరేచనాలతో బాధపడుతు ఆసుపత్రులకు వచ్చారని వైద్యులు తెలిపారు. ఈలక్షణాలు విషాహారం సేవించడం, కలుషిత నీరుతాగడంవల్లనే జరిగినట్లు ధృవీకరించారు. మృతుల మరణాలకు అసలు కారణం ఏదయినా ఉందా అన్నకోణంనుంచి కూడా పోస్టుమార్టంతో నిర్వహించనున్నట్లు తెలిపారు.

# వైవి సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్

**- కాకినాడ సెజ్, పోర్టు లాక్కొన్నారన్న కేసులో తనను బలవంతంగా ఇరికించారంటూ అభియోగం**

**విజయవాడ,డిసెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి::** కాకినాడ సెజ్, పోర్టు లాక్కొన్నారన్న కేసులో ఏ1గా ఉన్న వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్‌రెడ్డి హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యవహారంలో తనకు సంబంధం లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. తమతో పాటు తమ కుటుంబసభ్యులపైనా అక్రమ కేసులు పెడతామని, అరెస్టు చేసి జైలుకు పంపిస్తామని, తమ వ్యాపారాల్ని మూయించేస్తామని బెదిరించి ఆస్తులు రాయించుకున్నారని బాధితుడు కర్నాటి వెంకటేశ్వరరావు (కేవీ రావు) సీఐడీకి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు చేపట్టిన సీఐడీ జగన్‌మోహన్‌రెడ్డికి వరుసకు సోదరుడైన వై.విక్రాంత్‌రెడ్డి, వైఎస్సార్సీపీ ఎంపీ వి.విజయసాయిరెడ్డి, ఆయన అల్లుడి సోదరుడు, అరబిందో సంస్థ ప్రతినిధి పి.శరత్‌చంద్రారెడ్డి, పీకేఎఫ్ శ్రీధర్ అండ్ సంతానం ఎల్‌ఎల్‌పీ ఆడిట్ సంస్థలు, అరబిందో రియాల్టీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, దాని డైరెక్టర్లు, ఇతరులను ఈ కేసులో నిందితులుగా చేర్చింది. ఈ క్రమంలో కేవీరావు ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన సీఐడీ విక్రాంత్ రెడ్డిని ఏ1గా ఎఫ్‌ఐఆర్ లో చేర్చింది. కాకినాడ సీ పోర్ట్స్ లిమిటెడ్, కాకినాడ సెజ్‌లోని 3,600 కోట్ల రూపాయలు విలువైన వాటాలను కర్నాటి వెంకటేశ్వరరావు (కేవీ రావు) నుంచి గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో బలవంతంగా లాగేసుకున్నారంటూ సీఐడీ నమోదు చేసిన కేసులో వీరు కీలక నిందితులుగా ఉన్నారు. వాటాలు రాసివ్వకపోతే అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిస్తామంటూ కర్నాటి వెంకటేశ్వరరావును బెదిరించి, భయపెట్టి అత్యధిక శాతం షేర్లను అరబిందో సంస్థ పరం చేశారనేది వీరిపై ప్రధాన అభియోగంగా ఉంది.

ఇప్పటికే ఈ కేసులో వైఎస్సార్సీపీ ఎంపీ విజయసాయిరెడ్డిపై ఏపీ సీఐడీ విభాగం లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేసింది. ఆయనతో పాటు ఆ పార్టీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్‌రెడ్డి,

అరబిందో యజమాని పెనక శరత్‌చంద్రారెడ్డి పైనా ఎల్‌వోసీ ఇచ్చింది. వీరు ముగ్గురూ విదేశాలకు పారిపోకుండా ముందు జాగ్రత్తగా ఈ సర్క్యులర్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో ముందస్తుబెయిల్ కోసం విక్రాంత్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు.



పౌరసరఫరాల శాఖ ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియపై వర్చువల్‌గా సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి

# రైతుల నుండి నిరంతరంగా ధాన్యం కొనుగోలు

## సిఎం చంద్రబాబునాయుడు

రైతుల నుండి ధాన్యం కొనుగోలు క్రమం తప్పకుండా నిరంతరం చేపడతామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నచిన్న సమస్యలు సాకుగా చూపి రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునేది లేదన్నారు. ఉండవల్లి నివాసం నుంచి పౌరసరఫరాల శాఖ ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.వర్చువల్‌గా నిర్వహించిన ఈ సమావేశంలో 26 జిల్లాల కలెక్టర్లు, సివిల్ సప్లై శాఖ అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, దెండ్ల మనోహర్, అచ్చెన్నాయుడు సీఎం చంద్రబాబుకు వివరించారు. సమావేశంలో చోటు చేసుకున్న అంశాలను సీఎంవో మీడియాకు శుక్రవారం విడుదల చేసింది. ఏ ఒక్క చోటా ధాన్యం కొనుగోలు జరగలేదన్న మాట ఉత్పన్నం కాకూడదని స్పష్టం చేశారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడమని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలు సమయంలో రైతులు పడ్డ ఇబ్బందులు అన్నీఇన్నీ కావని అన్నారు. నాటి పరిస్థితులు పునరావృతం కాకుండా చక్కదిద్ది రైతుల నుండి సకాలంలో ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. గత ప్రభుత్వంలో కొనుగోలు చేసిన నెలకు కూడా ధాన్యం డబ్బులు రైతులకు అందేవి కావని, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 24 గంటల్లోపే ధాన్యం డబ్బులు రైతులు ఖాతాల్లో వేస్తున్నామని, దీన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తామని అన్నారు. ధాన్యం సంచుల సమస్యలు కూడా తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. గత ప్రభుత్వం గతేడాది 71,002 మంది రైతుల నుండి 4,43,904 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేయగా.... ఈ యేడాది ఇప్పటి వరకు 1,30,580 మంది రైతుల నుండి 9,14,680 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి సకాలంలోనే డబ్బులు రైతులకు అందించామని అధికారులు వివరించారు. రాష్ట్రంలో ఇప్పటికే తొమ్మిది లక్షల 91వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు రూ.2,283 కోట్లు నగదు చెల్లించామన్నారు. ఇందులో రూ.2,067 కోట్లు సొమ్మును ధాన్యం విక్రయించిన రైతులకు 24 గంటల్లోనే చెల్లించినట్లు తెలిపారు. తుఫాను నేపథ్యంలో 40 రోజులపాటు జరగాల్సిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ కేవలం మూడు రోజుల్లో హడావిడిగా జరుగుతున్న నేపథ్యంలో ఎదురైన సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరిస్తున్నామన్నారు.

# కాకినాడ పోర్టు వ్యవహారంపై సిబిఐతో విచారణ జరిపించాలి

**- వైఎస్సార్సీ ఎంపి విజయసాయిరెడ్డి**

**విజయవాడ,డిసెంబరు 5,ప్రభాతవార్త** ప్రతినిధి: కాకినాడ పోర్టు వ్యవహారంపై 1997 నుంచి దర్యాప్తు జరిపించాలని వైకాంగ్రెస్ ఎంపీ విజయసాయి రెడ్డి డిమాండ్ చేశారు. జగన్‌తో పాటు,తనపై పగతోనే అక్రమ కేసులు పెడుతున్నారని విజయసాయి ఆరోపించారు. విజయసాయి రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సంచలన వ్యాఖ్యలు చేశారాయన. కాకినాడ పోర్టును ఏడీబీ నిధులతో ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ పోర్టును చంద్రబాబు ప్రైవేటుపరం చేశారని విజయసాయి రెడ్డి ఆరోపించారు. కాకినాడ పోర్టును కేవీరావుకు కట్టబెట్టారని ఆరోపించారు. కేవీరావును దొడ్డిదారిన సీఎండీ స్థానంలో కూర్చోబెట్టారన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్నారంటూ కూటమి ప్రభుత్వం విమర్శలు గుప్పించారు.

అన్యాయం జరిగితే నాలుగున్నరేళ్ల నుంచి కేవీరావు ఏం చేస్తున్నారని విజయసాయి ప్రశ్నించారు. చంద్రబాబు రాగానే ఫిర్యాదు చేయడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. చంద్రబాబు మరో నాలుగున్నరేళ్ల అధికారంలో ఉంటారన్న విజయసాయి.. తాము అధికారంలోకి వచ్చాక ఆయనకు జైలు తథ్యం అని వ్యాఖ్యానించారు. సింగపూర్‌లో బ్రోకర్ పనులు చేసే వ్యక్తి కేవీరావు అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు, కేవీరావుపై హైకోర్టులో పరువునష్టం కేసు వేస్తానని అన్నారు విజయసాయి. తనకు లుకౌట్ నోటీసులు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. తాను బయటకు వెళ్లాలంటే సీబీఐ అనుమతి అని గుర్తు చేశారు.

# ఏడుగంగమ్మల జాతరకు దక్షిణకైలాసం ముస్తాబు

## కొత్త కమిటీలు: ఏర్పాట్లలో ఉత్సాహం

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 5 ప్రభాతవార్త** ఒ వైపు తుఫాను ప్రకటనలు దడపుట్టిస్తుంటే మరో వైపు జారత కమిటిలు ఏర్పాట్లులో తలమునకలై ఉన్నారు. ఈ ఏడాది కొత్త ప్రభుత్వం కొత్త అధికారులు,కొత్త జాతర కమిటిలతో యువకులు ఉత్సాహంగా పరుగులు తీస్తున్నారు. అప్పడే రోడ్ల మీద జయరామారావు వీది, రిపబ్లిక్‌క్లబ్ వద్ద చలువు పందిళ్ల వెలిసాయి. ఈ నెల 8 రాత్రి చాటింపు కార్యక్రమాలకు సిద్ధం చేస్తున్నారు. ముత్యాలమ్మగుడివీధిలో విద్యుత్ శాఖ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించారు.ఇప్పటికే ఏడుగంగమ్మలు నిల్పు స్థలంలో కన్నులు మిరుమిట్లు కొల్పొనట్లు ముస్తాబు చేస్తున్నారు. రంగు రంగుల పూల అలంకారాలతో ముస్తాబు చేస్తున్నారు. క్షేత్రంగా దక్షిణకైలాసంగా భాసిల్లుతున్న శ్రీకాళహస్తిలో ఏడుగంగమ్మల జాతర అత్యంత వైభవంగా నిర్వహించడానికి సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈనెల 12,13వ తేదీల్లో ఏడుగంగమ్మల జాతర అంగరంగ వైభంగా జరుగుతుంది. రాష్ట్రంలోనే శ్రీకాళహస్తి పట్టణంలో నిర్వహించే ఏడుగంగమ్మల జాతర అత్యంత ప్రసిద్ది చెందింది. ఎక్కడైనా జాతరలు వేసవికాలంలో నిర్వహించడం ఆనవాయితీ. అయితే శ్రీకాళహస్తిలో ఏడుగంగమ్మల జాతరను శీతాకాలంలో డిసెంబర్ మొదటి, లేదా రెండోవారంలో నిర్వహించడం ప్రత్యేకత. అంతేకాక జాతర అంటే మూలస్థానంలో అమ్మవారిని కొలువుదీర్చి పూజలు నిర్వహించి సంబరాలు నిర్వహించుకోవడం జరుగుతుంది. అయితే గంగాజటాధరుడు కొలువుదీరిన దక్షిణకైలాసంలో గంగమ్మతల్లి ఏడు రూపాలుగా భక్తులకు దర్శనమిస్తూ ఏడు ప్రాంతాల్లో కొలువుదీరి భక్తజన కొంగుబంగారంగా భాసిల్లుతూ కోరిన కోర్కెలుతీర్చే అమ్మవారిగా విశ్వరూపిణిగా దర్శనమివ్వడం ఈ ఏడుగంగమ్మల జాతర ప్రత్యేకత. ఏడు గంగమ్మల జాతరను ఆయా జాతర కమిటీలు ఏర్పడి పోటాపోటీగా గంగమ్మలను అలంకరించేందుకు చర్యలుతీసుకుంటున్నారు. ఈనేపథ్యంలో ఆయా జాతర కమిటీల ఆధ్వర్యంలో పట్టణంలో వివిధ ప్రాంతాల్లో గంగమ్మ కొలువుదీరే మూలస్థానాలందు ప్రత్యేకంగా చలువపందిళ్ళు వేసి విద్యుత్ దీపాలంకరణలతో ముస్తాబుచేస్తున్నారు. అలాగే అమ్మవారు కొలువుదీరిన ఏడుగంగమ్మల ఆలయాన్ని ఇప్పటికే సర్వాంగ సుందరంగా రంగులతో తీర్చిదిద్ది ఆకర్షణీయంగా విద్యుత్ దీపాలతో వెలుగులు నింపుతున్నారు.. చలువుపందిళ్ళు వేసి భక్తులకోసం ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తున్నారు. అలాగే ఆయా జాతర కమిటీల ఆధ్వర్యంలో తమ తమ గంగమ్మలను ప్రత్యేకంగా విభిన్నంగా ఉండేలా భక్తులను ఆకట్టుకునేలా చేసేందుకు అమ్మవారి వాహనాలను రూపుదిద్దుతున్నారు. ఈఏర్పాట్లతో శ్రీకాళహస్తి పట్టణంలో జాతర సంబరాలు నెలకొన్నాయి.

**జాతర చాటింపు:** ఏడుగంగమ్మల జాతర సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత పట్టణంలో చాటింపు వేయనున్నారు. గంగమ్మ ఆలయంలోను మరియు ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం నగరివీధిలో ఉన్న తెట్టురాయి వద్ద పూజలు జరిపి కుంభం వేసే కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో నిర్వహిస్తారు.. అనంతరం పట్టణ పురవీధుల్లో జాతర చాటింపును సంప్రదాయ పద్దతుల్లో నిర్వహిస్తారు. చాటింపు తర్వాత పట్టణం విడిచి బయటి ప్రాంతాల్లో నిద్రచేయరాదన్న సంప్రదాయాన్ని స్థానికులు పాటిస్తున్నారు.

# బిఆర్‌ఎస్‌పై ప్రజలకు నమ్మకం పోయింది

## మంత్రి కోమటిరెడ్డిని విమర్శించే స్థాయి బిజెపి ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డికి లేదు

## హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఏం మాట్లాడతారో ఆయనకే తెలీదు : మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ పార్టీపై ఎప్పుడో నమ్మకం పోయిందని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డిని విమర్శించే స్థాయి బీజేపీ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డికి లేదనీ, హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఎప్పుడు ఏం మాట్లాడతారో ఆయనకే తెలియదని ఎద్దేవా చేశారు. గురువారం జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మంత్రి కొండా బీఆర్ఎస్, బీజేపి నేతలు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులపై చేస్తున్న చౌకబారు విమర్శలపై కౌంటర్ ఇచ్చారు. ప్రజల నమ్మకాన్ని పొందేందుకు కేటీఆర్ రకరకాల జిమ్మిక్కులు చేస్తూ ప్రజల ఛీత్కారాన్ని ఎదుర్కొంటున్నారనీ, బీఆర్ఎస్ అవినీతి, అక్రమాల కేసుల విషయంలో చట్టబద్ధంగానే ముందుకు వెళుతున్నామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ హయాంలో ఎంతో అణచివేతకు గురైనప్పటికీ ముఖ్యమంత్రి అయ్యాక ప్రతీకార చర్యలకు దిగలేదని స్పష్టం చేశారు. సీఎం ప్రతీకార చర్యలకు దిగాలని భావిస్తే బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలకు అందరికంటే ముందు జైల్లో ఊచలు లెక్కించాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాధిస్తున్న విజయాలతో కేటీఆర్‌కు శాంతి కరువైందనీ, రాజ్యాంగబద్ధంగా ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం పడిపోతుందనడం ప్రజాస్వామ్యం పట్ల కేటీఆర్‌కు ఉన్న అవగాహన లేమిని తేటతెల్లం చేస్తున్నదన్నారు. గత పదేళ్లలో యువతకు బీఆర్ఎస్ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకపోవడంతో వారి భవిష్యత్ అంధకారమయమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే వేలాదిగా ఉద్యోగాలిచ్చి యువతకు ఓ దారి చూపిందని తెలిపారు. ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీ ఉద్యోగాల పేరుతో యువతను రెచ్చగొడుతూ పబ్బం గడుపుకునే ప్రయత్నాలు చేస్తున్నదని మండి పడ్డారు. ఎర్ర చందనం వ్యాపారం చేసే బీజేపి ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి మంత్రి కోమటిరెడ్డిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు హేయమైనవని మంత్రి సురేఖ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మంత్రి పదవిని వదులుకున్న వ్యక్తిని రారా పోరా మడచిపెట్టుకో అంటూ పరుషంగా సంబోధించడం కుసంస్కారమన్నారు. మీ అవినీతి అక్రమాలతో ఓ వైపు నిధులు లేక అప్పులు చేస్తూ ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే మరోవైపు, సీఎం రేవంత్ రెడ్డి ఫ్యామిలీ దోచుకుంటున్నదని కేటీఆర్ అర్థం లేని విమర్శలు చేస్తున్నాడని వ్యాఖ్యానించారు.

ప్రతిపక్షంగా మీరిచ్చే సలహాలు, సూచనలను తప్పనిసరిగా పాటిస్తామనీ, మీరెన్ని కుట్రలు చేసినా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజా ప్రభుత్వం ఐదేళ్ల కాలం పాటు సంపూర్ణంగా పాలించి రాష్ట్రాన్ని పురోగామిగా తీర్చిదిద్దుతుందని ఈ సందర్భంగా మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# విద్యార్థినుల ఆత్మహత్యలపై ఓ కార్పొరేట్ కళాశాలకు మహిళా కమిషన్ నోటీసులు

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఓ ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలకు మహిళా కమిషన్ నోటీసుల జారీ చేసింది. విద్యార్థినుల వరుస ఆత్మహత్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఇటీవలే హైదరాబాద్ బాచుపల్లి ఓ ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న అనూష(16) అనే విద్యార్థిని ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆ ఘటన మరువక ముందే మాదాపూర్‌లోని సదరు కాలేజీలో మరో విద్యార్థిని ఫ్యాన్‌కి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ముఖ్యంగా కార్పొరేట్ కళాశాలలోనే ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడంతో ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. ఈ నేపథ్యంలో విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడం పై మహిళా కమిషన్ సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తూ సీరియస్ అయింది. అసలు ఎందుకు విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారో వివరణ ఇవ్వాలని తెలంగాణ మహిళా కమిషన్ సదరు కార్పొరేట్ కాలేజీలకు నోటీసులు ఇచ్చింది.



తొక్కిసలాటలో మరణించిన మహిళ(ఫైల్), చిత్రంలో భర్త పిల్లలు ఉన్నారు

# ప్రేక్షకురాలి మృతికి బాధ్యులపై కఠినచర్యలు

## పుష్ప-2 సినిమా ప్రదర్శించిన థియేటర్ వద్ద తీవ్రగందరగోళం, తొక్కిసలాట

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 5, ప్రభాతవార్త:** పుష్ప2 ప్రీమియర్ షో నేపథ్యంలో అపశ్రుతి చోటు చేసుకుంది. ఆర్‌టీసీ క్రాస్ రోడ్డులోని సంధ్య థియేటర్‌లో ఈ సినిమాను వీక్షి ంచడానికి హీరో అల్లు అర్జున్ వచ్చారు. దాంతో ఆయనను చూసేందుకు అభిమానులు భారీ సంఖ్యలో ఎగబడ్డారు. అల్లు అర్జున్‌ను చూసేందుకు ఫ్యాన్స్ ఒక్కసారిగా ముం దుకు తోసుకుంటూ రావడంతో పోలీసులు వారిని చెదరగొట్టేందుకు లాఠీఛార్జి చేశారు. సినిమా ప్రీమియర్ షోకి.. భారీగా ఫ్యాన్స్ రావడంతో.. థియేటర్ గేట్లు మూసి ఉంచారు. ఐతే.. ఈ సినిమా చూసేందుకు అల్లు అర్జున్ రావడం, అదే సమయంలో గేట్లు తెరవడంతో.. అభిమానులు ఒక్కసారిగా ఎగబడ్డారు, దాంతో తొక్కిసలాట జరిగింది. దాంతో తొక్కిసలాట చోటు చేసుకోగా దిల్‌సుఖ్ నగర్‌కు చెందిన భాస్కర్, రేవతి, శ్రీతేజ, సాన్విక (7) ఫ్యామిలీ వచ్చింది. తొక్కిసలాటలో రేవతి (39) అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె తొమ్మిదేళ్ల కుమారుడు శ్రీతేజ్ కింద పడిపోయి జనం కాళ్ల మధ్య నలిగిపోయారు. ఇద్దరూ తీవ్ర గాయాలతో స్పృహ తప్పారు. వెంటనే ఆ సమయంలో అక్కడే విధులు నిర్వహిస్తోన్న చిక్కడపల్లి ఎస్సై మౌనిక తమ సిబ్బందితో కలిసి వారికి రక్షణగా నిలిచి సీపీఆర్ చేశారు. ఆ తరువాత వారిని సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రేవతి మృతి చెందింది. శ్రీతేజ్ పరిస్థితి విషమంగా ఉండడంతో పోలీసులు ప్రకాశ్‌నగర్‌లోని కిమ్స్‌కు తరలించారు. కుటుంబంతో కలిసి రేవతి దిల్‌సుఖ్‌నగర్ నుంచి ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని సంధ్య థియేటర్‌కు వచ్చింది. మరికాసేపట్లో సినిమా చూస్తామనగా ఇలా అనుకోని పరిస్థితుల్లో ప్రాణాలు కోల్పోవడం విషాదకరం. తొక్కిసలాటలో మరికొందరు స్వల్పంగా గాయపడ్డారు. ఈ ఘటనపై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అర్ధరాత్రి కావడంతో ఎక్కడ ఏమి జరిగిందనే వార్తలు బయటకు రాలేదు.మరోవైపు సంధ్య థియేటర్‌కు హీరో అల్లు అర్జున్ రావడంతో సుమారు 200 మంది పోలీసులను మోహరించారు. ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద అర్ధరాత్రి 12 గంటల సమయంలోనూ అభిమానుల కోలాహలం నెలకొంది.

**అల్లు అర్జున్ టీంపై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు**

మహిళ మృతికి ప్రత్యక్షంగా, పరోక్షంగా కారణమైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ తిరుపతి వర్మ నేతృత్వంలో న్యాయవాదులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. హీరో అల్లు అర్జున్‌తో పాటు డైరెక్టర్ సుకుమార్, మైత్రి మూవీ మేకర్స్‌పై కేసులు నమోదు చేయాలని కోరారు. చనిపోయిన బాధితుల కుటుంబానికి చిత్ర యూనిట్ అండగా నిలవాలని, చనిపోయిన బాధితురాలి కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకపోతే హైకోర్టులో న్యాయపరమైన పోరాటం చేస్తామని హెచ్చరించారు.

**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం: డిసిపి**

ఈ కేసుకు సంబంధించిన వివరాలను సెంట్రల్జోన్ డిసిపి అక్షాంశ యాదవ్ బుధవారం రాత్రి జరిగిన మీడియా ప్రతినిధులు సమావేశంలో వెల్లడించారు. బుధవారం రాత్రి.9.40 గంటలకు పుష్ప2 ప్రీమియర్ షోను ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని సంధ్య థియేటర్లో ఏర్పాటు చేశారు. దీనికి అధిక సంఖ్యలో అభిమానులు హాజరయ్యారు. అభిమానులతో పాటు సినిమాలో నటించిన కీలక నటులు థియేటర్కు వస్తారని సమాచారం మాకు లేదని డీసీపీ వివరించారు.

కనీసం థియేటర్ యాజమాన్యం కూడా తమకు సమాచారం ఇవ్వలేదని, సమాచారం ఇవ్వకపోగా యాజమాన్యం కూడా ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోలేదని తెలిపారు. పబ్లిక్ ను అదుపు చేసేందుకు థియేటర్ ఎంట్రీ, ఎగ్జిట్ లో ఎలాంటి ప్రైవేట్ సెక్యూరిటీని ఏర్పాటు చేయలేదని, రాత్రి 9:40 గంటలకు వ్యక్తిగత భద్రత సిబ్బందితో సంధ్యా థియేటర్ వద్దకు అల్లు అర్జున్ వచ్చారని, ఆ సమయంలో భద్రత సిబ్బంది ప్రేక్షకులను అదు పు చేసే క్రమంలో నెట్టివేయడం ప్రారంభించారని పేర్కొన్నారు. అప్పటికే థియేటర్ లోపల, బయట ప్రేక్షకులతో కిక్కిరిసిపోయి ఉందని, ఈ క్రమంలో తోపులాట జరిగిందని డిసిపి తెలిపారు. కాగా ఈ వ్యవహారంపై చిక్కడపల్లి పోలీసులకు తెలంగాణ న్యాయవాదులు ఫిర్యాదు చేశారు. మహిళ మృతి కారకులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనేక ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో పోలీసులు ఈ కేసు నమోదు చేశారు.విలేకరుల సమావేశంలోఅదనపు డీసీపీ ఆ నంద్, చిక్కడపల్లి ఏసీపీ రమేష్‌కుమార్‌కూడా పాల్గొన్నారు.

**సంధ్య థియేటర్ ఘటనపై మైత్రీ మూవీ మేకర్స్ స్పందన**

పుష్ప2 ప్రీమియర్ షో సందర్భంగా హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని సంధ్య థియటర్ వద్ద తొక్కిసలాట జరగడం... రేవతి అనే మహిళ మృతి చెందడం తెలిసిందే. రేవతి కుమారుడు శ్రీతేజ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆ బాలుడి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఈ ఘటనపై పుష్ప2 చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ స్పందించింది. ఇది ఎంతో విషాదకర ఘటన అని, దీని పట్ల తాము చాలా బాధపడుతున్నామని వెల్లడించింది. చికిత్స పొందుతున్న బాలుడు క్షేమంగా బయటపడాలని కోరుకుంటున్నట్టు తెలిపింది. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని మైత్రీ మూవీ మేకర్స్ స్పష్టం చేసింది.

# అసిస్టెంట్ రిజిస్ట్రార్ భీంరాజ్ సేవలు చిరస్మరణీయం

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**చేవెళ్ల, డిసెంబరు 5, ప్రభాతవార్త:** సహకార శాఖలో అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా ఉద్యోగ భాద్యతలు స్వీకరిస్తున్న డాక్టర్ డి.భీంరాజ్ చేసిన సేవలు చిరస్మరణీయమని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు.ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్బంగా డాక్టర్ డి.భీంరాజ్‌ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ 1988లో ఉమ్మడి అంధ్రప్రదేశ్ వికలాంగుల క్రికెట్ అసోసియోషన్ అఖిల భారత క్రికెట్ అసోసియోషన్‌కు ప్రధాన కార్యదర్శిగా సేవలు అందించడమే కాకుండా ఎంతో మంది క్రికెట్ అటగాళ్లను జాతీయ స్ధాయిలో క్రికెట్ అడటానికి ప్రోత్సహించారన్నారు.మంద క్రిష్ణా మాదిగ నాయకత్వంలో వికలాంగుల హక్కుల పోరాట సమితిని ఏర్పాటు చేసి తల్లిదండ్రుల ప్రేమకు నోచుకోని సమాజంలో ప్రోత్సాహం, ఆదరణ లేని వికలాంగులకు 2000 రూాపాయల పెన్షన్‌ను ఇవ్వాలని పోరాటం చేశారన్నారు. 2008లో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి వికలాంగులను ఏకం చేసి ఉద్యమ దీక్ష చేసి నాటి సిఎం వైఎస్ రాజేశేఖర్‌రెడ్డి హయంలో 1500 రూపాయల పించన్‌లు ఇప్పించారన్నారు. తెలంగాణలో 4000, ఆంధ్రప్రదేశ్‌లో 6000 రూపాయల పెన్షన్‌ను 100 శాతం వైకల్యం ఉన్న వారికి 15000 రూపాయలనడు సుమారు 18 లక్షల మంది దివ్యాంగులకు పెన్షన్‌ను ఇప్పించారన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను పురస్క రించుకుని ప్రభుత్వం దివ్యాంగులకు చేసిన సేవలను గుర్పించి డాక్టర్ బీంరాజ్‌ను ఘనంగా సన్మానించారు

# వాణిజ్య పన్నుల అడిషనల్ కమిషనర్లపై వేటు

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త :** రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖలోని ఇద్దరు అదనపు కమిషనర్లపై తెలంగాణ సర్కార్ వేటు వేసింది. పరిపాలన కారణాలతో మరో నలుగురు జాయింట్ కమిషనర్లు, ఒక డిప్యూటీ కమిషనర్‌ను బదిలీ చేసింది. ప్రధానంగా ఐజీఎస్‌టీ అక్రమాల నేపథ్యంలో చర్యలు తీసుకోవడంలో భాగంగా వారిని వాణిజ్య పన్నుల శాఖ నుంచి తప్పించి గ్రామీణాభివృద్ధి శాఖకు అటాచ్ చేసింది. ఈ మేరకు వాణిజ్య పన్నులు, ఎక్సైజ్‌శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్‌ఏఎం రిజ్వీ ఉత్తర్వులను జారీ చేశారు. ప్రస్తుతం కమిషనరేట్‌లో లీగల్ విభాగం అదనపు కమిషనర్‌గా ఉన్న కాశీ విశ్వేశ్వరరావు, అలాగే ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలోని మరో అదనపు కమిషనర్ సా ం య క శ ో ర ్ న ా ం గ్రామీణాభివృద్ధి శాఖకు పంపించింది. కాగా గతంలో ఇంటిగ్రేటెడ్ జీఎస్టీలో పెద్ద ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. అధికారుల లాలూచీ కారణంగా డీలర్లు దాదాపు రూ.1,000 కోట్లకు పైగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ)ను క్లెయిమ్ చేశారు. అప్పటి ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సోమేశ్ కుమార్ హయాంలో ఈ మోసాలు జరిగినట్లు ప్రచారం జరిగింది. ఇందులో కాశీ విశ్వేశ్వరరావుపై ఆరోపణలు వచ్చాయి. ఈ మోసాలపై వచ్చిన ఫిర్యాదులను సాయి కిశోర్ సరిగా పట్టించుకోలేదని అధికారులు గుర్తించారు. దీంతో ఈ ఇద్దరు అధికారులను వాణిజ్య పన్నుల శాఖ నుంచి తప్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# రేపు కాంగ్రెస్ విజయోత్సవ సభ

## ఐఎన్‌టియుసి తెలంగాణ అధ్యక్షుడు జనక్‌ప్రసాద్

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పాలకులు చేసిన అభివృద్ధి దేశానికి తెలుపాల్సిన బాధ్యత ఐఎన్‌టియుసి తీసుకోవానలి తెలంగాణ ఐఎన్‌టియుసి అధ్యక్షుడు జనక్ ప్రసాద్ అన్నారు. గురువారం గాంధీభవన్‌లోవిలేఖరులతోమాట్లాడుతూ ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో కాంగ్రెస్ సంవత్సర పాలన విజయోత్సవ సభను ఈ నెల 7న ఆదివారం నిర్వహిస్తున్నామని దీనికి ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు ముఖ్యఅతిథిగా వస్తున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకిరావడానికి కార్మికులే కారణమని ఆయన భాష్యం చెప్పుకున్నారు. ఆరుగ్యారెంటీలను కాంగ్రెస్ అమలుచేసిందని,రుణమాఫీ రైతులకు చేసిందని ఆయన తెలిపారు. సింగరేణిని కాంగ్రెస్ అక్కున చేర్చుకొందని కెసిఆర్ సింగరేణి డబ్బులు 30వేల కోట్లు వాడుకొని కార్మిక ద్రోహం చేశారని ఆయన ఆరోపించారు. కెసిఆర్ వరివేస్తే ఉరి అని భయపెట్టారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అంటేనే కార్మికులు,రైతులు, అణగారిని వర్గాలు అందుకే 11నెలలలో 60వేల కోట్ల అభివృద్ధి సిఎం రేవంత్‌రెడ్డి చేశారని ఆయన తెలిపారు.

# మిస్ అమెరికా.. మన తెలంగాణ అమ్మాయి

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మక మిస్ అమెరికాగా తెలంగాణకు చెందిన అమ్మాయి ఎంపికైంది. అమెరి కాలో నిర్వహించిన అందాల పోటీల్లో తెలంగాణకు బాలిక సత్తా చాటింది. నేషనల్ అమెరికన్ మిస్ జూనియర్ టీన్ టైటిల్‌ను సాధించి మన రాష్ట్రానికి వన్నె తెచ్చింది. అమె రికాలోని నార్త్ కరోలినాలో జరిగిన నేషనల్ మిస్ అమెరికన్ పోటీల్లో తెలంగాణలోని వన పర్తికి చెందిన హన్సిక నసనల్లి (16) పాల్గొంది. అమెరికాలోని 50 రాష్ట్రాల నుంచి వచ్చిన 118 మంది బాలికలతో పోటీపడి మిస్ జూనియర్ టీన్ క్యాటగిరీలో విజేతగా నిలిచింది. అమెరికాలో స్థిరపడ్డ హన్సిక తండ్రి శేఖర్, భరతనాట్య కళాకారిణి అయిన తల్లి ప్రశాంతిని ప్రోత్సాహంతో హన్సిక పలు పోటీల్లో విజేతగా నిలిచింది.

6-12P□g7exHMNWJQE.qxd:6-12P□g7exHMNWJQE.qxd 01/01/01 9:39 AM Page 1





వార్డర్లకు మెడల్స్ అందజేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు

## జైళ్లు కాదు.. పరివర్తనాలయాలు

### మంత్రి పొన్నం ప్రభాకర్

### శిక్షణ పూర్తి చేసుకున్న నూతన జైలు వార్డర్ల పాసింగ్‌ఔట్ పెరేడ్

**హైదరాబాద్ (సైదాబాద్), డిసెంబరు 5, ప్రభాతవార్త:** నూతన ఉద్యోగ నియామకాల్లో భాగంగా తెలంగాణ జైళ్ల శాఖ ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసు కున్న జైలు వార్డర్ల పాసింగ్‌ఔట్ పరేడ్ (దీక్షాంత్ పరేడ్) కార్యక్రమం గురువారం సికా గ్రౌండ్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రవాణ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జైళ్లశాఖ అనగానే ఖైదీలు అని ఊహించుకుంటామని, అయితే ఖైదీల్లో పరివర్తన తీసకువచ్చి వారిలో నైపుణ్యాలను మెరుగు పర్చేలా జైళ్ల శాఖ పని చేస్తుందన్నారు. ప్రొఫెషనల్ ఖైదీల పట్ల కఠినంగా ఉంటూనే వారిలో మార్పు తీసుకురావాలన్నారు. ఖైదీలలో వృత్తి నైపుణ్యాలు పెంపొందించి వారితో ఇప్పటికే జైళ్లశాఖ పెట్రోలు బంకులు నిర్వహిస్తుందన్నారు. దీని ద్వారా ఖైదీలు ఆర్థికంగా ముందడుగు వేస్తు న్నారన్నారు. శిక్షణ పూర్తి చేసుకుని విధుల్లో చేరుతున్న వార్డర్లకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. తొమ్మిది నెలల శిక్షణలో అత్యుత్తమ ప్రతిభను కనబర్చిన వార్డర్లకు మంత్రి చేతుల మెడల్స్‌ను ప్రదానం చేశారు.

**మై నేషన్ గ్యాస్ స్టేషన్ ప్రారంభం..**

జైళ్ల శాఖ ఆద్వర్యంలో ఇప్పటికే నడుస్తున్న పెట్రోలు బంకు పక్కనే నూతనంగా ఏర్పాటు చేసిన మరో పెట్రోలు బంకును మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జైళ్ల శాఖ ఆధ్వర్యంలో నూతనంగా మరో పెట్రోలు బంకును ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

## బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా రేపు రాష్ట్రానికి రాక

### కాంగ్రెస్ పాలనలో యేడాది వైఫల్యాలపై బహిరంగ సభ

**హైదరాబాద్, డిసెంబరు 5 ప్రభాతవార్త:** రాష్ట్రంలో 6 అబద్ధాలు 66 మోసాలు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో యేడాది పాలన వైఫల్యాలపై సరూర్‌నగర్ స్టేడియం(ఎల్.బి.నగర్)లో ఈనెల 7న మధ్యాహ్నం 3 గంటలకు బిజెపి ఆధ్వర్యంలో బహిరంగ సభ జరగనుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి తెలిపారు. ఈ బహిరంగ సభకు పార్టీ జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డా ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి అధ్యక్షత వహిస్తారని, ఈ బహిరంగ సభలో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్, పార్లమెంట్ సభ్యులు డికె అరుణ, ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు, పార్లమెంటరీ బోర్డు సభ్యు లు, పార్లమెంట్ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, బిజెపి శాసనసభా పక్ష నాయ కులు మహేశ్వర్ రెడ్డి, బిజెపి శాసనమండలి పక్ష నాయకులు ఏవియన్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు.

## తెలంగాణకు రెండు అఖిల భారత సమన్వయ పత్తి పరిశోధన కేంద్రాలు మంజూరు

### వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి అల్దాస్ జానయ్య



ప్రొ. జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి అల్దాస్ జానయ్య

**హైదరాబాద్ (అత్తాపూర్) డిసెంబరు 5, ప్రభాతవార్త :** తెలంగాణలో పత్తి పంటకు సంబంధించి రెండు అఖిల భారత సమన్వయ పత్తి పరిశోధన కేంద్రాలకి (ఏఐసీ ఆర్‌పి) భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) ఆమోదం తెలిపింది. ఈ కేంద్రాలను మంజూరు చేస్తున్నట్లు ఐసీఏఆర్ పిజెటీఏయూ ఉప కులపతికి నిన్న అధికారికంగా లేఖ రాసింది. రాష్ట్ర విభజన అనంతరం భారత వ్యవసాయ పరిశోధన మండలి పరిధిలో పత్తి పరిశోధన చేసే సమన్వయ కేంద్రాలు తెలంగాణ రాష్ట్రం పూర్తిగా కోల్పోయింది. ఫలితంగా గత పదేళ్లలో జాతీయస్థాయిలో పత్తి పరిశోధన వ్యవస్థలో పిజెటీఏయూ భాగస్వామి కాలేకపోయింది. ఇటీవల నూతనంగా నియమితులైన ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య గత నెలలో ఢిల్లీలోని భారత వ్యవసాయ పరిశోధనా మండలి డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాన్షు పాఠక్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డా.టి. పి శర్మలను కలిసి తెలంగాణలో పత్తి పంట ప్రాధాన్యతను వివరించి వెంటనే అఖిలభారత పత్తి సమన్వయ పరిశోధన పరిశోధన పథకంలో పిజెటీ ఏయూకు భాగస్వామ్యం కల్పించి తదనుగుణంగా వరంగల్‌లో ఒక ప్రధాన కేంద్రం, ఆదిలాబాద్‌లో ఒక ఉప కేంద్రాన్ని ఏర్పాటు చేయా ల్సిందిగా కోరారు. భారత వ్యవసాయ పరిశోధనా మండలి డైరెక్టర్ జనరల్ మరియు డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సానుకూలంగా స్పందించి కేంద్రాలని వెంటనే మంజూరు చేస్తున్నట్లు అధికారికంగా సమాచారం అందిస్తూ లేఖను ఉపకులపతికి పంపించారు.

## విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్

### అదనపు బాధ్యతలు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త: రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి ఎన్ శ్రీధర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శిగా కొనసాగుతున్న శ్రీధర్‌కి విద్యా శాఖ ముఖ్య కార్య దర్శిగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు(ఎఫ్ఏసీ) అప్పగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీచేశారు. ఇందుకు సంబంధించిన జీవో ఆర్‌టీ నంబర్ 1611ను జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆయన విద్యాశాఖలో అదనపు బాధ్యతల్లో కొనసాగుతారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న బుర్రా వెంకటేశంను రాష్ట్ర ప్రభుత్వం టీజీపీఎస్సీ చైర్మన్‌గా నియమించిన విషయం తెలిసిందే. దీంతో ఆయన బుధవారం వాలంటరీ రిటైర్‌మెంట్ స్కీమ్ (వీఆర్ఎస్)కి దరఖాస్తు చేసుకోవడంతో.. ప్రభుత్వం అనుమతించింది. ఈ నేపథ్యంలో బుర్రా వెంకటేశం స్థానంలో ఎన్ శ్రీధర్‌ను ప్రభుత్వం నియ మించింది. ఎన్ శ్రీధర్ 1997 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అధికారి. ఆయన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పలు క్యాడర్లలో పని చేశారు. మొదట రాజమండ్రి సబ్ కలెక్టర్‌గా ఐఏఎస్ బాధ్యతలు ప్రారంభించిన ఆయన ఊట్నూరు ఐటీడీఏ పీఓగా, పోర్ట్స్ డైరెక్టర్‌గా కాకినాడలో పని చేశారు. అనంతరం అనంతపురం, కృష్ణ, వరంగల్, రంగారెడ్డి జిల్లాల్లో కలెక్టర్‌గా పని చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కార్యాలయంలో స్పెషల్ సెక్రెటరీగా మూడేళ్ల మూడు నెలల పాటు పని చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2015 జనవరి ఒకటి నుంచి తెలంగాణలోని సింగరేణి కంపెనీ కాలరీస్ లిమిటెడ్ సీఎండీగా బాధ్యతలు నిర్వర్తించారు.

# 'మహాలక్ష్మి'తో ప్రయాణికులకు మరింత చేరువైన ఆర్టీసీ

### జీరో టికెట్ల నగదు బదలీతో లాభాల బాటలోకి

### కొత్తగా రెండు బస్‌డిపోలు ఏర్పాటు

### కాలుష్యరహిత ప్రయాణానికి ఎలక్ట్రిక్ బస్సులు

### యేడాదిలో టిజిఆర్టీసీ ప్రగతిబాట

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త :** తెలంగాణలో గత ఏడాది డిసెంబర్‌లో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంతో టీ ఆర్టీసీ మరింత చేరువైంది. మహిళల సాధికారతే లక్ష్యంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని పెద్ద ఎత్తున మహిళలు వినియోగిం చుకుంటున్నారు. ఇప్పటి దాకా ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 116.13 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని వినియోగించుకున్నారు. రూ.3913.81 కోట్ల రవాణా ఖర్చులను ఆదా చేసుకున్నారు. మహాలక్ష్మి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ స్కీంను విజయవంతంగా అమలు చేయడంలో ఆర్టీసీ ఉద్యోగులు కీలకపాత్ర పోషిస్తున్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రస్తుతం ప్రతీ రోజు సగటున 58 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. జీరో టికెట్ల నగదును ఆర్టీసీకి ప్రభుత్వం ఎప్పటికప్పుడు రీయింబర్స్ చేస్తుండటంతో ఆర్టీసీ నష్టాల నుంచి లాభాల బాటలోకి వెళ్లింది. కాగా, మొదటిసారిగా టీ ఆర్టీసీ హైదరాబాద్ శ్రీశైలం మార్గంలో 10 రాజధాని ఏసీ బస్సులను ప్రవేశపెట్టడం జరిగింది. హైదరాబాద్ నుంచి పలు జిల్లా కేంద్రాలను 75 డీలక్స్ బస్సులను వాడకంలోకి తెచ్చింది. అలాగే, రాజధాని హైదరాబాద్‌లో 125 మెట్రో డీలక్స్ బస్సులు అందుబాలులోకి వచ్చాయి. పర్యావరణ రహిత ప్రయాణ అనుభూతిని కలిగించడం కోసం హైదరాబాద్, కరీంనగర్, నిజామాబాద్‌లలో 251 ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ ప్రారంభించింది. హైదరాబాద్‌లో 353, కరీంగనర్, నిజామాబాద్, వరంగల్, నల్లగొండ, సూర్యాపేటలో 446 ఎలక్ట్రిక్ బస్సులు 2025 మార్చి నాటికి అందుబాటులోకి రానున్నాయి. మరోవైపు, నిబద్ధతతో పనిచేస్తూ ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేస్తున్న ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న 2017 పీఆర్సీని ప్రకటించడం జరిగింది. 21 శాతం ఫిట్మెంట్‌తో కూడిన వేతనాన్ని ఈ ఏడాది మే నెల నుంచి ఉద్యోగులకు సంస్థ అందజేస్తోంది. ఈ పీఆర్సీ వల్ల 42057 ఉద్యోగులకు, 11014 ఉద్యోగులకు లబ్ది చేకూరింది. ఆర్పీఎస్ 2013 బాండ్ల పెండింగ్ బకాయిలు రూ.280 కోట్లను విడుదల చేసి ఉద్యోగుల బ్యాంక్ ఖాతాలలో ఆ నగదును సంస్థ జమ చేసింది. ప్రమాదవశాత్తు మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు రూ.కోటి బీమాను సంస్థ అందజేస్తోంది. టీ ఆర్టీసీలో పని చేస్తున్న ఉద్యోగులు, కార్మికుల ఆరోగ్య సంరక్షణకు పెద్ద పీట వేస్తూ హైదరాబాద్ తార్నాకలోని ఆర్టీసీ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా తీర్చిదిద్దడం జరిగింది. ఈ ఆసుపత్రిలో పూర్తి స్థాయి ఎంఆర్ఐ, సిటి స్కాన్ సౌకర్యంతో పాటు ఎమర్జెన్సీ వార్డు 24 గంటల పార్మసి, ఫిజియోథెరపి యూనిట్‌ను కొత్తగా ఏర్పాటు చేయడం జరిగింది. పెద్దపల్లి జిల్లా కేంద్రంతో పాటు ములుగు జిల్లా ఏటూరునాగారంలో రెండు కొత్త ఆర్టీసీ డిపోలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. హుస్నాబాద్ బస్ స్టేషన్‌ను సుందరీకరించడంతో పాటు జనగామ బస్‌స్టేషన్‌ను విస్తరించడం జరిగింది. ప్రయాణికుల సంఖ్యను మరింతగా పెంచే లక్ష్యంతో టీ ఆర్టీసీ మెట్రో ఎక్స్‌ప్రెస్ జనరల్ పాస్ దారులకు ఏసీ సర్వీసుల్లో 10 శాతం రాయితీని ఇవ్వడం జరిగింది. ఏడాదిలో బస్ ఆన్ కాంట్రాక్ట్ కింద 15171 బస్సులను పెళ్లిళ్ళ, ముహూర్తాలు, విహారయాత్రల కోసం అద్దెకు ప్రజలు బుకింగ్ చేసుకున్నారు.

## తెలంగాణ తల్లి రూపాన్ని మారిస్తే తీవ్ర పరిణామాలు

### బిసి, ఎస్సీ, ఎస్టీ, కమిషన్ల మాజీ సభ్యులు



భరతమాత, తెలంగాణ తల్లి చిత్రాలతో శుభప్రద పటేల్, ఉపేంద్ర, నరసింహ, విద్యాసాగర్ తదితరులు

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణ అస్తిత్వానికి చిహ్నమైన తెలంగాణ తల్లి రూపాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మార్చే ప్రయత్నం చేస్తున్నారని బిసి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ల మాజీ సభ్యులు తీవ్రంగా మండి పడ్డారు. ఈ మేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో బిసి కమీషన్ మాజీ సభ్యులు శుభప్రద పటేల్, ఉపేంద్ర, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ, బి. విద్యా సాగర్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రేవంత్ తెలంగాణ తల్లి రూపం జోలికి వస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. నాడు రచయితలు, మేధావులు, ఉద్యమకారులు అందరూ కలిసి సమావేశం పెట్టుకొని తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపకల్పన చేశారని తెలుగుతల్లి విగ్రహాన్ని అడ్డం పెట్టుకొని కుట్ర చేయడానికి సమైక్య వాదులు ప్రయత్నిస్తే.. బతుకమ్మ, తెలంగాణలో పండే పంటలు, ఇక్కడ నేసే పట్టు చీరతో తెలంగాణ వైభవాన్ని చాటిచెప్పేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని సుసంప న్నంగా ఏర్పాటు చేసు కున్నామన్నారు. రేవంత్ సిఎం అయ్యాక తెలంగాణ తల్లి కిరీటం తీసేస్తాం.. చేతిలో ఉన్న బతుకమ్మని తీసేస్తాం, నగలను తీసేస్తాం అని కుట్ర చేస్తున్నాడు.. దాన్ని మేము తీవ్రంగా ప్రతిఘటిస్తున్నాం. పార్టీలు వస్తుంటాయి, పోతుంటాయి.. తెలంగాణ తల్లి విగ్రహం రూపాన్ని మారిస్తే భస్మమవుతారు అని హెచ్చరించారు.

## కులగణనలో పాల్గొనని వారిపై సిఎం వ్యాఖ్యలు హాస్యాస్పదం

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** కులగణనలో పాల్గొనని వాళ్లను సామాజిక బహిష్కరణ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యనించడం హాస్యాస్పదంగా ఉందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డికి సామాజిక బహిష్కరణ పదానికి అర్థం తెలిసి మాట్లాడారా తెలియక మాట్లాడారా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి బాధ్యాతా రాహిత్యంగా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ముఖ్య మంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. సమాజంలో అల్లకల్లోలం సృష్టించాలని కాంగ్రెస్ భావిస్తుందా? అన్నారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర పేరుతో ఏకం చేస్తానంటే, రేవంత్ రెడ్డి సామాజిక బహిష్కరణ అంటున్నారని అన్నారు. ప్రధాని, కిషన్ రెడ్డి, గుజరాత్‌పై చేస్తున్న రేవంత్ రెడ్డి విమర్శలు సరైనవి కావన్నారు. గుజరాత్, కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలపై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ ప్రశ్నించారు. సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడే భాషను మార్చుకోవాలని, తెలంగాణ భాష పరువు తీసేలా రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారన్నారు.

## విజయోత్సవాలను చూపకూడదని బిఆర్ఎస్ వీధినాటకాలు

### భువనగిరి ఎంపి చామల కిరణ్

**హైదరాబాద్, డిసెంబరు 5,ప్రభాతవార్త:** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం పూర్తైన సందర్భంగా అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజలను చైతన్యపరచడానికి ప్రభుత్వం చేపట్టిన విజయోత్సవాలను చూపెట్టకుండా వీళ్ళు ఆడే వీధి నాటకాలను మీడియా చూపాలని హరీష్‌రావు,కౌశిక్‌రెడ్డి విశ్వప్రయత్నాలు చేస్తున్నారని భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో జరగనిఅభివృద్ధి సంక్షేమం ఒక్క సంవత్సరంలోనే జరిగాయని ఆయన అన్నారు,. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రతి జిల్లా కేంద్రంలో విజయోత్సవాలలో పాల్గొంటున్న సమయంలో వారు మొన్నటి వరకు ప్రభుత్వం మీద బురద జల్లి ఏం చేయలేదు అని విష ప్రచారం చేసిన ప్రయత్నం కూడా విఫలం కావడంతో పోలీసులతో గొడవ పెట్టుకోవడం వంటి చిల్లరమల్లర వీధినాటకాలకు తెరలేపారని ఆరోపించారు. పోలీసు స్టేషన్‌కు వెళ్లి గొడవచేస్తే ఎవరినైనా అరెస్టు చేస్తారని ఆయన తెలిపారు.

## అధికారం గుంజుకోవాలని బావ, బామ్మర్దుల దుర్మార్గపు ఆలోచన

### మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అధికారాన్ని గుంజుకోవాలని బావబామ్మర్థులు హరీష్‌రావు,కెటిఆర్‌లు దుర్మార్గపు ఆలోచన చేస్తున్నారని మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ ఆరోపించారు. గురువారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కెటిఆర్ మంత్రిగా పనిచేసిండా సిఎం రేవంత్‌రెడ్డి అన్నట్లు సినిమా వాళ్ళతో తిరిగిండా? అను అనుమానం వ్యక్తంచేశారు. రోజు రోడ్లమీద కెటిఆర్‌హరీష్‌రావులు ఏదో హడావిడిచేయడం అని నిందించినారు. కెటిఆర్‌కు మంత్రిగా పనిచేసిండు కనీస జ్ఞానంలేదు ఆయనే కాగ్ అయ్యాడు అని ఎద్దేవాచేశారు. పదేళ్ళు మీ బావ, మీ అయ్య,నువ్వ,మీచెల్లి ప్రజలను మోసం చేశారు 11నెలలలో లక్ష కోట్లు అప్పుచేసిందని చెప్పడానికి కెటిఆర్‌కు సిగ్గుఉండాలి కేవలం 52వేల కోట్లు అప్పులు చేశామని ఆయన తెలిపారు. 11నెలలలో 50వేల ఉద్యోగాలు ఇచ్చాము మీరు చేసిన పాపాలకు దేవుడు మిమ్మల్ని ఉట్టిగా వదలడు ప్రజలు చెప్పులతో కొడుతారని హెచ్చరించారు. మీ పార్టీ ఉందో గంగల కలుస్తదో బిజెపిలో కలుపుతారో తెలియదని విమర్శించారు.

## మెరుగైన రవాణా పారదర్శక సేవలు

### టిఎస్ నుంచి టిజిగా నామకరణం

### ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీ ప్రమోషన్

### ప్రజాపాలన విజయోత్సవాల్లో రవాణా శాఖ ప్రగతి

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త :** తెలంగాణలో గత యేడాది కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి మెరుగైన రవాణా పారదర్శక సేవలు లక్ష్యంగా రవాణా శాఖ ముందుకు వెళుతోంది. ఈఏడాది మార్చిలో తెలంగాణ వాహన రిజిస్ట్రేషన్ కోడ్‌ను టిఎస్ నుంచి టిజిగా మార్పును రవాణా శాఖ ప్రవేశపెట్టింది. రాష్ట్రంలో నమోదైన వాహనాలకు ప్రత్యేక గుర్తింపును కల్పించేందుకు ఈ మార్పును అమలు చేశారు. ఈ మార్పు అమలులోకి వచ్చినప్పటి నుంచి గత అక్టోబర్ నాటికి టిజి కింద 6.43 లక్షల కొత్త వాహనాలు నమోదు చేయబడ్డాయి. ఇందులో భాగంగా టిజిపిఎస్‌సి నోటిఫికేషన్ ద్వారా 113 ఎఎంవిఐ పోస్టులు నోటిపై కాగా, 112 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. రాష్ట్రంలో ముఖ్యంగా రాజధాని హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న వాహన కాలుష్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని రెండేళ్ల పాటు అమలులో ఉండే విధంగా నూతన వాహన పాలసీని ప్రకటించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలో కొనుగోలు చేసిన నమోదు చేసుకున్న వివిధ రకాల ఎలక్ట్రిక్ వాహనాలకు 100 శాతం రోడ్డు పన్ను, రిజిస్ట్రేషన్ ఫీజులను మినహాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సాధారణ పెట్రోల్, డీజిల్ కారుతో పోలిస్తే ఎలక్ట్రిక్ కారు వినియోగంపై సంవత్సరానికి నిర్వహణ, ఇంధన వ్యయంలో మొత్తం సంవత్సరానికి రూ.100000 వరకు ఆదా కానుంది. అలాగే, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రిజిస్టర్డ్ వెహికిల్ స్క్రాపింగ్ ఫెసిలిటీస్, ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్స్ అమలులో ఉంటుంది. మొత్తం రూ.296 కోట్ల బడ్జెట్‌తో రాష్ట్రవ్యాప్తంగా 37 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ల ఏర్పాటును ప్రభుత్వం ఆమోదించింది. దీంతో రాష్ట్ర రహదారులపై పర్యావరణ సుస్థిరత, భద్రత దిశగా ముందడుగు పడినట్లయింది. ఇక చిన్న వయసులోనే పిల్లలకు ట్రాఫిక్, రోడ్డు భద్రత, జాగ్రత్తలపై అవగాహన కలిగించేందుకు విద్యాశాఖ సమన్వయంతో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కులను ఏర్పాటు చేయాలని రవాణా శాఖ నిర్ణయించింది. ఇందుకు గాను రాష్ట్రవ్యాప్తంగా 52 పాఠశాలలు ముందుకు వచ్చాయి. మహిళా ప్రయాణికుల భద్రత కోసం తెలంగాణలో వెహికిల్ ట్రాకింగ్ సిస్టమ్‌ను అమలు చేయనున్నారు. డిసెంబర్ 2023 నుంచి డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ మొదలైన వాటికి సంబంధించి 15,209 లైసెన్సులు సస్పెండ్ చేయబడ్డాయి. రవాణా శాఖ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అంటే 2024 25లో గత ఏడాది డిసెంబర్ 3 నుంచి ఇప్పటి వరకు రూ.4,627 కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకుంది. ఇక గత ఏడాది డిసెంబర్ నుంచి రాష్ట్రంలోని వివిధ ఆర్టీవో కార్యాలయాలలో 9,80,053 కొత్త వాహనాలు నమోదయ్యాయి. వీటిలో 4,45, 472 వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్‌లు మంజూరు చేశారు. కొత్తగా 1.94,002 అనుమతులు మంజూరు చేయగా, 1,19,007 వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లను జారీ చేశారు.

## ఇంటర్‌లో ఏ సబ్జెక్టు చదివినా ఏ డిగ్రీలోనైనా చేరొచ్చు

### కొత్త సంస్కరణలను తీసుకొచ్చిన యుజిసి

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) విద్యార్థులకు శుభవార్త అందించింది. ఇకపై ఇంటర్మీడియట్‌లో తాము చదువుకున్న సబ్జెక్టులతో సంబంధం లేకుండా డిగ్రీలో తాము అనుకున్న కోర్సులో చేరడానికి అవకాశం కల్పించింది. ఇంటర్‌లో ఆర్ట్స్ గ్రూప్ చేసిన వారు డిగ్రీలో తమకు నచ్చిన సైన్స్ గ్రూపుల్లో చేరడానికి అవకాశం కల్పిస్తూ యూజీసీ నిర్ణయం తీసుకుంది. ఇంటర్‌లో ఎంపీసీ, బైపీసీ గ్రూపులు తీసుకున్న వారే.. డిగ్రీలో బీఎస్సీ, బీజడ్‌సీ వంటి గ్రూపుల్లో చేరే అవకాశం ఉండేది. అలాగే ఇంటర్ హెచ్‌ఈసీ తీసుకున్న వారు డిగ్రీలో బీకామ్‌లో చేరే అవకాశం లేకపోవడంతోపాటు.. ఇంటర్‌లో హెచ్‌ఈసీ, సీఈసీ గ్రూపులు చదవిన వారు డిగ్రీలో బీఎస్సీలో చేరడానికి అవకాశం ఉండేది కాదు.

అలాగే డిగ్రీలో కూడా ఇలాగే ఏ గ్రూపులో చేరితే అదే గ్రూపుకి చెందిన సబ్జెక్టుల్లో మాత్రమే పీజీలో చేరే అవకాశం ఉండేది.

అయితే ఇకపై అలా కాకుండా ఇంటర్‌లోని గ్రూపులు, సబ్జెక్టులతో సంబంధం లేకుండానే డిగ్రీలో కోర్సులు చేయడానికి.. అలాగే డిగ్రీలో చదివిన సబ్జెక్టులతో సంబంధం లేకుండా పీజీలో చేరడానికి అవకాశం కల్పించాలని యూజీసీ నిర్ణయం తీసుకుంది.

అయితే ఇందుకు సంబంధించి విద్యార్థి జాతీయ, యూనివర్సిటీ స్థాయిలో నిర్వహించే ప్రవేశ పరీక్షల్లో అర్హత సాధించి ఉండాలని నిబంధన విధించింది. అలాగే డిగ్రీలోనూ వారు చేసిన కోర్సులతో సంబంధం లేకుండా పీజీలో కోర్సుల్లో చేరడానికి అవకాశం కల్పించనుంది. ఈ విధానాన్ని 2025-26 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయడానికి యూజీసీ చర్యలు తీసుకోనుంది.

## తెలంగాణ ఇంటర్‌లాక్యుటరీ అప్లికేషన్.. విచారణకు స్వీకరించిన కెడబ్ల్యుడిటి

### ఎపి న్యాయవాదుల నుంచి వ్యతిరేకత

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ -2 తెలంగాణ ఇంటర్‌లొక్యుటరీ అప్లికేషన్ విచారణకు స్వీకిరించింది. కెడబ్ల్యుడిటి-2 చైర్మన్ బ్రిజేష్‌కుమార్, సభ్యులు జస్టిస్‌లు రామ్ మోహన్‌రెడ్డి, తాళపత్రలతో కూడిన ధర్మాసనం గురువారం ఆంధ్రప్రదేశ్ సాక్షి ఎకెగోయల్ ను తెలంగాణ సీనియర్ న్యాయవాది సిఎస్ వైద్యనాథన్ ఆపరేషన్ ప్రోటోకాల్ సంబందించిన అఫిడవిట్ దాఖలు చేసిన సాక్షి ఎకెగోయల్‌ను క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు, తెలంగాణకు అనుకూలంగా అఫిడవిట్ ఆధారంగా రూపొందించిన ప్రశ్నావళిలో 152,,157,160, 178,179,180,186,188 తదితర ప్రశ్నలకు తెలంగాణకు అను కూలంగా సాక్షి వాగ్మూలం ఉందని ఆంధ్రప్రదేశ్ పునర్వవ్యస్థీకర చట్టం అనుసరించి రెండు రాష్ట్రాల కృష్ణా పరివాహక ప్రాంతాలకు అనుగుణంగా నీటివాటాలు తేల్చడానికి వెంటనే విచారణ చేపట్టాలని తెలంగాణ తరుపన న్యాయవాదలు కోరారు. తెలంగాణ ఐఎను ఒప్పుకోవద్దని ఎపి కోరింది. ట్రిబ్యునల్ అనుమతించిన ఐఎకు కౌంటర్ దాఖలు చేయాలని ఎపి కోరింది. ట్రిబ్యులన్ ప్రొసిడింగ్‌లను పొడిగించాలని ఎపి కోరిందని తద్వారా అవార్డును ముందుగానే ఖరారుచేయకూడని గంలో ఎపికి చేసిన కేటాయింపులు వీలైనన్ని ఎక్కువసంవత్సరాలు అనుభవించడానికి అనధికార నిర్మాణాలకు నీటిని కేటాయింపులు చేసుకోవడానికి ఇలా జాప్యంచేస్తున్నదని తెలంగాణ ఆరోపించారు. ఎలాంటి జాప్యం లేకుండా విచారణ కొనసాగిచాలని తెలంగాణ ట్రిబ్యునల్‌ను అభ్యర్థించారు. అభ్యర్థనలు క్రాస్‌ఎగ్జామినేషన్ పరీక్షలు ముగిన తర్వాత తుదివాదనలు జరుగాల్సి ఉండటం సాధారణ అచారం అని తెలంగాణ వాదనలు ప్రారంభించాడానికి అవకాశం ఇవ్వాలని కోరారు. కెడబ్ల్యుడిటి విచారణకు ప్రభుత్వ సలహాదారు ఆధిత్యనాథ్, సిఎస్ వైద్యనాథన్,సినియర్ న్యాయవాది రవీందర్‌రావు, కిష్వేందర్‌వోహ్రా, ఐఎస్‌డబ్ల్యుఆర్, హైడ్రాలజీఇ నిపుణుడు ఇంజనీర్ చేతన్ పండిట్‌హాజరైనారు ఎపి తరుపన జయదీప్‌గుప్తా, ఉమపతి, ఐఎస్‌డబ్ల్యు ఆర్ యూనిట్ ఇంజినీర్లు హాజరయ్యారు.

## షెడ్యూల్ ప్రకారమే టిజిపిఎస్‌సి పరీక్షలు



### భయంతో కాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలి

### తప్పులు చేసే వారిని క్షమించేది లేదు

### టిజిపిఎస్‌సి చైర్మన్‌గా బుర్రా వెంకటేశం బాధ్యతల స్వీకరణ

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జారీ చేసిన నోటిఫికేషన్లకు సంబంధించిన పరీక్షలు షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని కమిషన్ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న విశ్రాంత ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. నిరుద్యోగులు పరీక్షల షెడ్యూల్‌పై ఎటువంటి అపోహాలు పెట్టుకోవద్దని వివిధ పోటీ పరీక్షలను భయంతో కాకుండా ధైర్యంగా రాయాలని సూచించారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ)తో సమానంగా టీజీపీఎస్సీ పని చేస్తుందని.. కమిషన్‌పై పూర్తి విశ్వాసాన్ని తిరిగి తీసుకురావడానికి కృషి చేస్తామని తెలిపారు. టీజీపీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం గురువారం కమిషన్ ఆఫీసులో బాధ్యతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు, సిబ్బంది పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో పోటీ పరీక్షల నిర్వహణ ప్రక్రియను వేగవంతం చేస్తామని, ఎడ్యుకేషన్ లో ఉన్న సమయంలో 60 రోజుల్లోనే డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేస్తామని గుర్తు చేశారు.

ప్రతీ పరీక్షను ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తామని.. పరీక్షలు ప్రశాంతంగా, విశ్వాసభరితంగా రాసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అభ్యర్థులు, నిరుద్యోగులకు న్యాయం చేసేందుకు మూడున్నర యేళ్ల సర్వీస్‌ను వదులుకుని టీజీపీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టినట్టు తెలిపారు. అభ్యర్థులు ఎలాంటి అపోహాలు లేకుండా పరీక్షలు రాయాలన్నారు. టీజీపీఎస్సీలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఎవరైనా అంటే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించిన ఆయన.. అటువంటి సమాచారం కమిషన్‌కు ఇచ్చేందుకు ప్రత్యేక ఫోన్ నంబర్ కూడా కేటాయిస్తామని ప్రకటించారు. టీజీపీఎస్సీకి స్వయం ప్రతిపత్తి ఉందని, ఎవరికీ భయపడకుండా పని చేస్తామని బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు.

కమిషన్‌లో ఎవరూ తప్పులు చేసినా ఉపేక్షించబోమన్నారు. తాను నిన్నటి వరకు విద్యాశాఖలో ఉండటం వల్ల ప్రశ్నల తయారీపై మంచి అవగాహన సాధించానని, పోటీ పరీక్షల్లో వచ్చే ప్రశ్నల్లో తప్పులు లేకుండా చూస్తామని తెలిపారు. ఈ పదవిలోకి రావడం ఎంతో సంతోషంగా ఉందని.. తాను కూడా పోటీ పరీక్షలకి ప్రిపేర్ అయ్యే సమయంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ కరెక్ట్‌గా పనిచేయడంతోనే తనకు ఉద్యోగం వచ్చిందని గుర్తు చేసుకున్నారు.



# తొలి వన్డేలో ఆస్ట్రేలియా విజయం

## 100 పరుగులకే భారత్ మహిళా జట్టు ఆలౌట్




**ఢిల్లీ:** ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ మహిళా జట్టుకు తొలి రోజే ఓటమి ఎదురైంది. తొలి వన్డేలో 5 వికెట్లు తేడాతో భారత్‌పై ఆస్ట్రేలియా విజయం సాధించింది. గురువారం జరిగిన తొలి వన్డేలో ఆతిథ్య ఆస్ట్రేలియా దూకుడు ప్రదర్శించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ మెగాన్ షట్ 6.2-1-19-5 దెబ్బకు 34.2 ఓవర్లలోనే 100 పరుగులకు ఆలౌట్ అయింది. కిమ్ గార్త్, అష్లే గార్డనర్, అన్నాబెల్, సదర్‌ల్యాండ్, అలానా కింగ్ తలో వికెట్ తీశారు. భారత్ ఇన్నింగ్స్‌లో జెమీమా రోడ్రిగెజ్ 42 బంతుల్లో 23 పరుగులు, ఒక ఫోర్‌తో టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఇక హర్లీన్ డియోల్ 34 బంతుల్లో 19 పరుగులు, 3 ఫోర్లు, హర్మన్‌ప్రీత్ కౌర్ 31 బంతుల్లో 17 పరుగులు, 2 ఫోర్లు, రిచా ఘోష్ 35 బంతుల్లో 14 పగులతో రెండంకెల స్కోర్లు చేశారు. అలాగే ప్రియా పూనియా 17 బంతుల్లో 3 పరుగులు, స్మృతి మంధన 10 పరుగుల్లో 8 పరుగులు, దీప్తి శర్మ 4 బంతుల్లో 1 పరుగు, సైమా ఠాకోర్ 18 బంతుల్లో 4 పరుగులు, టిటాస్ సాధు 4 బంతుల్లో 2 పరుగులు, ప్రియా మిశ్రా ఒక్క పరుగు కూడా చేయకుండా వైఫల్యం చెందారు. కాగా 101 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఆస్ట్రేలియా ఆడుతూ పాడుతూ విజయ తీరాలక చేరింది. ఓపెనర్లు ఫోబ్ లిచ్‌ఫీల్డ్ 29 బంతుల్లో 35 పరుగులు, 8 ఫోర్లు చేయగా, జార్జియా వాల్ 42 బంతుల్లో 46 పరుగులు, 6 ఫోర్లు, ఒక సిక్స్‌తో నాటౌట్‌గా రాణించడంతో ఆ జట్టు కేవలం 16.2 ఓవర్లలోనే 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. ఆస్ట్రేలియాను మధ్యలో రేణుకా సింగ్ 2-0-45-3, ప్రియా మిశ్రా 2-0-11-2తో భయపెట్టారు అయితే తహిళ మెక్‌గ్రాత్ 4 పరుగుల నాటౌట్ సాయంతో జార్జియా వాల్ ఆస్ట్రేలియాను విజయతీరాలకు చేర్చింది. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో ఎల్లిస్ పెర్రీ 1 వికెట్, బెత్ మూనీ 1 పరుగు, అన్నా బెల్ సదర్ ల్యాండ్ 6 పరుగులు, అష్లే గార్డనర్ 8 పరుగులతో తక్కువ స్కోర్లకే ఔటయ్యారు. ?ఇక ఈ సిరీస్‌లో రెండో వన్డే బ్రిస్బేన్ వేదికగా ఈ నెల 8వ తేదీన జరగనుంది.

# భారత్‌దే ఆసియా కప్

### పాక్‌ను మట్టికరిపించి మూడో టైటిల్ కైవసం

**ఢిల్లీ:** ఆసియాకప్ జూనియర్ హాకీలో భారత జట్టు వరుసగా తమ ఖాతాలో మూడో టైటిల్‌ను వేసుకుంది. సూపర్ ఫామ్‌ను కొనసాగించిన ఈ జట్టు ఫైనల్స్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను 53తో మట్టికరిపించింది. ఇక ఆర్జీత్ నాలుగు గోల్స్‌తో భారత్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో భారత్ తరఫున ఆర్జీత్ 4వ నిముషంలో, 18వ నిముషంలో, 47వ నిముషంలో, 54వ నిముషలంల నాలుగు గోల్స్ కొట్టగా, దిల్‌రాజ్ సింగ్ 19వ నిముషంలో ఓ గోల్ సాధించాడు. అయితే ఈ టోర్నీలో ఆర్జీత్ మూడు పెనాల్టీ కార్నర్‌లను గోల్స్‌గా మలిచాడు. అంతేకాకుండా ఓ ఫీల్డ్ గోల్ చేశాడు. మరోవైపు పాకిస్థాన్ జట్టులో సుఫియాన్ 30వ నిముషంలో, 39వ నిముషంలో రెండు గోల్స్ చేయగా, హనన్ షాహిద్ 3వ నిముషంలో ఒక గోల్ కొట్టాడు. అయితే అంతకు



ముందు రోజు జరిగిన రెండో సెమీఫైనల్స్‌లో భారత్ 3-1 గోల్స్‌తో మలేసియాపై ఘన విజయం సాధించింది. భారత్ తరఫున దిల్‌రాజ్ సింగ్ 10వ నిమిషంలో, రోహిత్ 45వ నిమిషంలో, శార్దానంద్ తివారి 52వ నిమిషంలో చెరో గోల్ తమ ఖాతాలో వేసుకున్నారు. ఇక మలేసియా తరఫున అజీముద్దీన్ 57వ నిమిషంలో ఏకైక గోల్‌ను సాధించాడు. దీంతో భారత్ ఖాతాలో ఒక రేర్ రికార్డు నమోదు అయింది. ఈ టోర్నమెంట్‌తో భారత్‌కు ఇది అయిదో టైటిల్ కావడం విశేషం. అంతకుముందు 2004, 2008, 2015, 2023లో విజేతగా నిలిచింది. కొవిడ్ కారణంగా 2021లో ఈ టోర్నీ జరగలేదు. దీంతో ఇప్పటివరకు అత్యధికసార్లు ఈ టైటిల్ గెలిచిన జట్టుగా భారత్ రికార్డుకెక్కింది. ఇక టీమ్‌ఇండియా తర్వాత పాకిస్థాన్ ఈ ట్రోఫీని మూడు సార్లు అందుకుంది. కాగా ఈ ట్రోఫీ గెలిచిన సందర్భంగా భారత్ హాకీ ప్లేయర్లు, సిబ్బందికి హాకీ ఇండియా భారీ నజరానా ప్రకటించింది. ఒక్కో ఆటగాడికి 2 లక్షల రూపాయలు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. అంతేకాకుండా సిబ్బంది ఒక్కొక్కరికి 1లక్ష రూపాయల రివార్డును ఇవ్వాలని నిర్ణయించికున్నట్లు పేర్కొంది.




# ఐసిసికి తలనొప్పిగా ఛాంపియన్స్ ట్రోఫీ

### కొలిక్కిరాని పిసిబి, బిసిసిఐ మధ్య చర్చలు

### పాకిస్థాన్ ప్రతిపాదనకు భారత్ నో

### నిర్వహణపై కొనసాగుతోన్న ప్రతిష్టంభన

**ఢిల్లీ:** వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా జరగాల్సి ఉన్న ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఛాంపియన్స్ ట్రోఫీ ఈ టోర్నీపై ఇంకా ప్రతిష్టంభన నెలకొన్నది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి), భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) మధ్య ఛాపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లను నిర్వహించే విషయమై జరుగుతున్న చర్చలు ఇప్పట్లో కొలిక్కి వచ్చేలా కనిపించడం లేదు. పాకిస్థాన్‌కు టీమిండియాను పంపేది లేదని గతం నుండి బిసిసిఐ స్పష్టం చేస్తూ వస్తోంది. కానీ హైబ్రిడ్ మోడల్‌లో టీమిండియా ఆడే మ్యాచ్‌లను నిర్వహించాలని చెప్పింది. చివరకు ఐసీసీజోక్యంతో ఎట్టకేలకుహైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించేందుకు అంగీకరించిన పాకిస్థాన్ మళ్లీ మెలిక పెట్టింది. ఇదే సమయంలో ఐసీసీఎదుట పలుడిమాండ్లను పెట్టింది. భారత్‌లో భవిష్యత్‌లో జరుగబోయే టోర్నీల్లో ఆడేందుకు తాము కూడా వెళ్లమని, ఆ మ్యాచ్‌లను కూడా హైబ్రిడ్ మోడల్‌లోనే నిర్వహించాలని పట్టుబడుతున్నది. అయితే పాకిస్థాన్ చేస్తున్న ఈ డిమాండ్లను భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు తిరస్కరించింది. భద్రతా కారణాల దృష్ట్యా ఛాంపియన్స్ ట్రోఫీకోసం టీమిండియాను పాక్ పంపేందుకు నిరాకరిస్తున్నట్లు స్పష్టంచేసింది. భారత్‌లో భద్రతాపరమైన ముప్పు లేనందున తమదేశంలో జరిగే ఐసీసీ ఈవెంట్స్‌కిహైబ్రిడ్ మోడల్‌ని అంగీకరించేది లేదంటూ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు డిమాండ్‌ను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు తోసిపుచ్చింది. ఈ విషయంలో ఐసీసీకి స్పష్టమైన సందేశం బిసిసిఐ పంపింది. దాంతో ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణ వ్యవహారం ప్రస్తుతం ఐసీసీకి తలనొప్పి వ్యవహారంగా మారింది. కాగా రాబోయే కాలంలో భారత్ పలు ఐసీసీ టోర్నీలకు ఆతిథ్యం ఇవ్వబోతున్నది. శ్రీలంకతో కలిసి మహిళల వన్డే ప్రపంచకప్-2025, 2026లో టీ20 వరల్డ్ కప్‌కి ఆతిథ్యం ఇవ్వనున్నది. అలాగే 2029 ఛాంపియన్స్ ట్రోఫీ, 2031 వన్డే ప్రపంచకప్ భారత్‌లోనే జరగాల్సి ఉంది. ఈ క్రమంలో ప్రస్తుత సంక్షోభానికి ముగింపు పలికేందుకు సామరస్యపూర్వకమైన పరిష్కారాన్ని కనుగొనేందుకు అటు ఐసీసీ, ఇటు బిసిసిఐ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే త్వరలోనే ఐసీసీతో భారత్ క్రికెట్ బోర్డు సమావేశం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇక ఛాంపియన్‌షిప్ ట్రోఫీ నిర్వహణ విషయమై తెగే వరకూ పాకిస్థాన్ మొండి వైఖరి అవలంబించినట్లయితే చివరి అస్త్రంగా ఈ వ్యవహారంలో ఐసీసీ కీలక నిర్ణయం తీసుకోవచ్చని సమాచారం. వచ్చే ఏడాది జరగాల్సిన ఈ ఛాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్యం ఇచ్చే హక్కులను పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నుండి తప్పించే ఆలోచనలో ఐసిసి ఉన్నట్లు తెలుస్తోంది.




# వరల్డ్ చెస్ డ్రా

### గుకేష్, లిరెన్ మధ్య తారస్థాయి పోటీ

**ఢిల్లీ:** ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో భారత గ్రాండ్‌మాస్టర్ డి గుకేష్, చైనాకు చెందిన డింగ్ లిరెన్ మధ్య పోరు ఉత్కంఠగా కొనసాగుతోంది. ఇద్దరూ గేమలను డ్రా చేసుకోవడంలో పోటీ పడుతున్నారు. చివరికి ఫైనల్‌లో వరుసగా నాలుగో గేమ్ డ్రా కావడం గమనార్హం. తాజాగా ఇద్దరి మధ్య జరిగిన ఎనిమిదో గేమ్ 51 ఎత్తుల్లో మరోసారి డ్రాగా ముగిసింది. ఇద్దరి మధ్య మొత్తం 14 గేములు జరుగుతాయి. ?ఇప్పటికి ఎనిమిది గేములు పూర్తయ్యాయి. ఇద్దరూ 4 పాయింట్లతో సమ ఉజ్జీగా ఉన్నారు. మొదటి 7.5 పాయింట్లు సాధించిన ప్లేయర్ విశ్వ విజేతగా నిలుస్తాడు. చెన్నైకు చెందిన 18 ఏళ్ల గుకేశ్ మూడో గేమ్‌లో నెగ్గాడు మిగిలిన ఆరు గేములు డ్రాగా ముగిశాయి. తొమ్మిదో రౌండ్ గేమ్ ఫలితం వచ్చేసరికి రాత్రి మరింత సమయం పట్టనుంది. ఇక ఇద్దరు ఆటగాళ్ల మధ్య జరిగిన రెండో,నాలుగో,ఐదో, ఆరో గేమ్‌లు కూడా డ్రా అయ్యాయి. చైనాకు చెందిన 32 ఏళ్ల లిరెన్ తొలి గేమ్‌ను గెలుపొందగా, 18 ఏళ్ల గుకేశ్ మూడో గేమ్‌ను గెలుచుకున్నాడు. 7వ గేమ్ సమయంలో, తెల్ల కాయిన్స్‌తో ఆడుతున్న గుకేశ్ పటిష్ట స్థితిలో ఉన్నప్పటికీ, చైనీస్ స్టార్ అద్భుతమైన డిఫెన్స్ చేయడంతో డ్రాగా ముగిసింది. 72 మూవ్స్ తర్వాత, గుకేశ్ ఒక బంటుతో ముందున్నాడు. ఈ డ్రా గేమ్ తర్వాత ఇద్దరు ఆటగాళ్లు తలో 3.5 పాయింట్లతో సమంగా నిలిచారు. 7వ మ్యాచ్ 5 గంటల 20 నిమిషాల పాటు సుధీర్ఘంగా సాగింది. చివరి మ్యాచ్ నాలుగు గంటలకు పైగా సాగింది. గుకేష్ చివరి వరకు ఒక అడుగు ఆధిక్యంలో ఉన్నప్పటికీ, అతను దానిని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. కాగా 14 గేమ్‌ల మ్యాచ్‌లో 7.5 పాయింట్లు సాధించిన మొదటి ఆటగాడు మ్యాచ్ గెలిచి ప్రపంచ ఛాంపియన్‌గా నిలుస్తాడు.



# మాస్టర్స్ టోర్నీలో ప్రిక్వార్టర్స్‌కు ప్రియాంశు, తన్వి




**ఢిల్లీ:** గువాహటి మాస్టర్స్ టోర్నీలో టాప్ సీడ్ ప్లేయర్లు ప్రియాంశు రజావత్, తన్విశర్మ ప్రికార్వర్ట్స్‌లోకి ప్రవేశించారు. పురుషుల సింగిల్స్ పోరులో ప్రియాంశు 22-20, 21-14తో ఆర్యపై విజయం సాధించాడు. ఇక మహిళల సింగిల్స్‌లో తన్విశర్మ 21-18, 21-14తో తాన్య హేమంత్‌పై గెలిచి ముందంజ వేసింది. వలిశెట్టి శ్రియాంశి 21-19, 21-14తో ఉన్నతి హుడాపై గెలిచింది.

# వాణిజ్యం

# లావాదేవీల్లో రూపే కార్డు కొత్త ట్రెండ్!

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** రూపే క్రెడిట్ కార్డ్‌లపై యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా ప్రాసెస్ చేసిన లావాదేవీలు 2025 ఆర్థిక సంవత్సరం మొదటి ఏడు నెలల్లో ఆర్థిక మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం 2024ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే రెట్టింపు అయ్యాయి. రూపే అనేది భారతదేశానికి సంబంధించిన సొంత చెల్లింపు నెట్‌వర్క్ వ్యవస్థ. ఇది ప్రభుత్వ మద్దతుతో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) ద్వారా 2012లో ప్రారంభించారు. రూపే క్రెడిట్ కార్డ్ జూన్ 2017లో ప్రారంభించారు. అప్పటి నుంచి 2024 అక్టోబర్ వరకు రూ.63,825.8 కోట్ల విలువైన 750 మిలియన్ల లావాదేవీలు జరిగాయి. 2024 ఆర్థిక సంవత్సరంలో యూపీఐ రూపే క్రెడిట్‌కార్డ్ లావాదేవీలు రూ. 33,439.24 కోట్ల విలువైన 362.8 మిలియన్లుగా నమోదయ్యాయి. కాబట్టి 2025 మొదటి ఏడు నెలల్లో దాదాపు రెండింతలు పెరిగింది. 2023 ఆర్థిక సంవత్సరంలో రెండోభాగంలో మొత్తం రూ.134.67 కోట్లతో 0.86 మిలియన్ లావాదేవీలను నమోదు




చేసింది. దాదాపు ఐదు సంవత్సరాల తర్వాత సెప్టెంబరు 2022లో యూపీఐ రూపే క్రెడిట్ కార్డ్‌లను లింక్ చేయడానికి అపెక్స్ పేమెంట్స్ బాడీ ప్రోగ్రామ్‌ను రూపొందించింది. వినియోగదారులు బిజినెస్ చెల్లింపులు చేయడానికి యూపీఐ యాప్‌లలో తమ రూపే క్రెడిట్ కార్డ్‌లను లింక్ చేయవచ్చు. టైర్॥ నగరాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా క్రెడిట్ కార్డుల చెల్లింపులను చేరువ చేసేందుకు యూపీఐ ద్వారా క్రెడిట్ కార్డు లావాదేవీలను అందుబాటులోకి తీసుకొచ్చారు. యూపీఐ చెల్లింపులు చేసే వినియోగదారులకు అదనపుక్రెడిట్ సదుపాయాన్ని అందించే యూపీఐ అనుసంధానించబడిన రూపే క్రెడిట్ కార్డ్‌ను ప్రవేశపెట్టామని ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి రాజ్యసభ్యలో పేర్కొన్నారు. యూపీఐ లింక్ చేసిన రూపే క్రెడిట్ కార్డ్‌లపై వ్యాపారి తగ్గింపు రేటు, ఇంటర్‌చేంజ్ ఫీజు చిన్నవ్యాపారులకు రూ.2,000వరకు ఎలాంటి చార్జీలు లేవని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే క్రెడిట్ కార్డు యూపీఐ చెల్లింపులు పెరిగాయని పేర్కొంటున్నారు.

# విశాల్ మెగామార్ట్ రూ.8వేల కోట్ల ఐపిఒ

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** గురుగావ్ ప్రధాన కార్యాలయంలో దేశవ్యాప్తంగా సూపర్‌మార్ట్‌ను నిర్వహిస్తున్న విశాల్ మెగా మార్ట్ తొలి పబ్లిక్ ఇష్యూకు రానుంది. మార్కెట్ నుంచి రూ.8 వేల కోట్లు సమీకరిం చేందుకు ఉద్దేశించిన ఈ ఐపీఓ డిసెంబరు 11న ప్రారంభమై 13న ముగియనుంది. యాంకర్‌ఇన్వెస్టర్లకు డిసెంబరు 10న బిడ్డింగ్ విండో తెరుచుకోనుంది. ధరల శ్రేణి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఐపీఓ పూర్తి ఆఫర్ ఫర్ సేల్ రూపంలో జరగనుంది. ప్రమోటర్ సంస్థ అయిన సమయత్ సర్వీసెస్ ఎల్‌ఎల్పీ.. ఇష్యూ ద్వారా తన వాటాలను విక్రయించనుంది. ప్రస్తుతం విశాల్ మెగామార్ట్‌లో ఆ సంస్థకు 96.55 శాతం వాటా ఉంది. తాజా షేర్లు జారీ చేయడం లేదు. అంటే మార్కెట్ నుంచి సమీకరించిన నిధులు మొత్తం వాటాదారులకే చేరనున్నాయి. ఇష్యూ కోసం కాన్ఫిడెన్షియల్ మార్గంలో సెబీకి పబ్లిక్ దరఖాస్తు చేసుకోగా, సెప్టెంబర్ 25న గ్రీన్ సిగ్నల్ లభించింది. మధ్య, దిగువ మధ్యతరగతి స్థానానికి విశాల్ మెగామార్ట్ వివిధ నగరాల్లో నెల




కొల్పింది. 2024 జూన్ 30 నాటికి దేశవ్యాప్తంగా 626 దుకాణాలు ఉన్నాయి. మొబైల్ యాప్, వెబ్‌సైట్ ద్వారానూ విక్రయాలు జరుపుతోంది. తమ రిటైల్ స్టోర్లలో ఇన్‌హౌస్‌తో పాటు థర్డ్ పార్టీ బ్రాండ్లనూ విక్రయిస్తోంది. దుస్తులు, జనరల్ ఉత్పత్తులు, ఎఫ్ఎమ్‌సీజీ ఉత్పత్తులు ఈ స్టోర్లలో లభిస్తాయి. కోటాక్ మహీంద్రా కేపిటల్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్, ఇంటెన్సివ్ ఫిస్కల్ సర్వీసెస్, జెఫ్రీస్ ఇండియా, జెపి మోర్గాన్ ఇండియా, మోర్గాన్ స్టాన్లీ ఇండియా ఈ పబ్లిక్ ఇష్యూకు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

# హ్యుండయ్ ధరల షాక్



**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** ప్రముఖ కార్ల తయారీ కంపెనీ హ్యుండయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ (హ్యుండయ్) ఉత్పత్తికి షాక్ ఇచ్చింది. జనవరి 1 నుండి తమ కార్ల ధరలను పెంచినట్లు ప్రకటించారు. అన్ని మోడళ్లపై రూ.25 వేల వరకు పెంపు (హ్యుండయ్ ధరల పెంపు) కనిపిస్తుంది. ఉత్పత్తి వ్యయం, లాజిస్టిక్ ఖర్చులు పెరగడంతో పాటు, మారకం విలువ ప్రభావంతో ఈ పెంపు చేపడుతున్నట్లు హ్యుందాయ్ గురువారం ఓ ప్రకటనలో ప్రదర్శించారు. ఉత్పత్తి వ్యయంతో పెరిగిన పెంపు నిర్ణయం తప్పలేదని, దీనితో కొంత భాగం వస్తువులకు బదలాయించినట్లు హ్యుండయ్ ఇండియా ఓల్టైమ్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ తరుణ్ గార్ తెలిపారు. మోడల్‌ను బట్టి ఈపెంపు ఉంటుందని తెలుస్తుంది. ముఖ్యంగా 2025లో విడుదలయ్యే అన్ని కార్లపైనా ఈ ధరల ప్రభావం ఉండదు. దేశీయంగా హ్యుండయ్ సంస్థ గ్రాండ్ ఐ10 నియోస్ నుంచి ఐయోనిక్ 5 ఈవీ వరకు రూ.5.92 లక్షల నుంచి రూ.46,05 లక్షల వరకు వివిధ మోడల్ కార్లను విక్రయిస్తోంది. ఇప్పటికే ఆడి, బీఎండబ్ల్యూ, బెంజ్ కంపెనీలు ధరల పెంపును ప్రకటించాయి. మరిన్ని కంపెనీలు సైతం ఆ దిశగా అడుగులు వేసే అవకాశం ఉంది.

## లక్ష డాలర్లకు బిట్‌కాయిన్!


**ముంబై, డిసెంబరు 5:** క్రిప్టోరెన్సీ బిట్ కాయిన్ విలువ ఏకంగా 1,00,000కు పెరిగింది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నిక సందర్భంగా కొన్నాళ్లుగా ఇది భారీగా ర్యాలీ చేస్తున్న విషయం తెలిసిందే. గత నాలుగు వారాల్లోనే సైతం పెరిగింది. దీని దూకుడు అర్థం చేసుకోవచ్చు. క్రిప్టో కరెన్సీ విషయంలో నిబంధనలను పంచుకుంటానని ట్రంప్ ఇచ్చిన కొన్ని గంటల్లోనే ఇది 1,00,000 డాలర్ల మార్కును దాటింది. ఒక దశలో అత్యధికంగా 1,00,512ను తాకింది. మడ్‌రెక్స్ సిఇఒ ఈ పరిమాణాలపై స్పందిస్తూ, బిట్ కాయిన్ దూకుడు వెనక మస్క్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ సామర్థ్యం కట్టబెట్టడం వంటి కారణాలు ఉన్నాయి. దీంతో పాటు అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ కమిషన్ చైర్మన్‌గా పాల్ అట్కిన్‌కు ట్రంప్ బాధ్యతలు అప్పగించడం వంటివి కలిసొచ్చాయి. దీంతో క్రిప్టో అనుకూల పాలసీలు వస్తాయన్న అంచనాలు బలపడ్డాయి.



భవిష్యత్తులో బిట్‌కాయిన్ 1,20,000 డాలర్లకు కూడా చేరే అవకాశం ఉంది అని పేర్కొన్నారు. గతంలో పాల్ అట్కిన్ గతంలో జార్జ్ డబ్ల్యూ బుష్ హయాంలో కూడా ఎస్ఇసి బాధ్యతలు నిర్వహించారు. ఆ తర్వాత పదవిని వీడాక అమెరికాలో మార్కెట్ నియంత్రణ చాలా తీవ్రంగా ఉందని న్యాయపోరాటం చేశారు. తాజాగా మళ్లీల ఆయనకే ట్రంప్ ఎస్ఇసి పగ్గాలు అప్పజెప్పడం విశేషం. అమెరికా ఎన్నికల రోజున బిట్‌కాయిన్ విలువ 69,374 డాలర్లుగా ఉంది. రెండేళ్ల క్రితం 17వేల డాలర్ల దిగువకు జారిపోయిన ఈ క్రిప్టో కరెన్సీ ఇప్పుడు లక్ష డాలర్లను దాటేయడం విశేషం.

# జొమాటో షేర్ రికార్డ్

**ముంబై, డిసెంబరు 5:** స్టార్టప్ కంపెనీ జొమాటో ఇంట్రాడేలో షేర్లు రికార్డు సృష్టించాయి. తొలిసారిగా కంపెనీ షేర్ల ధర ఒక్కోటి రూ.304.65 స్థాయికి చేరుకుంది. మధ్యాహ్నం సమయంలో స్టాక్ ధర ఒక్కోటి రూ.299.20 వద్ద ఎన్ఎస్ఈలో కొనసాగుతున్న సంగతి తెలిసిందే. దీంతో కంపెనీ మార్కెట్ క్యాప్ ప్రస్తుతం రూ.2.85 లక్షల కోట్లుగా ఉంది. దీంతో కంపెనీ షేర్లు తమ సరికొత్త 52 వారాల గరిష్ఠ ధరను చేరుకున్నాయి. ఈ క్రమంలోనే బ్రోకరేజ్ కంపెనీలు తమ బులిష్ వ్యూ గురించి వెల్లడించాయి. ఈ క్రమంలో రానున్న సమీప భవిష్యత్తులో కంపెనీ షేర్ల ధర ఒక్కోటి రూ.335 స్థాయికి చేరుకుంటుందని టార్గెట్ ధరను ప్రకటించింది. స్విగ్గీతో పోలిస్తే జొమాటోకు అధిక నగరాల్లో కవరేజ్ ఉందని బ్రోక రేజ్ పేర్కొంది. అయితే ఇదే క్రమంలో స్విగ్గీకి హైఫ్రీక్వెన్సీ యూజర్లు ఉండగా జొమాటో మాత్రం రెస్టారెంట్ గ్రాస్ ఆర్డర్ వ్యాల్యూ పరంగా స్విగ్గీ కంటే ముందు వరుసలో ఉందని బ్రోకరేజ్ వెల్లడించింది.




టెక్నికల్స్ పరిశీలించినప్పుడు సైతం జొమాటో స్టాక్స్ సమీప భవిష్యత్తుతో పాటు దీర్ఘ కాలంలోకూడా బులిష్ మొమెంటం కలిగి ఉండటంతో ఇన్వెస్టర్లు ప్రస్తుతం కంపెనీ షేర్లను కొనుగోలు చేయటానికి ఆసక్తి చూపుతున్నారు. వాస్తవానికి కంపెనీ పనితీరును పరిశీలిస్తే స్టాక్ మార్కెట్లో గడచిన ఏడాది కాలంలో ఇన్వెస్టర్లకు 154 శాతానికి పైగా రాబడిని అందించింది. అలాగే రెండేళ్ల కాలంలో తన ఇన్వెస్టర్లకు 353శాతం మల్టీ బ్యాగర్ రాబడులను అందించి పెద్ద సంచలనంగా మారింది. అలాగే గడచిన యేడాది కాలంలో కంపెనీ షేర్లలో ఒలటాలిటీ తక్కువగా ఉండటంతో పాటు స్థిరంగా ముందుకు సాగింది. ఇదే క్రమంలో మరో బ్రోకరేజ్ సంస్థ సీఎల్ఎస్ఏ కంపెనీ షేర్లపై గతంలో అందించిన ఔట్ పెర్ఫామ్ రేటింగ్ కొనసాగిస్తూ టార్గెట్ ధరను రూ.370కి పెంచటం గమనార్హం. వాస్తవానికి జొమాటో వేగవంతమైన వృద్ధి స్టాక్ టార్గెట్ ధరను అప్ గ్రేడ్ చేయటానికి ప్రధాన కారణంగా బ్రోకరేజ్ వెల్లడించింది.

# లాభాల్లో స్టాక్ సూచీలు

**ముంబై, డిసెంబరు 5:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం భారీ లాభాల్లో ముగిసాయి. గురువారం కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు లాభాలకు కారణమయ్యాయి. ఆరంభంలో సూచీలు కాస్త నష్టాల్లోకి జారుకున్నా, తర్వాత బలంగా పుంజుకున్నాయి. ముఖ్యంగా ఐటి షేర్లు. ఉదయం సెన్సెక్స్ 81,182.74 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. తర్వాత కాసేపు నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 80,467.37 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. తర్వాత మళ్లీ పుంజుకొని దాదాపు 1300 పాయింట్లు మేర లాభపడి 82,317.74 పాయింట్ల వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరింది. చివరికి 809.53 పాయింట్లు పెరిగి 81,765.86 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 240.95 పాయింట్లు పెరిగి 24,708.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.72గా ఉంది. ఇండస్ ఇండ్ బ్యాంకు, ఏసియన్‌పెయింట్స్, ఎన్‌టిపిసి వంటి షేర్లు మినహా అన్ని షేర్లూ లాభాల్లో ముగిసాయి. ముఖ్యంగా టిసిఎస్, ఇన్ఫోసిస్, టైటాన్, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభపడ్డాయి.




అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 72.51 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2671 డాలర్ల వద్ద కొనసాగింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14